ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
5-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 185 పేజీలు: 10+4 వెల: 6.50

శ్రీకృష్ణుడే మనకు తొలి మధ్యవర్తి: సుప్రీం 5లో

అమెరికాలో పెట్టుబడులకు భారతీయులు సై



## వచ్చే నెల నుంచి
# కొత్త 'బార్ పాలసీ'

### ప్రజా ఆరోగ్యభద్రత లక్ష్యంగా ఈవిధానం రూపొందిస్తున్నాం
### గీత కార్మికులకు 10శాతం షాపులు
### ఐడి లిక్కర్ రహితంగా 20 జిల్లాలు
### ఆబ్కారీశాఖపై సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 4,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యంపాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని, తమ ప్రభుత్వం అందుకు భిన్నంగా ఆలోచిస్తుందని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదన్నారు.ప్రజలఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం విని యోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపా డవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొదని ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడాగుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు.

సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తు తం ఉన్న బార్ పాలసీ గడువుతీరడంతో సెప్టెంబర్ 1నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపా దనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.

పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా,పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి >>2

## జెఎంఎం అధినేత
# శిబు సోరెన్ కన్నుమూత 5లో



### గత జూన్ నుంచి మూత్రపిండాల వ్యాధితో ఆస్పత్రిలో చికిత్స
### కేంద్రమంత్రి, మూడు సార్లు ముఖ్యమంత్రిగా సేవలు
### లోక్‌సభకు 8 సార్లు ఎంపికైన నేత
### ప్రస్తుత సిఎం హేమంత్ సోరెన్ ఆయన కుమారుడే
### రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సహా పలువురు ప్రముఖుల ప్రగాఢ సంతాపం



సోరెన్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ.. పక్కనే సిఎం హేమంత్ సోరెన్



## 15నుంచే మహిళలకు
# ఉచిత బస్సు
### ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐడి ప్రూఫ్‌లుగా చూపించాలి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**సచివాలయం,ఆగస్టు 4,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్'హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈనెల 15వ తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారంచుడుతున్నట్లు రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటువంటి లోటుపాట్లు, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికే అమలు >>2



సోమవారం పలు సమస్యలపై మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

## ఎపిని ఆదర్శ రాష్ట్రం చేయడంలో
# టీచర్లు కీలకం
### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి లోకేష్ హామీ


**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విద్యలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను మోడల్ స్టేట్ గా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత్రి లోకేష్ నివాసంలో మాజీ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఎంఈవో పోస్టుల్లో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలుచేయాలని కోరారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. రాజకీయ జోక్యం లేకుండా ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి పారదర్శకంగా జరిగాయని, అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటుచేయడంపై ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. >>2

# చెత్తలేని రాష్ట్రంగా ఎపి
## స్వచ్ఛాంధ్ర కోసం ప్రజల్లో అవగాహన
### అమరావతి నిర్మాణంలో సింగపూర్ సాంకేతిక సహకారం: మంత్రి నారాయణ



స్వచ్ఛనగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ తదితరులు

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఈ ఏడాది చివరకల్లా లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామని పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు.రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఐఈసీ కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు.ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలని మంత్రి అన్నారు.స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు,ప్రజలంతా కలిసి పనిచేయాలి ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారి ల కావాలి...కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్టనర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో అమలుచేసేలా చర్యలు చేపట్టాలి....రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉంది. అవార్డులు పొందిన మున్సిపాల్టీల అధికారులు,సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో గతప్రభుత్వం 85లక్షల >>2



## నదులు, కాలువలపై
# సరకు రవాణా
### కేరళ తరహాలో టూరిజం అభివృద్ధి

**రాజంపేట, ఆగస్టు4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జలమార్గంలో సరుకు రవాణా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే కేరళలోలాగా కాలువలు,సరస్సుల్లో పర్యాటక టూరిజం >>2

# మరో మూడు రోజులు భారీ వర్షాలు
### అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మరో మూడు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో మూడు రోజులు పల్నాడుతో పాటు రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన అన్నారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల వాతావరణం పరిస్థితులను గమనిస్తేసోమవారం) అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.మంగళవారం పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, >>2

## లారీ ఢీకొని
# ముగ్గురు మృతి

**కొమరాడ (పార్వతీపురం మన్యం జిల్లా), ఆగస్టు 4 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో ఘోర ప్రమాదం జరిగింది. పార్వతీపురం కూనేరు అంతర్ రాష్ట్ర రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.కొమరాడ ఎస్సై నీలకంఠం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో కోరిసిల గ్రామం నుంచి గుమడ రైల్వే స్టేషన్‌కు స్కూటీపై ముగ్గురు యువకులు వెళుతుండగా గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలకు దగ్గర వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొనడంతో కార్తీక్(21), ఉదయ్ కిరణ్ (19), జగన్ (17) అక్కడక్కడే మృతి చెందారు. కార్తీక్ ఉదయ్ కిరణ్ అన్నదమ్ములు. కార్తీక్ హైదరాబాదులో ఒక ప్రైవేటు కర్మాగారంలో పనిచేస్తున్నాడు. హైదరాబాద్ వెళ్లేందుకు గాను కార్తీక్‌ను రాయగడ గుంటూరు ట్రైన్ ఎక్కించేందుకు అతని తమ్ముడు కిరణ్, వరసకుబావమరిది జగన్ వెళ్లారు. వీరు ముగ్గురు స్కూటీపై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలకంఠం తెలిపారు.

# ఏడుగురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఏడుగురు ఐఎఎస్ అధికారులు ప్రభుత్వం బదిలీ చేసింది.సోమవారం రాత్రి బదిలీలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. నెల్లూరు జిల్లా కందుకూరు సబ్‌కలెక్టర్‌గా దమీరా హిమవంశీ బదలీఅయ్యారు.మన్యం జిల్లా పాలకొండకు పవార్‌సప్నిల్, ఏలూరు జిల్లా నూజివీడుకు బొల్లిపల్లి వినూత, అన్నమయ్య మదనపల్లికి చల్లా కల్యాణి, రాజంపేటకు భావన బదిలీ అల్లూరి జిల్లా రంపచోడవరంశుభం నొక్వల్, పార్వతీపురం ఆర్ వైశాలి బదిలీ అయ్యారు.వీరంతా ఐఎఎస్‌క్యాడర్ తకలిగిన సబ్‌కలెక్టర్లుగా ఉన్నారు.

# తెలుగు పరిరక్షణలో ఎమ్వీఆర్ మేటి
### దివంగత విద్యామంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సభలో సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.మండలి వెంకట కృష్ణారావు జీవితాంతం సమాజ హితం కోసం శ్రమించారన్నారు.దివి సీమగాంధీగా ఆయనను శ్లాఘిస్తున్నారంటే ఆ వెనుక త్యాగాలు మరువలేనివన్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పనిచేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని >>2



సోమవారం విజయవాడలో మండలి స్మృతిసంచిక లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



## దక్షిణ మధ్య రైల్వే ఎజిఎంగా బాధ్యతలు చేపట్టిన సత్యప్రకాష్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 4,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా సత్యప్రకాష్ బాధ్యతలు చేపట్టారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సత్యప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్(ఐ.ఆర్.ఎస్.ఈ) క్యాడర్‌కు చెందిన ఆయన అంతకుముందు దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్‌అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్స్)గా పనిచేశారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐ.ఐ.టి), ఢిల్లీ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని కలిగి ఉన్నారు. భారతీయ రైల్వేలలో 35సం॥ల విశిష్ట సేవలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. డైరెక్టర్/విజిలెన్స్/రైల్వే బోర్డు, ప్రాజెక్టు ఇంచార్జ్/ఐ.ఆర్.సి.ఓ.ఎన్/మలేషియా,డైరెక్టర్/ ట్రాక్/ఆర్.డి.ఎస్.ఓ మొదలైన వాటికలో కీలక బాధ్యతలను నిర్వహించారు. పశ్చిమ రైల్వేలో సురేందర్ నగర్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన,నార్త్ సెంట్రల్ రైల్వేలో కూడా సేవలందించారు. నిర్వహించిన కొన్ని ఇతర ముఖ్యమైన పదవులలో అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్(కోర్)కు ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా, పూణేలోని ఇండియన్ రైల్వేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్(ఇరికెన్)కు డీన్‌గా సేవలను అందించారు. సింగపూర్‌లోని ఐ.ఎస్.ఎస్.ఈ.ఎ.డి,మలేషి యాలోని ఐ.సి.ఎల్.ఐ.ఎఫ్‌లలో శిక్షణ పొందారు. అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నప్పుడు ప్రతిష్టాత్మక రైల్వే మంత్రి అవార్డు లభించింది. గిర్డర్ వంతెనలపై లాంగ్ వెల్డెడ్ రైల్స్‌పై మూడు సాంకేతిక పత్రాలను ప్రచురించారు.

# చెత్తలేని రాష్ట్రంగా ఏపి

>> టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిందన్నారు మంత్రి నారాయణ..ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు..మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు...రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నామన్నారు..రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం,గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లతో పాటు కొత్తగా కడప, కర్నూలు,నెల్లూరు,రాజమండ్రి,తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారుఈ ప్లాంట్‌లన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్‌యార్డ్ రహితంగా మారుతుందన్నారు.అలాగే ద్రవవ్యర్థాల నిర్వహణకోసం సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి: నారాయణ..**

2014- 19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామని....గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయడంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు..దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతిన్నాయన్న మంత్రి...తిరిగి ఆ సంబంధాలు పునరుద్దరించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు...సింగపూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారని అన్నారు.సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు...అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు...అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు...తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు.

## బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు సబబుకాదు..

### సముద్రంలో కలిసే నీటిని మాత్రమే మళ్లింపు: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,ఆగస్టు 4 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్, గౌరవెల్లి, సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులూ లేవని వీటిపై ఏపీ ఎప్పుడూ అభ్యంతరాలు పెట్టకున్నా ఏపీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణా అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటం సబబు కాదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.గోదావరి నీటిని సద్వినియోగం చేసుకునే విషయంలో తెలంగాణాకి ఓ న్యాయం, ఏపీకి ఓ న్యాయమా అని, ద్వంద ప్రమాణాలు ఎంతవరకు సమంజసమన్నది తెలంగాణ ఆలోచించాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు..గోదావరి నుంచి ఏటా సగటున 3000 టీఎంసీల వరద నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. 2025 సీజన్ ఆరంభంలోనే ఇప్పటి వరకూ 813 టీఎంసీల నీరు దిగువన సముద్రంలో కలిసిపోయిందని వెల్లడించారు. ప్రపంచంలోనే 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్న నదిగా గోదావరి విశిష్టమైన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు.గోదావరి నదికి దిగువ రాష్ట్రంగా సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకు ఏపీ సర్వహక్కులూ కలిగి ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టుతో సముద్రంలోకి వృధాగా కలిసే జలాలను మాత్రమే రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికకు శ్రీకారం చుట్టిందన్నారు.సాగునీటి అవసరాలకు కూడా ఆ నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.తెలంగాణా సరిహద్దు తర్వాత భద్రాచలం దిగువన ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్న శబరి, సీలేరు, తాలిపేరు నుంచి పెద్ద ఎత్తున నీటి ప్రవాహాలు ప్రధాన నదిలో కలుస్తున్నాయన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ముఖ్యంగా రుతుపవనాల సీజన్ లో నవంబరు వరకూ 100 రోజుల పాటు డిస్ట్రిబ్యూటరీస్ నుంచి గోదావరిలోకి వరద ప్రవాహాలు కొనసాగుతాయని అన్నారు. ఒడిశా నుంచి శబరీ నది కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని,సీలేరు, పొట్టేరుల నుంచి శబరి ఉపనదికి వచ్చే ప్రవాహాలు భారీగానే ఉంటాయన్నారు.శబరి నుంచి ఏటా దాదాపు 270 టీఎంసీల నీటి ప్రవాహం గోదావరిలో కలుస్తోందని తెలిపారు.సీలేరు నుంచి వచ్చే వరద నీటి ప్రవాహం కూడా భారీగానే ఉంటుందన్న విషయం తెలిసిందేనని పేర్కొన్నారుగోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్న తెలంగాణా పూర్తిగా ప్రాణహిత నుంచి వచ్చే నీటిని మళ్లించుకుంటోందని మంత్రి ఫరూక్ అన్నారు.కేంద్రం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కాళేశ్వరం, సీతారామ సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా 296 టీఎంసీలను తెలంగాణా తన అవసరాల కోసం తరలించుకుంటోందని మంత్రి విమర్శించారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేందుకే పోలవరంబనకచర్ల లింకు ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని ఈ విషయంపై తెలంగాణ విమర్శలు సరికాదన్నారు. సముద్రంలో కలిసే నీటిని వరద కాలంలో మాత్రమే రోజుకు 2 టీఎంసీల చొప్పు 200 టీఎంసీల వరకూ నీటిని కరవుపీడిత ప్రాంతాలకు తరలిస్తే ఎగువ రాష్ట్రానికి వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.నీటి వనరుల సద్వినియోగం చేసేందుకు, రాయలసీమ లాంటి కరవు ప్రాంతాల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు.లోవర్ రైపేరియన్ రైట్స్ అనేది నదీ జలాల చట్టంలో ఓ ముఖ్యమైన అంశమని దిగువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.సముద్రంలోకి కలిసే 3000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలను మాత్రమే పోలవరం బనకచర్ల ప్రాజెక్టుద్వారా వినియోగించుకోవాలని భావిస్తున్నామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. జీడబ్ల్యూడిటి అవార్డులోని క్లాజ్ 4 ప్రకారం రాష్ట్రాలకు, గోదావరి నుండి ఇతర రివర్ బేసిన్లకు నీటిని తరలించే హక్కు ఉందని మంత్రి వెల్లడించారు. ఆ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం, సీతారామ లిఫ్టు ప్రాజెక్టులు చేపట్టిందని, కొన్ని అనుమతులు ఈ క్లాజు ప్రకారమే వారికి కేంద్ర జలసంఘం ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సానుకూలమేనని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని,రెండు తెలుగు రాష్ట్రాల రైతులు, ప్రజలు గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యమని మంత్రి ఫరూక్ అన్నారు. నీటి వనరుల్ని వినియోగించుకుని రెండు రాష్ట్రాల ప్రయోజనాలనూ కాపాడుకుందామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## కర్తవ్యభవన్‌లోకి కేంద్ర ప్రభుత్వ శాఖల తరలింపు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశరాజధాని నగరంలో కేంద్ర మంత్రిత్వశాఖల చిరునామాలు మారిపోతున్నాయి. పాతభవనాలను వదిలేసి కొత్త భవనాల్లోకి మంత్రుల శాఖలు మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి కొత్త సచివాలయం రెడీ అయింది. సెంట్రల్ విస్టాప్రాజెక్టులోభాగంగా టాటాసంస్థ కొత్తపార్లమెంట్‌తోపాటు సచివాలయాన్ని కూడా నిర్మించింది. ఇప్పటికే పార్లమెంట్ ప్రారంబం పూర్తిగా ఆగస్టు 6వ తేదీ కేంద్ర ప్రభుత్వ సచివాలయం కూడా ప్రారంభం అవుతోంది. ఇండియాగేట్‌నుంచి రాష్ట్రపతిభవన్ మధ్యలో ఉన్న కర్తవ్యపథ్‌కుపక్కనే నిర్మించిన సచివాలయానికి కర్తవ్యభవన్‌గా నామకరణంచేసినసంగతి తెలిసిందే. ప్రస్తుతం కేంద్ర మంత్రిత్వశాఖలన్నీ కూడా 1950, 1970లమధ్య నిర్మించిన శాస్త్రిభవన్, కృషిభవన్, ఉద్యోగ్‌భవన్; నిర్మాణ్‌భవన్‌లలో కొనసాగుతున్నాయి. ఈపుడు ఈనిర్మాణాలన్నీ కూడా పాతబడిపోయాయి. కొన్ని భవనాలకు పెచ్చులూడుతున్నాయి. మంత్రులు మంత్రిత్వశాఖలు ఇబ్బందుల్లో కొనసాగుతున్నారు. అక్కడక్కడ వేరువేరుగా భవనాలుండటంతో మంత్రిత్వశాఖలమధ్య సమన్వయం సైతం గందరగోళంగా ఉంది. పైగా పార్కింగ్ సమస్యలుకూడా ఉన్నాయి. మొత్తానికి అన్ని సమస్యలకు చెక్‌పెడుతూ సెంట్రల్ సెక్రటేరియట్‌నిర్మాణం పూర్తిచేసారు.

## హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ తీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్‌కుమార్ సవ్వలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరపున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా భాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# తెలుగు పరిరక్షణలో ఎమ్వీఆర్ మేటి

>> తెలిపారు. విద్యశాఖ మంత్రిగా పని చేసే సమయంలో అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు స్మృతిసంచికగా వెలువరించిన లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం విజయవాడ కేంద్రీయ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నేను ఈ కార్యక్రమానికి రావడానికి ఓ ముఖ్య కారణం ఉంది. నేటి తరానికి విలువలతో కూడిన రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియాలి. 1978- 1983 మధ్య కాలంలో మండలి వెంకట కృష్ణారావుతో ఎమ్మెల్యేగా కలిసి పనిచేసే అవకాశం నాకు వచ్చింది. విలువలతో కూడిన రాజకీ యాలు, సేవాభావంతో పనిచేసిన నాయకత్వాన్ని ఒకప్పుడు చూశాం. ఇప్పుడు పూర్తిగా విలువలు పడిపోయాయి. అడ్డదారుల్లో డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ఉంటున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా పాటించిన మండలి వెంకట కృష్ణారావు మహాత్మునికి నిజమైన వారసుడు అని సీఎం చంద్రబాబు అన్నారు. సాహితీ, సాంస్కృతిక, రాజకీయ, సినీ రంగాలకు ఈ కృష్ణా తీరం వేదిక. దేశానికి మహామహులను అందించిన గడ్డ ఇది. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, చంద్ర రాజేశ్వరావు, కెఎల్ రావు వంటి రాజకీయ ఉద్దండులు ఇక్కడ పుట్టిన వారే. కృష్ణా పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరు కృష్ణారావు, ఆంధ్ర పత్రిక కాశీనాథుని నాగేశ్వరరావు, పత్రికా ప్రముఖులు నార్ల వెంకటేశ్వరావు,ఈనాడు రామోజీరావు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ, బ్రిటిష్ కాలంలో ఇండియా క్రికెట్ టీం కెప్టెన్ గా ఆడిన సికె నాయుడు ఈ జిల్లాలోనే జన్మించారు. అలాగే సంఘ సంస్కర్త త్రిపురనేని రామస్వామి, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, అయ్యదేవర కాళేశ్వరావు, గోరా వంటి మహనీయులు ఈ గడ్డపైనే పుట్టారు. వీరంతా నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఉప్పెనను మించిన సాయం** "1977 నవంబర్ 19వ తేదీన దివిసీమలో వచ్చిన ఉప్పెన 12 వేల మంది ప్రాణాలు తీసింది. లక్షల మందిని నిరాశ్రయులను చేసింది. దేశ చరిత్రలోనే ఇలాంటి ఉప్పెన చూడలేదు. నాటి ప్రళయంలో ప్రజలను ఆదుకోవడంతో పాటు, ఆ తరువాత కాలంలో ప్రజలకు కనీస అవసరాలు అందించడంలో వెంకట కృష్ణారావు అందించిన సేవలను సమాజం ఎప్పటికీ మరిపోలేదు. నేను కూడా ముఖ్యమంత్రిగా 1996లో సూపర్ సైక్లోన్ చూశాను. ఆ రోజు ఉభయ గోదావరి జిల్లాలు, అతలాకుతలం అయ్యాయి. విశాఖలో హుద్ హుద్ సమయంలోనైతే పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకూ అక్కడే ఉండి పనిచేశాను.

**మండలి జీవితం పేదలకు అంకితం** మచిలీపట్నం హిందూ కాలేజీలో బీఏ చదివిన కృష్ణారావు విద్యార్థి దశలోనే ఖద్దరు ధరించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడడమే కాకుండా.. నిరుపేద విద్యార్థులకు సాయం చేసేవారు. 1945లో జిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదే ఏడాది ముంబైలో మహాత్మా గాంధీని కలిశారు. 1948-52 మధ్య కృష్ణా జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడిగా పనిచేశారు. 1952లో నాడు రాయలసీమ కరవులో విరాళాలు సేకరించి సాయం చేశారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పని చేశారు. అంతే కాదు సముద్రపు ఒడ్డునునున్న భూమిని సాగులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. దీంట్లో భాగంగా 15 వేల ఎకరాలను సాగులోకి తెచ్చి పేదలకు అందేలా చేశారు.

**తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి:** తెలుగు భాష అభివృద్ధికి మండలి ఎంతో పాటుపడ్డారు. 1957లో ఏప్రిల్లో ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభలను హైదరాబాదులో అద్భుతంగా నిర్వహించారు. ప్రపంచ తెలుగు సంఘాల ప్రతినిధులను ఒక వేదిక మీదకు తెచ్చిన ఘనత మండలిదే. **తండ్రి బాటలోనే తనయుడు..** మండలి వెంకట కృష్ణారావు తనయుడు బుద్ధ ప్రసాద్ కూడా తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తున్నారు. ఆదర్శవంతమైన రాజకీయాలు చేస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి గురించే ఆలోచన చేస్తున్నారు. తండ్రిలాగే తెలుగు భాషోద్యమానికి తన వంతు సేవ చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం మా బాధ్యత. దీంతో పాటు నేటి తరానికి విలువలు తెలియాలి. అందుకోసమే గరికపాటి నరసింహారావుని ప్రభుత్వ సలహాదారులు ఉండమని కోరాను. కానీ ఆయన సున్నితంగా తిరస్కరిస్తున్నారు. ఈ సందర్భంగా మరోసారి దీనిపై ఆయన ఆలోచన చేయాలని కోరుతున్నాం. మండలి వెంకట కృష్ణారావు స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదాం అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను.,మాజీ డిప్యూటీ స్పీకరు బూరగడ్డ వేదవ్యాస్, ఆధ్యాత్మిక ప్రవచకులు గరికపాటి నరసింహారావు. ప్రభుత్వవిప్ వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

# లూపిన్ ఫార్మాలో విష వాయువులు లీక్

# ఆరుగురు ఉద్యోగులకు అస్వస్థత

## ప్రమాదం పై సమగ్ర విచారణ జరిపించాలని

## కార్మిక సంఘాల నాయకులు డిమాండ్

**అనకాపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** పరవాడ జెన్ ఫార్మాసిటీలో లుపిన్ ఫార్మాలో సోమవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు పరిశ్రమలో ఒక రకమైన విష వాయువు విడుదల కావడంతో 6 గురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత నెల 8వ తేదీన కూడా ఈ పరిశ్రమలో ఒక ప్రమాదం జరిగిఉంది. ఈ పరిశ్రమలో ఘటన జరిగిన కొద్దిరోజుల సమయంలోనే మరో మారు ప్రమాదం జరగడం కంపెనీ ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. విషవాయివులు లీక్ అయినప్పుడు ఫార్మా పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులకు సరైన భద్రతా పరికరాలు లేకపోవడం వలన ఈ ప్రమాదం సంభవించింది. విష వాయువులు విడుదల కావడంతో ఆరుగురు కార్మికులు అస్వస్థతకి గురికావడం ఆసుపత్రికి తరలించారు. పరిశ్రమలలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదనే ఈ సంఘటనతో స్పష్టం అయింది. దీనిపై ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ,రెవెన్యూ, పోలీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

విష వాయువులు పీల్చి అస్వస్థతకు గురైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వాళ్లు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనాలు చెల్లించాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లుపిన్ ఫార్మాలో విష వాయువులు పీల్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరామర్శించారు. ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారాలు చేస్తే సహించం ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారాలు చేస్తే సహించం అని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే ఫార్మా యాజమాన్యాలతో సమావేశమై భద్రత చర్యలు తీసుకోవాలని చెప్పాం అని అన్నారు. విచారణ జరుపుతున్నామని, మానవ తప్పిదం వుంటే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

మనుషుల ప్రాణాలు ఫణంగా పెట్టి వ్యాపారం చేసేవాళ్ళను క్షమించేది లేదని అన్నారు. త్వరలో అన్ని ఫార్మా కంపెనీ యజమానులతో సమావేశం పెడతామని, భద్రత చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గట్టిగా చెబుతామని అన్నారు.



సోమవారం అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ చేత ప్రమాణం చేయిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ తీరజ్‌సింగ్ ఠాకూర్

## నదులు, కాలువలపై సరకు రవాణా

>> అభివృద్ధి చేసేందుకు కూడా అవకాశాలు ఉన్నాయని భావించింది. అందుకే ప్రత్యేకంగా ఈ విభాగాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ఇంగ్లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది ప్రాంతాల్లో జలమార్గం ద్వారా సరుకు రవాణా తో పాటు పర్యాటకులను తీసుకువెళ్లేలా అభివృద్ధి చేసేందుకు ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను సోమవారం జారీ చేసింది. కృష్ణా నదిలో ముక్త్యాల, విజయవాడ, వెంకటపాలెం ఇబ్రహీంపట్నం, రాయపూడి ఇబ్రహీంపట్నం, కృష్ణ కాలువలో కాకినాడ రాజమండ్రి, ఏలూరు కెనాల్ లో రాజమండ్రి విజయవాడ, గోదావరి నదిలో రాజమండ్రి భద్రాచలం, కొమ్మనూరు కాలువలో విజయవాడపెద్దగంజాం, ఉత్తర బకింగ్ హామ్ కాలువలో పెద్దగంజాం తడ మార్గంలో అటు సరకు రవాణా, ఇటు ప్రయాణికులను పర్యాటకంగా తీసుకువెళ్లేలా రెండు వేరువేరు ప్రాజెక్టులను సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ సిఇఓ ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానించారు.

# టీచర్లు కీలకం

>> ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఇకపై ఆయా జిల్లాల్లో జరిగే క్లస్టర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరవుతానని చెప్పారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని, అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోందూరు శ్రీనివాసరాజు, బొనిగెల హైమా రావు, రాష్ట్ర క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ చెరుకూరి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె.శ్రీనివాసరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎమ్.రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరో మూడు రోజులు భారీ వర్షాలు

>> అల్లూరి సీతారామరాజు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన వివరించారు.

## 18 పట్టణాభివృద్ధి సంస్థల్లో 92,323 చదరపు కిలోమీటర్లకు మాస్టర్‌ప్లాను

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 18 పట్టణాభివృద్ధి సంస్థల్లో మాస్టర్ ప్లాను రూపకల్పనకు ప్రభుత్వం నిర్ణయించింది. ఎపిసిఆర్‌డిఎ, విఎంఆర్‌డిఎ, వికెపిసిఐఆర్ ప్రాంతాలను దీన్నుండి మినహాయించారు. దీనిపై పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌ను దీనికి నోడల్ అధికారిగా నియమించారు. ప్రస్తుతం పట్టణాభివృద్ధి సంస్థలు ఉన్నప్పటికీ వాటి పరిధిలో జోన్ ప్లానింగ్, రెగ్యులేటరీ విధి విధానాలకు సంబంధించిన మాస్టర్‌ప్లాను లేదు. దీంతో 18 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోని 92,323 (2,30,80,750 ఎకరాలు) చదరపు కిలోమీటర్లకు ప్రతిపాదిత, మాస్టర్‌ప్లాను రూపొందించనున్నారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి పేరుతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఏర్పాటుచేశారు. వాటిల్లోకి పట్టణాల చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేశారు. అయితే పట్టణాలకు మినహా మిగిలిన ప్రాంతాలకు మాస్టర్‌ప్లాను లేదు. ప్రతిపాదిత ప్లాను కూడా రూపొందించలేదు. దీంతో పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తక్కువగా ఉంటోంది. మాస్టర్‌ప్లాను రూపకల్పనతో పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో ఉన్న గ్రామాల్లోనూ ఇక ప్లాను ఆధారంగా నిర్మాణాలు జరగాల్సి ఉంటుంది. దీని ఆస్తి, ఇతర పన్నుల రూపంలోనూ, నిర్మాణ ఛార్జీల రూపంలోనూ ఆయా సంస్థలకు ఆదాయం పెరుగుతుంది. భూముల విలువల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా మాస్టర్ ప్లాను రూపకల్పన చేయాలని నిర్ణయించారు.

# 15నుంచే మహిళలకు ఉచిత బస్సు

>> చేస్తున్న కర్ణాటక,తమిళనాడు,తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు.6వ తేదన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లభించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు,ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు.పల్లెవెలుగు,అల్ట్రా పల్లె వెలుగు,సిటి ఆర్డినరీ,ఎక్స్ ప్రెస్,మెట్రో ఎక్స్‌ప్రెస్ లలో ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని,అయితే ఆధార్.ఓటర్,రేషన్‌కార్డులను ఐడి ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74శాతం బస్సులు అంటే 6,700బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు.తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950కోట్ల వ్యయం అవుతుందన్నారు.ఈ ఏడాది అదనంగా 3వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని,వచ్చే రెండేళ్ళలో మరో 1,400ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. డిమాండుకు తగ్గట్లుగా డ్రైవర్లు, మెకానిక్‌ల నియామకాలను కూడా చేపడతామన్నారు.

## కొత్త 'బార్‌పాలసీ'

>> బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని ఇప్పుడుఆసమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని, ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ (ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

### వారం - వర్జ్యం

తేది : 05-08-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి మ.1.09
జ్యేష్ఠ ఉ.11.20
వర్జ్యం రా.12.23-2.06
దు.ఉ.8.24-9.15, 2) రా.11.47-12.38
శుభసమయం:ఉ.6.45-7.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. బంధువులనుండి శుభవార్తలు.

**వృషభం :** చేపట్టిన పనులు సాఫీగా పూర్తిచేస్తారు. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** ఎంతటివారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుని పనులు పూర్తిచేస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. సాంకేతిక పరిశోధన విషయంపై దృష్టి సారిస్తారు.

**సింహం:** ఋణాలు తీరుస్తారు. నూతన పెట్టుబడులకు తగిన సమయం. వాహనాల విషయంలో మెలకువను పాటించండి.

**కన్య :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అప్రయత్న కార్యసిద్ధి.

**తుల :** పలుకుబడి హోదాలో ఉన్న వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** ఇతరులకు సైతం మీరు సహాయం అందిస్తారు. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తారు.

**ధనుస్సు:** అందరిలోనూ ప్రత్యేకాకర్షణగా నిలుస్తారు. నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు.

**మకరం:** సమస్యల నుండి బయట పడతారు. భూములకు సంబంధించి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**మీనం :** రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జైళ్ల ఆధునీకరణ దిశగా కీలక నిర్ణయాలు


జైళ్లశాఖపై సమీక్షిస్తున్న హోంమంత్రి అనిత

హోంమంత్రి అనిత
జైళ్లశాఖపై సమీక్ష..
సిసి కెమెరాల ఏర్పాటు
పటిష్ట నిఘా..

**విజయవాడ ఆగస్ట్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జైళ్ళ ఆధునీకరణ, ఖైదీల సంక్షేమం దిశలో కీలక చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జైళ్లశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల, మౌలిక వసతుల కల్పన, పోస్టుల భర్తీ తదితర అంశాలపై సమగ్ర చర్చించారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే జైళ్లశాఖలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 122 జైళ్లకు అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు జైళ్లశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెలతా మన్నారు. ఇప్పటికే ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్లు నియమితులైనట్లు, మరో వ్యక్తిని నియమించే ప్రక్రియ కొనసాగుతోందని, 2025 జాబ్ కేలండర్‌లో మరొక పోస్టు భర్తీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కడప సెంట్రల్ జైల్లో ఫ్యాక్టరీ బ్యారక్ విజయనగరం బోర్స్టల్ స్కూల్లో లివింగ్ బ్యారక్ రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఒక్కో బ్లాక్‌లో 120 ఖైదీల సామర్థ్యం గల రెండు కొత్త బ్లాక్‌లు నెల్లూరు పరిధిలో జైలు వార్డర్లకు 36 క్వార్టర్లు,. రూ.1.16 కోట్లతో అనంతపురం అగ్రికల్చర్ కాలనీలో డిప్యూటీ జైలర్ల భవనాల నిర్మాణం, కడప సెంట్రల్ జైల్లో ఎలక్ట్రికల్ పనులు చేపట్టినట్లు తెలిపారు.విస్తరణ పనులకు రూ. 101కోట్లు అవసరమన్నారు.ఇప్పటివరకు రూ.54 కోట్లు విడు దల.. రాజ మహేంద్ర వరం, విశాఖపట్నం, రేపల్లె, కడప ప్రత్యేక మహిళల జైళ్లలో విస్తరణ పనుల కోసం రూ.101 కోట్ల అవసరం ఉండగా, ఇప్పటికే రూ.54 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు వాల్మీకిపురం కొత్త సబ్ జైల్ పూర్తికి రూ.2.10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కోస్తాంధ్ర, గుంటూరు, కడప రేంజ్‌లలోని సెంట్రల్ జైళ్లలో మొత్తం 1740 సీసీ కెమెరాల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారుల కోసం 12 వాహనాలు, ఔట్‌లెట్ల వద్ద గస్తీ కోసం 25 టూ వీలర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పెరోల్ నిబంధనలు, క్షమాభిక్ష నియమాలపై సమీక్షలో చర్చించారు. పెరోల్ కూడా ఆన్ లైన్ చేసేదిశగా చర్చించారు. ముఖ్యంగా, ఖైదీలకు మంచి వసతులు కల్పించడం, జైళ్లను సమర్థంగా నిర్వహించడం, భద్రతా ప్రమాణాలు పెంపొందించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై నేడు ఆర్టీసి ఉద్యోగసంఘాలతో యాజమాన్యం సమావేశం

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15 నుంచి ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించనున్న నేపథ్యంలో ఈ నెల 5న విజయవాడ ఆర్‌టిసి భవన్‌లో ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు నేతృత్వంలో ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు ఉద్యోగ సంఘాలకు సమాచారాన్ని అందించారు. ఈ సమావేశానికి ఒక్కో సంఘం నుంచి ఇద్దరు సభ్యులు హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉచిత బస్సు ప్రయాణం, డ్రైవర్లు, కండక్టర్లు, టిమ్ ఆపరేటింగ్, టిమ్ ఛార్జింగ్, బస్సుల్లో సిట్టింగ్, బస్సుల నిర్వహణ, ప్రయాణికులతో ఎలా వ్యవహరించాలి? సిబ్బంది కొరతను ఎలా అధిగమించాలనే అంశాలపై ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో ఆర్‌టిసి యాజమాన్యం చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆర్‌టిసి పాలకవర్గం, ఉన్నతాధికారులు జిల్లాలు, జోన్‌లు వారీ పర్యటించారు. పర్యటనల నేపథ్యంలో ఆయా జిల్లాల నుంచి సేకరించిన సమాచారంతో పాటు ఆర్‌టిసి ఉద్యోగ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్లనున్నట్లు సమాచారం.

# సామాజిక జీవనంలో సమస్యలను స్వయంగా అనుభవించిన వారు చెక్కుచెదరని పోరుసాగిస్తారు

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు




విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:సామాజిక జీవనంలో సమస్యలను స్వయంగా అనుభవించిన వారు,వాటిని నిర్మూలించే దిశలో చెక్కుచెదరని పోరుసాగిస్తారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు.ప్రజా ఉద్యమాల్లో ముందుండి ప్రజల కోసం అలసట లేకుండా పోరాడిన యోధుడు వివిఎస్ అచ్యుతానందన్ ప్రజల మనిషి అని అన్నారు.. సిపిఎం అగ్రనేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వివిఎస్ అచ్యుతానందన్ సంస్మరణ సభ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో గత రాత్రి పొద్దుపోయే వరకు జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాఘవులు మాట్లాడారు. అచ్యుతానందన్ 99 ఏళ్లపాటు కమ్యూనిస్టు ఉద్యమంలో చురుగ్గా, క్రియాశీలకంగా, ఉద్యమకారునిగా, పోరాట యోధుడిగా జీవించారని తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో ప్రజలను అంటిపెట్టుకొని ఉన్నారని చెప్పారు. చిన్న అవకాశం దొరికినా, శక్తి కొంచెమే ఉన్నా ప్రజల కోసం పోరాటం చేశారని తెలిపారు. వర్గదృక్పథాన్ని ఆయన ఎప్పుడూ వదిలిపెట్ట లేదని, కష్టజీవుల పక్షాన నిలబడ్డారని చెప్పారు. పోరాట యోధత్వం ఆయన జీవితంలో మిళితమైందన్నారు. కేరళలోనే అసాధారమైన అభిమానం చూరగొన్న వ్యక్తి అని కొనియాడారు. ప్రజల మనస్సు, హృదయాల్లో గాఢంగా నాటుకు పోయారని చెప్పారు. పరిపాలన సంస్కరణల కమిషన్‌కు ఛైర్మన్‌గా పనిచేసిన ఆయన ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని అరికట్టేందుకు అనేక ప్రతిపాదనలు చేశారని వివరించారు. నమ్మిన సిద్ధాంతాన్ని, అనుకున్న విషయాన్ని ఎప్పుడూ వదిలిపెట్టలేదన్నారు. ప్రతి అంశాన్ని ప్రజల ముందే ఉంచి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంతోపాటు వారిని అందులో భాగస్వాములను చేశారని వివరించారు. దేశంలో జాతీయోద్యమం వల్ల అభ్యుదయ, సెక్యులర్, ప్రజాస్వామిక, సమానత్వ భావాలు ప్రజల్లో నాటుకు పోయాయని తెలిపారు. కానీ 1990 తరువాత ఈ భావాలకు చిల్లుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మతతత్వం, నిరంకుశత్వ భావాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తన పెత్తనం కోసం రాష్ట్రాలకు హక్కులు లేకుండా చేసేందుకు ఫెడరలిజానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ వైఖరి చూస్తుంటే బ్రిటీష్ వాళ్లు దేశంలోకి మళ్లీ వస్తున్నారా అనే పరిస్థితి నెలకొందన్నారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తీసేశారని, ఇదే పరిస్థితి అన్ని రాష్ట్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. వివిఎస్ లాంటి వ్యక్తిత్వం కలిగిన వాళ్లు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరం అని ఆకాంక్షించారు. ఆయన చూపిన పోరాటం, తెగువ, త్యాగం, స్ఫూర్తి ఒరవడిని రాజీలేకుండా ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

## హైకోర్టు రద్దు చేసిన 15 అవినీతి కేసులపై సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్తప్రతినిధి:** సాంకేతిక కారణాలు చూపి ఇటీవల హైకోర్టు 15 అవినీతి కేసులను రద్దు చేయడం విస్మయం కలిగించిందని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పీల్ చేయాలన్నారు. ఈ కేసుల్లో ఒక్కొక్కరు, ఒక్కో రకమైన అవినీతిపరులని, రూ.100 కోట్లకుపైగా సమాజాన్ని ప్రభుత్వ ఉద్యోగుల ముసుగులో దోచుకున్న నేరస్తులని వ్యాఖ్యానాలున్నాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ 15 కేసుల్లో ఆ తీవ్రమైన అవినీతిపరులను నాటి ఎపి ఎసిబి పట్టుకొని చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, సమాజం ముందు వారి నేరాలను ఎండగట్టినా ఇలా రద్దు కావడం వల్ల అవినీతికి పట్టపగ్గాలు లేకుండా పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. సిఆర్‌పిసి సెక్షన్2(ఎస్) ప్రకారం ఏదైనా కార్యాలయం పోలీస్ స్టేషన్‌గా పరిగణించబడాలంటే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఉత్తర్వులు జారీ చేయని కారణంగా ఎసిబి (సిఐయు) యూనిట్ నమోదు చేసిన కేసులన్నీ ఉన్నపలంగా రద్దు అయిపోయాయన్నారు. 2014లో రాష్ట్ర విభజన తరువాత జిఓ ఎంఎస్ నెంబరు 137 ద్వారా 2022 సెప్టెంబరు 14న ఎపి ఎసిబి సిఐయు యూనిట్ నోటిఫై చేసిందన్నారు. దీంతో 2014 నుంచి 2022లో జిఓ విడుదలకు ముందు నమోదు చేసిన సెంట్రల్ యూనిట్ కేసులన్నీ ఒక్క హైకోర్టు క్వాష్‌తో రద్దయిపోయాయని తెలిపారు. స్పెషల్ కోర్టులునోటిఫైకాని పోలీసు స్టేషన్ నుంచి వచ్చిన కేసులను స్వీకరించడాన్ని ఎపి హైకోర్టు తప్పుపట్టిందన్నారు. ఎసిబి సెంట్రల్ యూనిట్ కేసులన్నీ ప్రారంభం నుంచే చెల్లనివిగా హైకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు.

# పాపవినాశనం తరహాలో 'తుంబురుతీర్థం' పుణ్యస్నానాలకు త్వరలో అనుమతి!



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో వెలసిన కలియుగవైకుంఠం తిరుమల పవిత్రపుణ్యక్షేత్రంలో మూడున్నరకోట్ల పుణ్య తీర్థాల్లో తుంబురుతీర్థం పుణ్యస్నానాలకు సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించే విషయంపై చర్చ మొదలైంది. ఈ పుణ్యతీర్థం తిరుమల రిజర్వుఫారెస్ట్ పరిధిలో ఉండటంతో సాధారణ రోజుల్లో భక్తులను అనుమతించడం లేదు. సప్తగిరులపై ప్రకృతి సిద్ధంగా వెలసిన తీర్థాలలో ఏడుతీర్థాలు అత్యంత పవిత్రమైనవిగా ధర్మ,జ్ఞాన, భక్తి,వైరాగ్య ముక్తి ప్రదాయాన్ని కలిగిస్తాయని ప్రగాఢ విశ్వాసం. శ్రీవారి పుష్కరిణి, రామకృష్ణతీర్థం, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార, తుంబురుతీర్థం, పాండవతీర్థం ఈ పుణ్యతీర్థాల్లో ఏడాదికోసారి మాత్రమే కొన్ని పుణ్యఘడియలు ప్రవేశిస్తాయి. ఈ సమయాల్లో ఆయా తీర్థాల్లో ముక్కోటి ఉత్సవాలు నిర్వహించి ,భక్తులు స్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తారు. తుంబురుతీర్థంలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగి ముక్తికలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢనమ్మకంతో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అటవీశాఖ అధికారులతో కలసి ఆదివారం తుంబురుతీర్థం పర్యటించారు. ఈ తీర్థంలో ఉన్న సదుపాయాలు, సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించి పుణ్యస్నానాలాచరించేలా చూస్తే ఎలా ఉంటుందనే కోణంలో ఆరా తీశారు. తుంబురుతీర్థ ముక్కోటి మార్చి,ఏప్రిల్ నెలల్లో పాల్గుణ పౌర్ణమి, చైత్ర పౌర్ణమి రోజుల్లోమాత్రమే అనుమతించడం వల్ల చాలామంది భక్తులు తుంబుతీర్థంను సందర్శించలేకపోతున్నారని తెలుసుకున్నారు.

ఆ రెండుప్రత్యేక రోజుల్లో సుమారుగా 25వేల మంది వరకు భక్తులు ఈ తీర్థంలో పవిత్ర స్నానాలాచరిస్తారు. రిజర్వు ఫారెస్ట్‌లో ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిటిడి పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తుంది. నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ,తాగునీరు, వైద్య శిబిరాలు వంటివి సౌకర్యాలు కల్పిస్తారు.

## నవ వధువు, శ్రీ చైతన్య లెక్చరర్ ఆత్మహత్య

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:**కుటుంబ కలహాల కారణంగా నవ వధువు ఆత్మహత్య చేసుకున్న ఘటన కృష్ణాజిల్లాలో చోటు చేసుకుంది. వివాహం జరిగిన ఐదు నెలలకే తమ బిడ్డ చనిపోవడంతో వధువు కుటుంబ సభ్యులుకన్నీటి పర్యంటమవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.వివరాల ప్రకారం...ఉయ్యూరుకు చెందిన వర్రే శ్రీవిద్యతో అరుణ్‌కుమార్ వివాహం జరిగింది. ఐదు నెలల క్రితమే ఘనంగా వీరి పెళ్ళి వేడుక జరిగింది. శ్రీవిద్య(24) ఉయ్యూరు లోని శ్రీ చైతన్య కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తోంది. అరుణ్‌కుమార్ కలవపాములు గ్రామంలో విలేజ్ సర్వేయర్‌గా ఉన్నారు. అయితే వీరికి వివాహం జరిగిన నాటి నుంచే అత్తారింట్లో కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ కారణంగా ఆమె...ఆదివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఇక,వివాహం జరిగిన ఐదు నెలలకే ఇలా తమ కూతురు చనిపోవడంతో కుటుంబ సభ్యులు...కన్నీటి పర్యంతమవుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో పీలేరు మాజీ సర్పంచ్, అతని సోదరుడు మృతి

**చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ కుమారుడు హబీబ్**


ఏఎస్ హుమయూన్,షాజహాన్‌లు (ఫైల్)

**పీలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త :** తమిళనాడులో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో పీలేరు మాజీ సర్పంచ్ ఏఎస్ హుమయూన్, అతని సోదరుడు షాజహాన్ మృతి చెందారు. ఇదే ప్రమాదంలో మాజీ సర్పంచ్ కుమారుడు హబీబ్ బాష తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బంధువుల కథనం మేరకు సోమవారం జరిగిన ఘటనా వివరాలు ఎలా ఉన్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ హుమయూన్ వైద్యం కోసం సోమవారం తెల్లవారుజామున పీలేరు నుంచి కారులో చెన్నైకు బయలుదేరారని తెలిసింది. వీరి వాహనం తిరుపతి చెన్నై రహదారిలోని తిరువళ్లూరు జిల్లా, తిరుత్తణి సమీపంలోని ఆర్కాడ్ కుప్పం దగ్గర రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొన్నట్లు సమాచారం. ఈ ఘటనలో కారు ముందు పదం నుజ్జు నుజ్జు అయ్యిందని, కారులో ప్రయాణిస్తున్న మాజీ సర్పంచ్ సోదరుడు షాజహాన్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడిని, తీవ్రంగా గాయపడిన మాజీ సర్పంచ్, ఆయన కుమారుడిని అంబులెన్స్‌లో తిరుత్తణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. చికిత్స పొందుతూ హుమయూన్ మృతి చెందారు. హబీబ్ కు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించినట్లు తెలియవచ్చింది. హుమయూన్, షాజహాన్ సోదరుల మృతదేహాలకు పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సంఘటన పీలేరు పట్టణంలో దావానలంలా అల్లుకుంది. మృతుల పూర్తి సమాచారం సమయానికి అందకపోవడంతో పట్టణంలో రకరకాల పుకార్లు షికార్లు చేశాయి. ఆ ఘటనలో ఐదుగురు వ్యక్తులు మృతి చెందినట్లుగా కూడా జోరుగా ప్రచారం సాగింది. పీలేరు మేజర్ గ్రామ పంచాయతీకి హుమాయూన్ 2001, 2010లో రెండు పర్యాయాలు సర్పంచ్ గాను, ఒక పర్యాయం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులుగా, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఇతనికి భార్య, ముగ్గురు కుమారులు, కోడళ్ళు ఉన్నారు.

## తిరుమలలో జోరువాన ఆలయ పరిసరాలు జలమయం



**తిరుమల, ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో అల్పపీడనం ప్రభావంతో సోమ వారం మధ్యాహ్నం జోరు వాన తిరుమ లలో కురిసింది. సుమారు అర్ధగంటసమయం కుండపోత వాన కురిసింది. ఉదయం నుండి మేఘావృతమైన ఆకాశం మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో ఒక్కసారిగా వరుణ దేవుడు పలకరించాడు. జోరువానలో భక్తులు పులకించారు. చల్లటిగాలులు వీస్తున్నాయి. తిరుమల కొండపై జోరువానతో ఆలయం పరిసరాలు వర్షపునీటితో భక్తులు ఆనందం చెందారు. వర్షంతో భక్తులు ఆలయంలోపలకు, వెలుపలకు తడుస్తూ సేదదీరారు.

# తిరుమల సమాచారం

## పవిత్రోత్సవాలకు అంకురార్పణ



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలిసీ తెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే పవిత్రోత్సవాలకు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు సాయంత్రం విశ్వక్సేనులతో కలసి ఆలయానికి నైరుతిమూల ఉన్న వసంతోత్సవ మండపంలో ఈ అంకురార్పణ నిర్వహించారు. నేటినుండి మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## టిటిడి ఆలయాలకు చేరిన సౌభాగ్యం పూజాసామగ్రి

**- 8న వరలక్ష్మీవ్రతంరోజు మహిళలకు పంపిణీ**



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రావణమాసంలో పవిత్రమైన వరలక్ష్మీపర్వదినాన్ని "సౌభాగ్యం"పేరుతో మహిళలకు సారే అందించేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, కంకణాలు, పసుపుదారాలు, అక్షింతలు, పుస్తకప్రసాదాలను తిరుపతి పరిపాలన భవనం నుండి టిటిడి పరిధిలోని తెలుగురాష్ట్రాల్లోని 51 ఆలయాలకు సోమవారం పంపించారు. వరలక్ష్మీవ్రతం సందర్భంగా టిటిడి,హిందూ ధర్మప్రచారపరిషత్ సంయుక్తంగా సౌభాగ్యం నిర్వహిస్తోంది. వీటిని ఓ దాత సహకారంతో టిటిడికి విరాళంగా అందించారు. అన్ని ఆలయాల్లో అధికారులు ఇందుకు ఏర్పాట్లుచేస్తున్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు - శ్రీవారి దర్శనంతో అంతా సుభిక్షం - ఒడిశా, కర్ణాటక గవర్నర్లు



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులకు తిరుమలలో మెరుగైన సౌకర్యాలు కల్పించారని, స్వామివారి దర్శనం కూడా సులభతరం చేసి సంతృప్తికరంగా చేయిస్తున్నారని కర్నాటకరాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, ఒడిశ్శా గవర్నర్ కంభంపాటి హరిబాబు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అంతా సుభిక్షంగా ఉంటుందని, అందరికీ మంచి జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న ఇరురాష్ట్రాల గవర్నర్లకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారం దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు వసతికల్పన ఒఎస్‌డి సత్రానాయక్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్నప్రసాదం రుచి నాణ్యతపై భక్తులు సంతోషం

**- అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతగా టిటిడి ఇఒ విరాళం**



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు టిటిడి ఇఒ జె.శ్యామలరావు తనవంతుగా విరాళాలిచ్చారు. దాతగా మారిన ఇఒ తన చరవాణినుండి కియోస్క్‌ద్వారా విరాళం ఇచ్చి మిగిలిన దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. సోమవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్రతో కలసి అన్నప్రసాద భవనాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ భక్తులు స్వీకరిస్తున్న అన్నప్రసాదాలను గమనించారు. భక్తుల నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులతో కూర్చుని ఆ ఇద్దరు అధికారులు అన్నప్రసాదాలను స్వీకరించారు. భవనంలో క్యాలైన్లు, పరిశుభ్రత, ముడిసరుకుల నిల్వ గది తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఐఒసి ఆధ్వర్యంలో నిర్మాణమవుతున్న గ్యాస్‌ప్లాంట్‌ను ఇఒ అదనపు ఇఒ పరిశీలించారు.

## రాష్ట్రంలో విద్వేషాలు ప్రబలకుండా చూడాలి

**- తిరుమలలో మంత్రి పార్థసారథి**



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2047 విజన్ దిశగా పథకం ప్రకారం ముందుకు వెళుతోందని, ఇందుకు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు అన్ని విధాలా శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రాష్ట్రసమాచార గృహనిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్వేషాలు ప్రబలకుండా చూడాలని, ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అటువంటి ప్రయత్నాలను భగవంతుడు అణగదొక్కేలా వుండాలని కోరుకున్నానన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా యువత అందరూ అభివృద్ధి చెందాలనే దిశగా సిఎం తపిస్తున్నారని,ఆయన కలనెరవేరాలని ప్రార్థించానన్నారు. వర్షాలు కురిసి వర్షపాతం జిల్లాలో నమోదై, రిజర్వాయర్లన్నీ నిండి నీటితో కళకళలాడుతున్నాయని ,రైతులు కూడా వ్యవసాయంతో పాడిపంటలతో బాగుండాలని ఆకాంక్షించారు.

## దేవునిచెంత కుమారుడికి హానుఅబ్బవరం నామకరణం



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కుమారుడితో కలసి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, స్వామివారి చెంత కుమారుడికి హాను అబ్బవరం అని నామకరణం చేశామని సినీనటుడు కిరణ్ అబ్బవరం దంపతులు తెలిపారు. టాలీవుడ్ నటుడు కిరణ అబ్బవరం, సతీమణి నటి రహస్య దంపతులు చిన్నారి బాబుతో కలసి సోమవారం తిరుమలకు వచ్చారు.ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవదేవుని దర్శనం ఎంతో బాగా జరిగిందని, తాను నటిస్తున్న చిత్రాలకు సంబంధించి కెర్యాంప్, చెన్నైలవ్‌స్టోరీలు షూటింగ్ జరుగుతున్నాయన్నారు. ఈనెలలోనే సినిమా షూటింగ్ ప్రారంభంకాబోతోందని కిరణ్ తెలిపారు.

వార్త

సలహా ఇచ్చేటప్పుడు విచక్షణ పాటించాలి,
స్వీకరించేటప్పుడు వినమ్రంగా ఉండాలి.

- స్వామి వివేకానంద

# కష్టాల సాగులో తిప్పలెన్నో !

'ఉత్తమ్ కేతీ, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగ్' అన్నారు వెనుకటికి పెద్దలు. ఏ కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో తెలివిగల ఉత్తముడైన వాడిని వ్యవసాయానికి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, ఈ రెండు పనులూచేతకాని వాడిని అధమంగా ఉద్యోగంలోకి పంపాలని పాతకాలం పెద్దలుభావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధి లేక, మరోదారి లేక, విధిలేని పరిస్థితుల్లోనే అధికశాతం యువత వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తికావస్తున్నా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్నా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. ఎన్ని ప్రాజెక్టులు కట్టినా, మరెంతగా సాగునీటి సౌకర్యాలను పెంపొందించినా నేటికీ వ్యవసాయం దైవాధీనంగానే కొనసాగుతున్నది. వరుణదేవుడు దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితుల నుంచి అధిక శాతం రైతులు నేటికీ బయటపడలేకపోతున్నారు. ప్రధానంగా పర్యావరణంలో సంభవిస్తున్న మార్పుల కారణంగా రుతుపవనాలు గతులు తప్పుతున్నాయి. అయితే అనావృష్టి, లేకుంటే అతివృష్టిగా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తున్నది.అయితే ఈయేడాది రోహిణికార్తె కంటేముందే వర్షాలు ఆరంభం కావడంతో రైతులు ఉత్సాహంతో ఖరీఫ్ సాగుకు ముందుకు సాగారు. అంతేకాదు అటువాతావరణ శాస్త్రజ్ఞులు కానీ, ఇటు పంచాంగ పండితులు కానీఈసారి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని సెలవివ్వడంతో రైతుల్లో నూతనోత్సాహం రేకెత్తించింది. మొత్తంమీద ఈ యేడాది సాగు ఆశాజనకంగా ఉంటుందని ఆశించారు. దీంతో రైతులు జొన్న, మొక్కజొన్న, రాగి, పెసర లాంటి మెట్ట పంటలతోపాటు పత్తి, మిర్చి వంటి వాణిజ్యపంటలు విత్తడమేకాక వరినారు కూడా పెద్దఎత్తున పోశారు. ప్రభుత్వపరంగా రైతులకు రుణసహాయం అంతంత మాత్రమే అయినా తలతాకట్టుపెట్టి, ప్రైవేట్‌వ్యక్తుల నుండి అప్పులు తెచ్చి సాగు చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల కొరత లేకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకుంటామని పాలకపెద్దలు హామీలిచ్చారు. కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకపోయినా యూరియా కొరత తీవ్రంగానే ఉంది. రైతులు లైన్లల్లో గంటల తరబడి నిలబడి పరిమితంగా యూరియా బస్తాలు తీసుకోవాల్సి వస్తున్నది.అవసరం మేరకు సరఫరా జరగడం లేదనే చెప్పొచ్చు. అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని కేంద్రం. లేదు రాష్ట్ర ప్రభుత్వం కోరినంత యూరియా పంపినట్లుకేంద్రం చెబుతున్నది. ఈ పరిస్థితుల్లో గంపెడు ఆశతో ఎదురుచూస్తున్న వర్షాలు కన్పించకుండాపోయాయి. అయినా రైతులు ఆశతో ఈ రోజుకాకపోతే రేపు వర్షాలు వస్తాయి, కాలం మళ్లీ వెనక్కురాదనే ఉద్దేశ్యంతో వ్యవసాయ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇంకొకపక్క శ్రీశైలం, జూరాల,నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు నిండి నీటి కళతో కళకళలాడుతున్నాయి. ఆ ఆయకట్టు రైతులకునీటి విషయంలో ఇబ్బందులు లేవు. కానీ మెట్టపంటల రైతుల పరిస్థితి ఏమిటి? లక్షలాది ఎకరాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో విత్తినపంటల మొక్కలు వాడుమొఖం పడుతున్నాయి. నీటి చినుకు కోసం అర్రులు చాస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కుండలతో నీరుతెచ్చి పోసి మొలకలను కాపాడుకుంటున్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మెట్టపంటలు మాడుబారిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. కానీ రోజూ మబ్బులు కన్పిస్తున్నాయి. ఆశలు పెంచుతున్నాయి. ఆకాశంవైపు రైతులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీవర్షాలు మాత్రం ఇతర రాష్ట్రాల్లో భారీగా కురుస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతోపాటు విదేశాల్లో కూడా ఈవర్షాలతో వస్తున్న వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అయితే సోమవారం నుండి తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు కొన్ని ప్రాంతాల రైతులకు ఊరటనిస్తున్నాయి. ఈ వర్షాలు కుంభవృష్టిగా కురిస్తే మెట్టపంటలకు మళ్లీ ఇబ్బందులే. ప్రకృతి సహకరిస్తేనే అన్నదాతలు బయటపడతారు. ఇదంతా ఒక ఎత్తు అయితే మరోపక్క తోటి మనిషి చేస్తున్న దోపిడీతో రైతులు కుదేలైపోవడం సర్వసాధారణమైంది. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు లోనవుతున్నారు.మరో జీవనోపాధి లేక, రాక, ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఈ పరిస్థితికి విధానాలనే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సంస్కరణలు ప్రారంభించినప్పటి నుంచి వ్యవసాయం మరింత క్షీణిస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాని పాలకులు వ్యవసాయం పట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్రం కానీ,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. సబ్సిడీలతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణమాఫీ లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకునేందుకు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎన్నోప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంతచేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఆత్మహత్యలు జోరందుకుంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు మూలాల్లోకి వెళ్లి ఆలోచించాలి. రైతులకు కావాల్సింది వాచా వాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.



సంకల్ప బలం ఉన్నవారు అన్నిటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు. సంకోచించే మనస్సుతో పనిచేసే వాడికి కార్యనాశనం తప్పదు.

సోక్రటీస్



భయం వల్ల పొందే ఆధిపత్యం కంటే, అభిమానంతో లభించే ఆధిపత్యం ఎన్నో రెట్లు ఉత్తమమైనది.

మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### పంట పొలాల్లో కరెంట్ పోల్స్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామాలలో పంట పొలాల్లో మధ్యలోమెయిన్ లైన్ కరెంటుపోల్స్ ప్రమాదకరంగా వుండి వంగి ఉన్నాయి.అసలే ఇది వానాకాలం. ఈ సమయంలో ప్రమాదవశాత్తు భారీ వర్షానికి గాని, ఈదురు గాలులకు గాని వైర్లు తెగి, నేల మీద పడితే మనుషుల, పశువుల ప్రాణాలుపోయే ప్రమాదంలేకపోలేదు. గతంలో ఎంతోమంది మృత్యువాత పడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించాలని రైతులు కోరుతున్నారు. ఇందులో భాగంగా ప్రమాదాలు జరగకుండా వెంటనే అధికారులు ఫీల్డ్ విజిట్ చేసివంగి ఉన్న కరెంటుస్థంభాలను గుర్తించి సరిచేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

### జూనియర్లకు తక్కువ జీతం ఉండాలి

పంతొమ్మిదివందల తొంభైఆరు డీఎస్సీ ద్వారా నవంబర్ ఒకటవ తారీఖున సెకండరీ టీచర్లుగా జాయిన్ అయ్యి 2002 నవంబర్ 1న స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన టీచర్లు తమ జూనియర్ల కంటే తక్కువ వేతనం పొందుతూ ఉన్నారు. దానికి ప్రధాన కారణాల్లో ఒక కారణం అప్రెంటిస్ టీచర్లకు రెండు సంవత్సరాల అప్రెంటిస్ కాలానికి ఇచ్చిన రెండునోషనల్ ఇంక్రిమెంట్లు రెండు సంవత్సరాల అప్రెంటిస్ కాలం పూర్తిఅయిన తర్వాత వారికి ఇవ్వబడిన తొలి జీతానికి ఒకేసారి రెండు ఇంక్రిమెంట్లు నోషనల్‌గా కలపడంవల్ల జరిగింది.పిఆర్సి వలన లోపాలు ఏర్పడినప్పుడు కమిటీవేస్తారు. ఆ కమిటీ అధికారులు కూడా సరిగా వివరణ ఇవ్వకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులుజరుగుతున్నాయి. ఏదిఏమైనప్పటికీ సీనియర్లకు ఎక్కువ జీతం జూనియర్లకు తక్కువ జీతం ఉండాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### చమురు నిల్వలపై ఆధిపత్యం

పశ్చిమాసియా మంటలు వచ్చే కాలంలో కూడా ఆరే సూచనలు కనిపించడం లేదు. ఒకవైపు అస్తిత్వ కాంక్ష, ఒకవైపు బలమైనశక్తిగా నిలవాలని ఇరాన్ కోరుకుంటుండగా మరోవైపు ఆధిపత్యంచేజారిపోతుంది అని అమెరికా లాంటి దేశాలు భయపడుతున్నాయి. వాటికి కావలసింది ఇరాన్ బలపడడం కాదు ఆ దేశంలో ఉన్న ఖనిజ ,చమురు నిల్వల పైన ఆధిపత్యం అని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

### లోపభూయిష్టం

పరిపాలనా సౌలభ్యం కోసం, రక్షణ కోసం, సంపద కోసం ఏ దేశమైనా కొన్ని అవసర చర్యలు తీసుకోకతప్పదు. అటువంటిది అమెరికన్ ట్రంప్ పాలన పదవిలోకి వచ్చినప్పటి నుండి తీసుకునే ప్రతి నిర్ణయం ప్రతీకార ధోరణిలోనే సాగుతోంది. కాని ప్రజాభీష్టానికి అనుగుణంగా మాత్రం లేదు.తప్పని సరిగా కొన్ని దేశాలు తమ సుంకాలు పెంచితే అత్యవసరం లేకపోయినా తానూ అధిక సుంకాలను ఇతర దేశాల మీద వడ్డించడం కక్ష సాధించినట్లుంది. భారత్ తనకు దగ్గర స్నేహితుడంటూనే 25 శాతం తన ఎగుమతుల మీద సుంకం విధిస్తూ తను ప్రేమించే పాకిస్థాన్‌మీద 19శాతం మాత్రమే వసూలు చేస్తాడట. ఇదెక్కడి న్యాయం? భారత్ రష్యా నుంచి చమురునుకొంటే పెనాల్టీ కట్టాలట.ఇది మరో వింత నిర్ణయం. అమెరికా మీదఆధారపడే చిన్న దేశాలు సైతం ట్రంప్ మీద విరుచుకుపడుతున్నాయి.భారత్ లాంటి పేరెన్నికగన్న పెద్ద ప్రజాస్వామ్యం అణిగిమణిగి ఉండటానికి కారణం ఏమిటి?

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### ఇది ఒక మిథ్య

8వ వేతన సంఘ సిఫార్సులు వాటి అమలుకు సంబంధించిన విషయాలు ఎవరికి తోచిన విధంగా దానిపై విశ్లేషణలు ఇస్తూ వీడియోలు, ఇన్స్టాగ్రామ్‌లు పెట్టేస్తూ ఏదో అక్కడికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆకాశాన్ని తాకుతున్నాయి అంటూ విపరీత పనికి రాని జ్యోస్యాలు చెప్పుతూ ధరల పెరుగుదలకు, రాష్ట్ర ఉద్యోగులను రెచ్చ గొట్టే విధంగా ఉంటున్నాయి. ఎదో సామెత 'ఆలు లేదుచూలు లేదు'అన్నట్లుగా ఉంటోంది. కమిటీ వేస్తే కమిటీ సభ్యులకు తీరిక ఉండదు. వారు ఉంటే కాబినెట్ సభ్యులు ఉండరు, వీరు ఉంటే యూనియన్ లీడర్ ఉండరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ముదురుతున్న బనకచర్ల వివాదం

ఈ మధ్యకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బనకచర్ల ప్రాజెక్టువివాదంతీవ్రమవుతూ,ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. గోదావరి నదిలో వృథాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని వినియోగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గోదావరిలో మిగిలిన నీటిని రెండు రాష్ట్రాలు వినియోగించుకోవచ్చని, కూర్చుని చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# డిజిటల్ విద్య సాధ్యమేనా?

**సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు,కళాశాలలు,విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడ తారు. అలా వెనకాడకుండా ఉండడానికి, సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసంపన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, నగరాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది.**



డాక్టర్
మోటె చిరంజీవి

కాలం మారుతుంది, కాలానికి అనుకూలంగా విద్యలో కూడా అనేక మార్పులు వస్తున్నాయి. రోజురోజుకు విద్యార్థుల్లో కూడా కాంపిటీషన్ పెరుగుతుంది. దాన్ని అధిగమించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు అధ్యాపకులు. ఇలా పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలకు కూడా డిజిటల్ తరగతులతో బోధన చేపట్టి, విద్యార్థుల్లో నైపుణ్యాలను అలవరుస్తున్నారు. కరోనా సమయంలో కూడా ఈ డిజిటల్ తరగతుల కీలకంగా పని చేశాయి. గూగుల్, జూమ్ యాప్ ద్వారా ఇంటిదగ్గర ఉన్నటువంటి పిల్లలకు సైతం పాఠాలు బోధించారు. ఈ విధంగా ఆన్‌లైన్ క్లాసులకు ఆజ్యం పోయడం జరిగింది.ఇలా పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇంట్లోనే పాటలు వినేటువంటి పరిస్థితి కలిగింది. ప్రైవేటు పాఠశాలలే కాకుండా ప్రభుత్వ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధనలు అందించడానికి పలు రకాలుగా పాఠాలను బోధిస్తున్నారు. అందులో సులభతరంగా విద్యాబోధన చేయడానికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల్లో డిజిటల్ విప్లవం వచ్చింది అనడంలో అతిశయోక్తి లేదు. విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు బోధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యలో సాంకేతిక పురోగతి కోసం పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఐక్యంగా నిలబడి, అధ్యాపకులు సైతం అండగా ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. అందుకోసం అధ్యాపకులకు నూతన టెక్నాలజీని కూడా బోధిస్తున్నారు. సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు,కళాశాలలు,విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడతారు. అలా వెనకాడకుండా ఉండడానికి, సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసంపన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, నగరాలు,గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది. ప్రపంచీకరణ ద్వారా గుర్తించబడిన యుగంలో, ఏ బిడ్డ అయినా,వారి భౌగోళిక అంశాలతో సంబంధం లేకుండా, నాణ్యమైన విద్యకు దూరంగా ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ నిధులు కేటాయిస్తూ, అందులో చదువుతున్నటువంటి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడినటువంటి విద్యను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ తరగతి గదుల పరిచయం ఆశాకిరణంగా ఉద్భవించింది.ఈ వినూత్న సెటప్‌లు మన దేశంలోని మారుమూల



ప్రాంతాలలోని విద్యార్థులకు సాధికారతను కల్పిస్తాయి. దృశ్య,అభ్యాస అనుభవాలు,ఇంటరాక్టివ్ వాతావరణాల ద్వారా మెరుగైన అవగాహనను అందిస్తాయి. గ్రామీణ విద్యలో సాంకేతికతను సమగ్రపరిచే మార్గంలో సవాళ్లు లేకుండా లేవు. పరిమిత మౌలిక సదుపాయాలు,నిరంతర విద్యుత్ సరఫరా నుండి డిజిటల్ అక్షరాస్యతకుఅడ్డంకులను అధిగమిస్తూ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు,బ్యాగులు ఇలా అన్ని సమకూర్చుతూ మరోపక్క బోధన పద్ధతుల్లో కూడా వినూత్న పద్ధతులు పాటించేలా అనేక విద్యా ప్రమాణాలను పాటిస్తూ, గురుకులాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడం జరిగింది. కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు, ట్యాబ్ ద్వారా, బై జ్యూస్ కంటెంట్ విద్యార్థులకు బోధించేందుకు ప్రతి తరగతిగదిలో ఐఎఫ్ ప్యానెల్, స్మార్ట్‌టీవీలను ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. ప్రొజెక్టర్ ద్వారా లైవ్ క్లాస్‌లను కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. విద్యార్థికి ఏదైనా అర్థంకానప్పుడు అడిగే విధంగా కూడా ఉండి, వారికి వచ్చిన డౌటును క్లారిఫై చేసుకోవడం జరుగుతుంది. విద్యార్థుల ఆదరణ సైతం డిజిటల్ పద్ధతుల ద్వారానే తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా పాఠశాల విద్యార్థుల్లో మెరుగైన ర్యాంకులు రావడం, కళాశాల విద్యార్థులు నీట్,ఐఐటి వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించడం,విశ్వవిద్యాలయాలలో చదువుకునేటువంటి డిగ్రీ, పిజి,పిహెచ్‌డి విద్యార్థులు సైతం వారికి తెలియని విషయాలను సైతం తెలుసుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారు.ఈ విధంగా కరోనా సమయంలో ఇంట్లోనే ఉండి విద్యను నేర్చుకోవడం జరిగింది. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సైతం ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు బోధిస్తున్నారు. 20వ శతాబ్దపు 3వ పారిశ్రామిక విప్లవం ఇంటర్నెట్ ఆటోమేషన్ టెక్నాలజీలను తీసుకువచ్చింది. డిజిటల్ టెక్నాలజీల విస్తృత వినియోగం కారణంగా, దీనిని డిజిటల్ విప్లవం అని కూడా పిలుస్తారు. కొత్త డిజిటల్ టెక్నాలజీల సహాయంతో ప్రస్తుత వ్యాపార ప్రక్రియలను మెరుగుపరిచే ప్రక్రియను డిజిటలైజేషన్ అంటారు. 20వ శతాబ్దంలో కంప్యూటర్లు విస్తృతంగా వాడుకలోకి వచ్చిన తర్వాత ఇది ప్రారంభమైంది. ఇంతకు ముందు భారత్‌లో ఎంతోమంది విద్యార్థులు పలు రకాల కారణాలతో అర్ధాంతరంగా చదువుకు దూరం అయ్యేవారు. వారికోసం వారు చదువు కొనసాగించడానికి విశ్వవిద్యాలయంలో ఈ డిజిటల్ ఆన్‌లైన్ తరగతులు ఎంతగానో తోడ్పడుతుంది. ఇవే కాకుండా సీట్లు పొందినటువంటివిద్యార్థులు డిజిటల్ ద్వారా తమకు నచ్చిన విశ్వవిద్యాలయంలో గాని, విద్యాలయాలలో గాని,సంక్షేమ గురుకులాల్లో సీట్లు పొందుతున్నారు. ఈ విధంగా విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులు విస్తృతంగా అందుబాటులోకి రావడం,ఆన్‌లైన్ కోర్సులను అందించడానికి కేంద్రం ఆధ్వర్యంలో 2016లో మాసీవ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ వేదిక ఏర్పాటు చేశారు. రాబోయే రోజులలో అంతర్జాతీయ విద్యా సంస్థలతో డిజిటల్ పాఠాలను అందించినట్లయితే ఎంతగానో ఉపయోగపడుతుంది. అటువంటి పరిస్థితిని కరోనా సమయంలో చూసాం.ఇప్పుడు మళ్లీ వాడడం జరుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలా ఇంటర్నెట్ సౌకర్యం కలిగి ఉండి, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తున్నటువంటి గురుకులాలు, పాఠశాలలు ఉన్నత ప్రమాణాలు పాటించడమే కాకుండా వారిని సమాజంలో ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతున్నారు అధ్యాపకులు.వివిధ రంగాలలో ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే కాకుండా, అణగారిన వర్గాలను ఉన్నతీకరించడానికి వివిధ సామాజిక వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై దృష్టి సారించాయి. ఈవిధంగా విద్యార్థులు, అధ్యాపకులు, డిజిటల్ వ్యవస్థలను ఉపయోగించి,వాటితో బోధించి,ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శప్రాయులుగా నిలుస్తున్నారు. •

# గాజా నరమేధానికి సహకరిస్తున్నదెవరు?

ఫిరోజ్ ఖాన్

గాజాలో ఇజ్రాయెల్ నరమేధానికి పాల్పడుతున్నది. వృద్ధులు, చిన్నారులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రజలను హత్య చేస్తున్నది. ఇరవై నెలల కాలంలోనే 60 వేల మందిని పొట్టనబెట్టుకున్నది. అయితే ఇజ్రాయెల్ చేస్తున్న నరమేధానికి భారతదేశానికి చెందిన పలు కార్పొరేట్ కంపెనీల సహకారం ఉందనే తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. జేఎన్‌యూ, ఏఎంయూ, హైదరాబాద్ యూనివర్సిటీలతో పాటు బెంగుళూరు, ముంబైలోని చాలా విద్యాసంస్థల్లో, అనేక ప్రధాన నగరాల్లో ఈ కంపెనీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆయా కంపెనీల ఆఫీసుల ఎదుట సైతం ప్రొటెస్ట్స్ సైతం చేస్తున్నారు.ఆయా కంపెనీల ఉత్పత్తులను బాయ్ కాట్ చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఇలాంటి ఆరోపణలపై ఆయా కంపెనీలు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. సైలెన్స్ దేనికి సంకేతం అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. మౌనం అర్థాంగీకారమేనా? అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇజ్రాయెల్, అక్కడి కంపెనీలతో వ్యాపార సంబంధాలు కలిగి, గాజా నరమేధానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారమందిస్తున్నారని భారతదేశానికి చెందిన కొన్ని కార్పొరేట్ కంపెనీలపై ప్రధానంగా ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయి. ఆయా కంపెనీలు ఇజ్రాయెల్, అక్కడి స్థానికత కలిగిన కంపెనీలతో వ్యాపార సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ కంపెనీలు ఇజ్రాయెల్ కు గాజాలో నరమేధానికి వాహనాలు, డ్రోన్స్, డిఫెన్స్ పరికరాలు వంటి వాటిని సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సాంకేతిక, సైబర్ సెక్యూరిటీ సేవలు సైతం అందిస్తున్నట్లు సైతం విమర్శలు ఉన్నాయి. గాజా నరమేధంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారమందిస్తున్నట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నా ఆయా కంపెనీలు స్పందించడం లేదు. కనీస స్పష్టత ఇవ్వడం లేదు. తాము గ్లోబల్ మార్కెట్‌లో ఉంటున్నందున ఇజ్రాయెల్‌తో, అక్కడి కంపెనీలతో తమ వ్యాపార




సంబంధాలుసాధారణ వాణిజ్య కార్యకలాపాల్లో భాగమేనని ఆయా కంపెనీలు భావిస్తూ ఉండవచ్చు. అయితే ఈ అంశంపై బహిరంగంగా స్పందించడం ద్వారా వ్యాపార ఒప్పందాలకు ఆటంకం కలుగుతుందని ఆయా కంపెనీలు భయపడుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. జెనోసైడ్‌లో ఇజ్రాయెల్‌కు సహకారమందిస్తున్నారనే ఆరోపణలు వచ్చిన వాటిల్లో భారత్‌కు చెందిన టాప్ కంపెనీలు ఉన్నాయి. ఆయా కంపెనీల్లో కోట్లాది మంది తమ నగదును పెట్టుబడిగా పెట్టి ఇన్వెస్టర్లుగా మారారు. అంతేకాకుండా కోట్లాది మందిఆయా కంపెనీల ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కంపెనీలు తమ ఇన్వెస్టర్లు, వినియోగదారులకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదా అనే ప్రశ్న ఉత్పన్న మవుతున్నది. అయితే బహిరంగంగా ట్రేడ్ చేయబడే సంస్థలు పారదర్శకతను పాటించాల్సి ఉంటుంది. అంతేకాకుండా బాధ్యత కలిగిన వ్యాపార సంస్థలుగా తమను తాము చెప్పు కునే ఈ కంపెనీలు తమపై వచ్చిన ఆరోపణలకు కచ్చితంగా జవాబు చెప్పాల్సి ఉంటుంది. తద్వారా ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కాపాడుకోవాలి. మరోవైపు ఈ ఆరోపణలు చట్టపరమైన ఫిర్యాదులుగా మారితే, ఆయా కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలను బహిరంగంగా లేదా చట్టపరమైన వేది కలపై చెప్పాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంటుంది. ఇజ్రా యెల్ సైనిక చర్యలను నరమేధంగా ఆరోపిస్తూ బాయ్‌కాట్, డైవెస్ట్‌మెంట్, శాంక్షన్స్ (బీడీఎస్) ఉద్యమం ప్రపంచ వ్యాప్తంగా బలపడుతున్నది. భారత కంపెనీలకు సంబంధించి కూడా దేశంలో నిరసనలు జరుగుతున్నాయి. బాయ్‌కాట్ మూవ్‌మెంట్ అనేది ప్రస్తుతం ఆయా కంపెనీలపై ఆర్థికంగా అంతగా ప్రభావం చూపెట్టడం లేదు. అయితే రిటైల్ స్టోర్‌ల వద్ద క్రమంగా నిరసనలు పెరిగితే వినియోగదారుల విశ్వాసం దెబ్బతినొచ్చు. ఆయా ప్రాంతాల్లో స్థానికంగా వ్యాపారంపై ప్రభావంపడొచ్చు.అంతేకాకుండా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారం కంపెనీల బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయొచ్చు.మధ్యప్రాచ్య దేశాల్లో ఆయా కంపెనీలకు ఉన్న వ్యాపార సంబంధాలు, ఒప్పందాలపైనా ఎఫెక్ట్‌పడొచ్చు. ఫలితంగా భవిష్యత్తులో ఆయా కంపెనీలు నష్ట పోయే ప్రమాదమున్నది.ఇందుకోసం ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కాపాడేలా ఆయా కార్పొరేట్ కంపెనీలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్), ఎన్విరాన్మెంటల్ సోషల్ గవర్నెన్స్‌ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకంగా వ్యవహరించాలి. మానవతా విలువలకు అనుగుణంగా ఈ ఆరోపణలపై స్పష్టతనివ్వాలి. •

# కొత్త పుంతలు తొక్కుతున్న మానవ అక్రమ రవాణా

హరి వెంకటరమణ

దేశంలో ఆంధ్రప్రదేశ్ మానవ అక్రమ రవాణాల గణాంకాలలో ఆంధ్రప్రదేశ్ ఏడవ స్థానంలోనూ, లైంగికత కోసం జరిగే అక్రమ రవాణా విషయంలో మూడవ స్థానంలోనూ వుంది. మానవ అక్రమ రవాణా నిరంతరం కొత్త రూపాలు తీసుకుంటోంది. అయితే కొన్ని రంగాలలో కొంత మంది అక్రమ రవాణాకి గురి అవుతున్నారని గుర్తించారు. అవి ప్రధానంగా వెట్టి కార్మికులుగా ఉండటం, ప్రధానంగా మన చుట్టూ ఇటువంటి కేసులు బయటపడుతూ ఇంకా సభ్య సమాజం ఉలిక్కిపడేట్టు చేస్తున్నాయి. వలసలు, పేదరికం, రుణభారం, స్థానిక అస్థిరతల కారణంగా స్వచ్ఛందంగానే వెట్టికార్మికులుగా తయారవుతున్నారు. ఆ తర్వాత యజమానుల నిర్బంధంలో హాహాకారాలు చేస్తున్నారు. రెండోది లైంగిక దోపిడీ మహిళలను, టీనేజీ అమ్మాయిలను వ్యభిచార గృహాలకు తరలించడం, నిర్బంధించడం, మసాజ్ పార్లర్లలో పనిచేయించడం, హోటళ్లు, ప్రేవేటు రిసార్టులలో వారిని ఇందుకు వినియోగించడం జరుగుతోంది. ఇందులో బాధితుల అసలు పేరును, గుర్తింపును కూడా నేరగాళ్లు చెరిపివేస్తున్నారు. ఒకవేళ ఈ చట్రం నుంచి వారు బయటపడినా తిరిగి తమ ఇళ్లకు వెళ్లడానికి వారికి కుదరడంలేదు. మానవ అక్రమ రవాణా బాధిత మహిళలు ఉండే వసతి గృహాలు వారికే నచ్చక వాటి నుంచి కూడా విముక్తం కావాలని వారు తప్పించుకుపోతున్నారు. బాల్యవివాహాలు, బలవంతపు వివాహాలు, ప్రేమ వివాహాలలోని మహిళలు, అమ్మాయిలు కూడా అక్రమరవాణాకు గురవుతున్నారు. వివాహ వ్యవస్థలో స్త్రీకి భద్రత ఉంటుందని ఆదాయ వనరులు తక్కువగా ఉన్న కుటుంబాలు అమ్మాయిలకు పెళ్లిచేస్తే ఆ పెళ్లి అనే బహుమతితో వారిని అక్రమ రవాణా చేస్తున్నారు. ఇక పట్టణ, గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో టీనేజ్ అమ్మాయిలను ప్రేమ పేరుతో ఆకర్షించి మెల్లిగా వ్యభిచారంలోకి, లేదా వ్యభిచార గృహాలకు తరలిస్తున్న కేసులు పోలీసులకు, స్వచ్ఛంద సంస్థల దృష్టికి వస్తున్నాయి. చాలా మురికివాడలు, గ్రామాలలో ఆ కేసును లేచిపోవడంగా చూస్తున్నారు. కానీ అది అక్రమరవాణా కోణంలో చూడవలసిన అవసరం ఉంది. బాలికలకు హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చి వారిని వ్యభిచార రొంపిలోకిదించుతున్నారు. పిల్లల అవయవాలు తొలగించి వారిని యాచకులుగా మారుస్తున్నారు.ఇంకా గృహసేవలకు, భిక్షాటన చేయడానికి పిల్లలను, అవయవ వ్యాపారం కోసం అమాయకులను సైతం అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్నారు. ఇంకా రొయ్యల పరిశ్రమలలో సైతం వెట్టి కార్మికులు, అక్రమరవా



ణా బాధితులు అడపాదడపా బయట పడుతున్నారు. అలాగే ఇటీవల సైబర్ మోసాలకోసం విదేశాలకు రవాణా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ యువతను కాంబోడియా, మయన్మార్, లావోస్, థాయిలాండ్ దేశాలకు తప్పుడు ఉద్యోగాల పేరుతో రవాణా చేసి తీరా వారిని అక్కడకు తీసుకు వెళ్లిన తరువాత సైబర్ మోసాలు చేయడానికి వారిని వినియోగిస్తున్నారు. ఒకవేళ వారు ఆ పనిలో నైపుణ్యత ప్రదర్శించకపోతే వారిని చిత్రహింసలు పెడుతున్నట్లు ఇటీవల ఈ సంఘటనల్లో బయటపడిన బాధితులు పేర్కొనడం గమనార్హం. నిరంతరం తప్పిపోతున్న పిల్లలు, యువతుల సంఖ్య ఏటికేడు ఎక్కువవుతోందే తప్ప తగ్గుముఖం పట్టడం లేదు. 2022లో ఆంధ్రప్రదేశ్‌లో 2,250 మానవ అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి.మొత్తం బాధితుల సంఖ్య 6,036 కాగా ఇందులో పిల్లలు 2,878 మంది, మహిళలు 3,158 మంది. విపత్తులు, రోడ్డుప్రమాదాల కన్నా అత్యంత ప్రమాదకరమైనదీ మనుషుల అక్రమ రవాణా లేదా అపహరణ. ఇది మనదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక చోట్లఎన్నో ఏళ్లుగా వేళ్లూనుకుంది. దీని వెనుక అత్యంత కిరాతకమైన మాఫియా ముఠాలు పనిచేస్తున్నాయి. ఇది ఒక ప్రాంతానికో, రాష్ట్రానికో, అంతరాష్ట్రానికో పరిమితం కాదు. దేశాలు, ఖండాంతరాలే దాటుతున్నది. మనుషుల అక్రమ రవాణాకు సంబంధించిన వారి జాడ తెలియనప్పుడు ఆ తల్లిదండ్రుల గుండెకోత వర్ణనాతీతం. ఇలా ఎన్నో కుటుంబాలు, ఎందరో తల్లిదండ్రులు కన్నీటి గాథలు ఏటా ప్రతిధ్వనిస్తున్నా. మన ప్రభుత్వాలు ఈ విపత్తుపై దృష్టి పెట్టినదీ, కృషి చేసినదీ నామమాత్రమే. ఈ రాక్షసకాండను నిరోధించి, నేరగాళ్లను కఠినంగా శిక్షించేందుకు అనువైన చట్టాలు తీసుకురావాలని ఐక్యరాజ్యసమితి ఎప్పుడో తీర్మానించింది. ఈ ఒడంబడికపైన మన దేశం సంతకం చేసింది. 1976నాటి వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన చట్టం), 1956 నాటి అనైతిక తరలింపు (నిరోధక) చట్టం. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్లు అక్రమరవాణాపై కఠిన శిక్షలను ఖరారు చేసాయి. ఒకసారి అక్రమ రవాణా చట్రంలో ఇరుక్కున్న బాధితులు ఆ ట్రామా నుంచి బయటపడటం చాలా కష్టం, వారి పునరావాసం, పరిహారం వంటి అంశాలలో మన కృషి చాలా పేలవంగా వుంది. బాధితులకు పునరావాసం కల్పించే విషయంలోనూ మనం వెనుకబడి వున్నాం, కేవలం నాలుగు శాతం మంది మాత్రమే ఆర్థిక సహాయం అందుకున్నారు. మరో ఐదుశాతం మంది న్యాయ సహాయం అందుకున్నారు. సుమారు 12 కోట్లు ఇందుకోసం కేటాయించినా కేవలం ఇరవై లక్షలు మాత్రమే వినియోగించినట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. సామాజిక చైతన్యం వున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వంతో కలిసి ఈ అంశంపై పనిచేయడం ఒక పరిష్కారం. మనకు ఇప్పుడు వున్న పదమూడుయాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లతో పాటు మరికొన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. జిల్లా స్థాయిలో బాలల సంరక్షణ కమిటీలు, రాష్ట్ర బాలలహక్కుల కమిషన్లు, ఈ అంశంపై పూర్తి దృష్టి పెట్టి అక్రమరవాణా పట్ల జాగృత కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. లేదంటే బాలలు, యువత నిరంతరం ప్రమాదం అంచుల్లోనే తమ జీవితాలు కొనసాగించవలసిన దుస్థితి ఏర్పడుతుంది. •

# జార్ఖండ్ 'దిషోమ్ గురు' శిబుసోరెన్ కన్నుమూత



### గత జూన్ నుంచి మూత్రపిండాల వ్యాధితో ఆస్పత్రిలో చికిత్సపొందిన సోరెన్

### మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న జెఎంఎం అధినేత

### లోక్‌సభకు 8సార్లు ఎన్నికైన నేత

### ప్రస్తుత సిఎం హేమంత్ సోరెన్ ఆయన కుమారుడే

### రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:**ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ ఇకలేరు. ఝార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన 81 ఏళ్ల శిబూసోరెన్ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. ధీర్ఘకాలంగా ఆయన మూత్ర పిండాల సమస్యతో బాధపడుతున్న సోరెన్ దిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో గడచిన జూన్‌నెలనుంచి చికిత్స పొందుతూనే ఉన్నారు. పరిస్థితి విషమించడంతో గడచిన వారం రోజులుగా ఆయన్ను ఐసియులోనే ఉంచి వైద్యని పుణుల బృందం పర్యవేక్షిస్తోంది. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న శిబుసోరెన్‌కు ఇతరత్రా వృద్ధాప్యసమస్యలు కూడా చుట్టుముట్టడంతో సోమవారం తుదిశ్వాస విడిచినట్లు గంగారామ్ వైద్యులు ప్రకటించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఝార్ఖండ్ ముక్తిమోర్చా నెలకొల్పిన శిబూ సోరెన్, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2004 నుంచి 2006 వరకు కేంద్ర మంత్రి గానూ సేవలదించారు. శిబూ సోరేన్ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో లోక్‌సభకు 8 సార్లు ఎం పికయ్యారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యు డిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన రాజ్య సభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతఝార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్, శిబూ సోరెన్ కుమారుడే. తన తండ్రి మృతిని సీఎం హేమంత్ సోరేన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. తాను ఈ రోజు అన్నీ కోల్పోయానంటూ పోస్ట్ చేశారు.

**ప్రధాని మోదీ సంతాపం:** శిబూ సోరెన్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. అట్టడుగు స్థాయి నుంచి ప్రజల పట్ల ఉన్న అంకితభావంతో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి శిబు సోరెన్. ముఖ్యంగా గిరిజన వర్గాలు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం పట్ల ఆయనకు మక్కువ ఉంది. ఆయన మృతి బాధాకరం. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో మాట్లాడి సంతాపం వ్యక్తం చేశా. ఓం శాంతి అని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఆయన మరణ వార్త చాలా బాధకరం అని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**వ్యక్తిగత జీవితం, రాజకీయ ప్రస్థానం:** 1944 జనవరి 11న హజారిబాగ్ జిల్లాలోని నేమ్రా గ్రామంలో జన్మించారు. ఆయన సంతాల్ గిరిజన తెగకు చెందినవారు. ఆయన తండ్రి సోమ్లాంగ్ ఓ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చిన్నప్పటి నుంచే శిబూ సోరెన్ సామాజిక సేవ, గిరిజన సమాజ సంక్షేమం పట్ల ఆయన ఆసక్తి చూపేవారు. ఆయన సంతాల్ సుధవ్ సమాజ్‌ను స్థాపించారు. 1960ల చివరలో గిరిజనుల ప్రయోజనాల కోసం ధన్‌బాద్ జిల్లాలోని తుండి బ్లాక్‌లో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. ఆయనను అభిమానులు 'దిషోమ్ గురు' అని పిలుస్తారు. అంటే లీడర్ ఆఫ్ ద ల్యాండ్ అని అర్థం. **1971:** జేఎంఎం ప్రధాన కార్యదర్శిగా నియామకం**1980:** దుమ్కా నియోజకవర్గం నుంచి తొలిసారిగా 7వ లోక్‌సభకు సోరెన్ ఎన్నికయ్యారు. 1986లో జేఎంఎం అధ్యక్షుడిగా సోరెన్ నియామకం జరిగింది.1989, 1996 మధ్యలో మూడు సార్లు లోక్‌సభకు



ఎన్నికయ్యారు. 1996లో జేఎంఎం పార్లమెంటరీ నాయకుడిగా నియమితులయ్యారు. 1998 -2001 మధ్యకాలంలో సోరెన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2002లో 13వ లోక్‌సభ పోటీచేసి ఎన్నికయిన సోరెన్ 2004లో ఆరోసారి 14వ లోక్‌సభకు సోరెన్ ఎన్నికయ్యారు.2004 మేలో కేంద్ర మంత్రివర్గ విస్తరణలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా పనిచేసారు. 2004 జులైలో కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామాచేసి 2005 మార్చినెలలో ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. అయితే, మెజారిటీ లేకపోవడంతో 10 రోజుల్లోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. 2006 జనవరి 29 నవంబర్ 28న మళ్లీ బొగ్గు గనుల మంత్రిగా పనిచేశారు. 2006 నవంబర్ 29వ తేదీ వ్యక్తిగత కార్యదర్శి శశినాథ్ ఝా హత్యకేసులో నేరస్థుడిగా తేలి రాజీనామా చేసారు.2007 జూన్ 25న దమ్కాలోని జైలుకు తరలిస్తుండగా బాంబుల దాడి జరిగింది. 2008 ఆగస్టు 27న మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, కానీ ఆయన ఎమ్మెల్యే కాకపోవడం వల్ల జనవరి 12, 2009న రాజీనామా చేయాల్సి వచ్చింది. **2008:** లోక్ సభలో జేఎంఎం పార్లమెంటరీ నాయకుడిగా వ్యవహరించారు. 2009లో 15వ లోక్‌సభకు ఏడోసారి ఎంపిగా ఎన్నిక య్యారు. అదే ఏడాది ఆగస్టు 31న కోల్, స్టీల్ స్టాం డింగ్ కమిటీ సభ్యుడుగా వ్యవ హరించారు. సెప్టెంబర్ 23న పార్లమెంటు సభ్యుల జీతాల కమిటీ సభ్యుడుగా కొనసాగారు. చివరకు 2009 డిసెంబర్ 30న మూడోసారి ఝార్ఖండ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసారు. **2010 మే 30:** బీజేపీ మద్దతు లభించకపోవడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. 2014లో దమ్కా నుండి 8వ సారి 16వ లోక్‌సభకు ఎన్నిక, బీజేపీ అభ్యర్థి సునీల్ సోరెన్‌ను 39,030 ఓట్ల తేడాతో ఓడించారు. 2014 అక్టోబర్ 7న ఆహారం, వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించిన సోరెన్ 2019 ఎన్నికల్లో సునీల్ సోరెన్ చేతిలో 47,590 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2020 సెప్టెంబర్‌లో పార్లమెంట్ వర్షకాల సమావేశ ప్రారంభంలో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన ఆయన అప్పటినుంచి ఎగువ సభ సభ్యునిగానే కొనసాగుతున్నారు.

## హేమంత్‌సోరెన్‌ను ఓదార్చిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** తండ్రి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. ఆయన్ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని, భుజం తట్టి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. రాజకీయాలకు అతీతంగా ప్రధాని చూపిన ఈ ఆత్మీయత అందరినీ కదిలించింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సొరెన్ సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురూజీగా పేరుగాంచిన ఆయన మరణంతో ఝార్ఖండ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. శిబూ సొరెన్ మరణవార్త తెలియగానే ప్రధాని మోదీ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ శిబూ సొరెన్ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను, ముఖ్యంగా కుమారుడు హేమంత్ సొరెన్‌ను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నీటిపర్యంతమైన హేమంత్‌ను ప్రధాని మోదీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. శిబూ సొరెన్ మరణం తీరని లోటని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమం కోసమే శిబూ సొరెన్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆ సేవలకు ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో సొరెన్ కుటుంబానికి, ఆయన అనుచరులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## అమెరికాలో పెట్టుబడులకు సై అంటున్న భారతీయులు




**వాషింగ్టన్, ఆగస్టు 4:** అగ్రరాజ్యం అమెరికాలో పెట్టుబడులు పెట్టేందుకు భారతీయులు బాగా ఆసక్తి చూపుతున్నారు. ఉద్యోగాలకు అవసరమైన హెచ్1బి వీసాలు రావడం కష్టంగా మారినా.. వ్యాపారానికి అవసరమైన ఇబి-5 వీసాలకు మాత్రం డిమాండ్ తగ్గలేదని డేటా చెబుతోంది. త్వరలో వీటిని ట్రంప్ ప్రకటించిన గోల్డ్‌కార్డులతో భర్తీ చేయనున్న విషయం విదితమే. తాజాగా ఇబి-5 దరఖాస్తులకు సంబంధించిన డేటాను పరిశీలిస్తే గతంలో ఎన్నడూ లేనంతగా భారతీయులు దీనికోసం యేడాది వ్యవధిలో దరఖాస్తు చేసుకొన్నట్లు అర్థమవుతుంది. గతేడాది ఏప్రిల్ 2024 నుంచి భారతీయుల్లో దీనికి ఆదరణ పెరిగింది. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్ ఫండ్ డేటా '2025 ఆర్థిక సంవత్సరం (అక్టోబర్ 2024 నుంచి జనవరి 2025)లో భారతీయుల నుంచి 1,200కు పైగా ఐ-526ఇ పిటిషన్లు వచ్చాయి' అని యుఎస్ఐఎఫ్ సిఎంఒ నికోలస్ మాస్ట్రోస్నీ-3 పేర్కొన్నారు.

ఇతర రకం వీసాల జారీలో పెద్దసంఖ్యలో బ్యాక్‌లాగ్ ఉండటంతో ఇబి-5కు డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్-1బి, గ్రీన్‌కార్డుల జారీ కష్టంగా మారడం కూడా దీనికి కారణమైంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ సంస్థ వద్ద దాదాపు 1.1 కోట్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వేగంగా లభించే ఇబి-5ను అమెరికా శాశ్వత నివాసానికి మార్గంగా ఎంచుకున్నారు. వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే 'ఇన్వెస్ట్ ఇన్ ది యుఎస్ఏ' సంస్థ డేటా ప్రకారం 2024లో భారతీయులకు 1,428 ఇబి-5 వీసాలను జారీ చేశారు. అంతకుముందు యేడాది ఈ సంఖ్య కేవలం 815 మాత్రమే.

**మరింత కఠినంగా గ్రీన్‌కార్డ్:** అమెరికాలో గ్రీన్‌కార్డ్ కోసం అక్కడి ప్రభుత్వం నిబంధనలు మరింత కఠినతరం చేసింది. తాజాగా యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వీటిని ప్రకటించింది. కుటుంబసభ్యులకు జారీ చేసే ఇమిగ్రెంట్ వీసీలకు కూడా స్క్రీనింగ్, వెట్టింగ్ ప్రక్రియను కఠినతరం చేసింది. అనర్హమైన అప్లికేషన్లు తొలగించేందుకు దీనిని చేపట్టినట్లు ప్రకటించింది. యుఎస్‌సిఐఎస్ సంస్థ మరింత పకడ్బందీగా అర్హమైన వివాహాలను, సరైన కుటుంబ సంబంధాలను గుర్తించేందుకు ఇది ఉపయోగపడుతుందని వెల్లడించింది. దీంతో పాటు అవసరమైన చట్టాలను పాటిస్తున్నారని ధ్రువీకరించుకొనేందుకు ఇది అవసరమని భావించారు. ఇక జాతీయ భద్రతకు ఇబ్బంది లేకుండా ఇబ్బందికర వ్యక్తులను గుర్తించేందుకు కూడా ఇది ఉపయోగపడనుంది. కొత్త నిబంధనలు ఆగస్టు1 నుంచి అమలులోకి వచ్చాయి.

## శ్రీకృష్ణుడే మనకు తొలి మధ్యవర్తి..

### ఆయన అడుగుజాడల్లోనే ముందుకుపోదాం..

### బంకిబిహారి ఆలయ వివాదంపై సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** వృందావన్‌లోని శ్రీ బంకి బిహారీఆలయం , ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మధ్య నెలకొన్న వివాదంపై ఇవాళ సుప్రీంకోర్టు స్పందించింది. శ్రీ కృష్ణ భగవానుడు తొట్టతొలి మధ్యవర్తి అని, ఆయన అడుగుజాడల్లో నడవాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. బంకి బిహారీ ఆలయానికి చెందిన 500 కోట్ల నిధులతో రీడెవలప్మెంట్ పనులు చేపట్టాలన్న అంశంపై వివాదం చెలరేగుతున్నది. ఆ కేసులో ఇవాళ సుప్రీంకోర్టు వాదనలు విన్నది. శ్రీ కృష్ణుడు తొలి మీడియేటర్ అని, ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఆలయ ట్రస్టు మధ్య ఉన్న వివాదం పరిష్కారం కోసం కమిటీని ప్రతిపాదిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఆలయ నిధులను రహస్య వినియోగించే పద్ధతిని సుప్రీంకోర్టు వ్యతిరేకించింది. ఈ అంశంలో యూపీ సర్కారు వైఖరిని కోర్టు తప్పుపట్టింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చి ఈ ప్రతిపాదన చేశారు. ఆలయ నిధులను వాడుకోవాలని మే 15వ తేదీన ఇచ్చిన తీర్పును విత్‌డ్రా చేసుకోవాలని సుప్రీం తెలిపింది. గతంలో ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నామని కోర్టు చెప్పింది. ట్రస్టీ సభ్యుల్లో మాజీ హైకోర్టు జడ్జీ లేదా సీనియర్ రిటైర్డ్ న్యాయవాది ఉంటారని పేర్కొన్నది. కమిటీ ఆదేశాల మేరకు ఆలయ వ్యవహారాలు కొనసాగుతాయని కోర్టు తెలిపింది. బంకి బిహారీ ఆలయ పునరుద్ధరణ కోసం వినియోగించే నిధులపై తాత్కాలిక కమిటీకి అవకాశం ఇవ్వనున్నట్లు కోర్టు వెల్లడించింది. బంకి బిహారీ ఆలయాన్ని 1862లో నిర్మించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు ఆ ఆలయాన్ని విజిట్ చేస్తుంటారు. షిబాయితీలు ఆ టెంపుల్‌ను మ్యానేజ్ చేస్తున్నారు. వారసత్వ పురోహితులు అక్కడ పూజలు, నిర్వహణ చేస్తున్నారు. 2022 జన్మాష్టమి వేడుకల వేళ తొక్కిసలాట ఘటన జరిగింది. దీంతో అక్కడ ఆలయ పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ వచ్చింది. భక్తుల తాకిడిని తగ్గించేందుకు, రక్షణ చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాలని యూపీ సర్కారును 2023 సెప్టెంబర్‌లో అలహాబాద్ కోర్టు ఆదేశించింది.

## పాకిస్థాన్‌ను కుదిపేస్తున్న ప్రకృతి వైపరీత్యాలు

### కుంభవృష్టి వర్షాలతో 299 మంది మృతి

**ఇస్లామాబాద్, ఆగస్టు 4:** పాకిస్థాన్‌లో రుతుపవనాలు పెను విషాదాన్ని కలిగించాయి. జూన్ చివరివారం నుంచి కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 299 మంది ప్రాణాలు కోల్పోగా, వీరిలో 140 మంది చిన్నారులే ఉండటం అందరినీ కలచివేస్తోంది. భారీ వర్షాల వల్ల సంభవించిన ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, మృతుల్లో 140మంది చిన్నారులతో పాటు 102 మంది పురుషులు, 57మంది మహిళలు ఉన్నారు. ఈ ప్రకృతి విపత్తులో మరో 715 మంది గాయపడగా, వారిలోనూ 239 మంది చిన్నారులు ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వర్షాల ప్రభావం తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌పై అత్యధికంగా ఉంది. ఇక్కడ ఒక్కచోటే 162 మంది మృతి చెందారు. దీని తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వాలో 69, సింధ్‌లో 28, బలూచిస్థాన్‌లో 20 మంది చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ఈ వరదల కారణంగా 1,676 ఇళ్లు దెబ్బతినగా, వాటిలో 562 ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. సుమారు 428 పశువులు కూడా మృత్యువాత పడ్డాయని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత



తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆగస్టు 4 నుంచి రుతుపవనాలు మరింత బలపడి దేశంలోని ఉత్తర, మధ్య ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించవచ్చని అంచనా వేసింది. దీంతో సహాయక బృందాలను, అత్యవసర సేవల విభాగాలను అధికారులు అప్రమత్తం చేశారు.




## పోషణ ఖర్చులకింద తల్లికి రూ.2వేలు నెలవారీ చెల్లించాల్సిందే

### కుమారుడికి చీవాట్లు పెట్టిన కేరళ హైకోర్టు

**కోచి, ఆగస్టు 3 :** శతాధిక వృద్ధురాలైన తల్లికి పోషణ ఖర్చులకింద నెలకు రూ.2 వేలు చెల్లించాలంటూ ఆమె కుమారుడిని ఆదేశిస్తూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను కేరళ హైకోర్టు సమర్థించింది. ఈ మేరకు 57 ఏండ్ల కుమారుడికి చీవాట్లు పెట్టింది. తల్లి బాగోగులు చూడకపోవడంపై సిగ్గుపడాలని జస్టిస్ పీవీ కున్నికృష్ణన్ వ్యాఖ్యానించారు. తల్లిని సంరక్షించడం ప్రతి కుమారుడి విధి అని, అది దాతృత్వం కాదని పేర్కొన్నారు. ఫ్యామిలీ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పిటిషనర్ దాఖలు చేసిన అప్పీల్‌ను జడ్జికొట్టివేశారు. శతాధిక వృద్ధురాలైన తల్లి నిర్వహణ ఖర్చుల కింద నెలకు రూ.5 వేలు కావాలని కోరడం, ఆమెకు అంత అవసరం లేదంటూ దానిని చెల్లించడానికి కొడుకు నిరాకరించడం, దానిపై కోర్టు కెక్కడం చూస్తుంటే ఈ సమాజంలోనిసభ్యుడిగా తాను సిగ్గుపడుతున్నానని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. తల్లిని చూడటం కుమారుడిగా పిటిషనర్ బాధ్యత అని, అలాచేయకపోతే అతడు మనిషేకాదని అన్నారు.

## యెమెన్ సముద్రజలాల్లో పడవ బోల్తా 68 మంది ఆఫ్రికన్ వలసదారులు జలసమాధి

**సనా, ఆగస్టు 4:** యెమెన్ తీరంలోని సముద్ర జలాల్లో మరో పడవబోల్తా పడింది. దీంతో 68 మంది ఆఫ్రికన్‌వలసదారులు జలసమాధి అయ్యారు. మరో 74మంది గల్లంతైనట్లు ఐక్యరాజ్యసమితి వలసదారుల



సంస్థ వెల్లడించింది. 154మంది ఇథియోపియన్ జాతీయులతో వెళ్తున్న పడవ అడెన్ గల్ఫ్‌తీరంలో నీట ముని గిందని సౌథర్న్ యెమెనీ ప్రావిన్స్ సీనియర్ హెల్త్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదిర్ బజామిల్ తెలి పారు. ఇప్పటివరకు 10మంది మాత్రమే ప్రాణా లతో బయటపడ్డారని చెప్పారు. వారిలో తొమ్మిది మంది ఇథియోపియన్ జాతీయులు ఉండగా, ఒకరు యెమెన్‌కు చెందిన వారని వెల్ల డించారు. ఖన్‌ఫర్ జిల్లా తీరానికి 54 మృ తదేహాలు కొట్టుకొచ్చాయని, మరో 14 మృ తదేహాలు వేరేప్రాంతంలో గుర్తించినట్లు చెప్పారు. వాటిని స్థానిక దవాఖానకు తరలించామని పేర్కొన్నారు. ఇంకా 74 మంది ఆచూకీ తెలియ రాలేదని తెలిపారు. గల్లంతైన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని యెమెన్‌కు చెందిన అబ్యాన్ భద్రతా విభాగం పేర్కొంది. బలమైన అలల కారణంగా గాలింపు చర్యలు కష్టంగా మారిందన్నారు.



## చైనా ఆక్రమించిందని మీకెలా తెలుసు?

### రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

### బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. మీరు నిజమైన భారతీయులే అయితే ఇలాంటి మాటలు మాట్లాడరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'చైనా మన దేశ భూభాగాన్ని ఆక్రమించింది'అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పై వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. 'మీరు ప్రతిపక్ష నేత. పార్లమెంటులో చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలో ఎందుకు ప్రస్తావిస్తారని ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని మీకు ఎలా తెలుసని రాహుల్ గాంధీని ధర్మాసనం ప్రశ్నించింది. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్ ఇచ్చింది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రసందర్భంగా 2022 డిసెంబర్‌లో గల్వాన్ ఘర్షణలపై మాట్లాడారు. గల్వాన్ ఘర్షణల తర్వాత చైనా సుమారు 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఓ రిటైర్డ్‌రక్షణ అధికారి లక్నో కోర్టులో పరువునష్టం కేసు వేశారు. ఈ కేసు విచారణను రద్దుచేయాలని కోరుతూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో అలహాబాద్‌హైకోర్టు తిరస్కరించింది. దాంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం లక్నో కోర్టులో జరుగుతున్న విచారణపై స్టే విధిస్తూ రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరటనిచ్చింది. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను మాత్రం తీవ్రంగా తప్పుబట్టింది. జాతీయ నాయకులు బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

## రెండు ఓటరుకార్డుల వివాదం.. ఆర్జేడి నేత తేజస్వి యాదవ్‌పై ఫిర్యాదు



**పాట్నా, ఆగస్టు 4:** ఓటర్ల జాబితాలో తన పేరు లేదంటూ ఆర్జేడి నేత తేజస్వీయాదవ్ చేసిన వ్యాఖ్యలపై ఓవైపు ఎన్నికల కమిషన్ నోటీసు జారీ చేయగా, మరోవైపు వేర్వేరు నెంబర్లతో రెండు ఓటరుకార్డులు కలిగి ఉన్నారంటూ ఆయనపై తాజాగా ఫిర్యాదు నమోదైంది. పాట్నాలోని డిఘా పోలీసు స్టేషన్‌లో రాజీవ్‌రంజన్ అనే న్యాయవాది ఈ ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదుపై ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు అక్టోబరు-నవంబరులో జరగాల్సి ఉండగా ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగించిన ఇసి ఈ నెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈ క్రమంలో తేజస్వీయాదవ్ గత శనివారం మీడియా సమావేశంలో తన ఓటర్ ఐడిని చూపిస్తూ తన పేరు ఓటర్ల జాబితాలో లేదని చెప్పారు. దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించింది. పాట్నాలోని బీహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీలోని 204వ పోలింగ్ స్టేషన్‌లో సీరియల్ నంబరు 416లో తేజస్వీ పేరు ఉందని తెలిపింది. ఆయన ఎపిక్ నెంబర్ ఆర్ఎబి 0456228 అని తెలిపింది. అయితే తేజస్వీ యాదవ్ మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ నెంబరు ఆర్ఎబి 2916120గా ఉంది. 2015 నుంచి 2020 పోల్స్ వరకూ ఆ కార్డు చెల్లుబాటును కలిగి ఉంది.రెండు ఎపిక్‌లు కలిగి ఉండటం క్రిమినల్ నేరమని బిజెపి తప్పుపట్టడంతో ఇసి స్పందించింది. తేజస్వీయాదవ్ మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ వివరాలను తమకు అందజేయాలని తేజస్వీకి ఇచ్చిన నోటీసులో ఇసి కోరింది. వివరాలు అందజేస్తే దానిపై దర్యాప్తు జరుపుతామని తెలిపింది.


## సంక్షిప్తంగా..

### ఇజ్రాయెల్ బందీలకు మానవతా సాయంపై మెత్తబడిన హమాస్



**టెల్అవీవ్, ఆగస్టు 4:** ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో దుర్భర పరిస్థితులు తలెత్తాయి. అక్కడి ప్రజల పరిస్థితి అత్యంత దారుణంగా మారి పోయింది. మరోవైపు హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెల్ బందీలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇటీవల అక్కడి బందీలకు సంబంధించిన పలు దృశ్యాలు, విడియోలు బయటకు వచ్చాయి. వాటిలో ఇజ్రాయెలీలు ఎముకల గూళ్లుగా మారిన శరీరాలతో దారుణస్థితిలో కనిపించడంపై ఆ దేశ ప్రధాని నెతన్యాహు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హమాస్ చెరలోని తమ బందీలు మానవతా సాయం అందేలా చూడాలని రెడ్‌క్రాస్ సంస్థను కోరారు. ఇన్నాళ్లు ఇజ్రాయెల్ బందీలను తీవ్ర హింసలకు గురిచేసిన హమాస్ సైతం ఈ విషయంలో కొంతమేరకు మనసు మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తమ షరతులకు అనుగుణంగా వ్యవహరిస్తే తమ వద్ద ఉన్న ఇజ్రాయెల్ బందీలనకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ సహాయాన్ని అందించడానికి కేవలం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీని మాత్రమే అనుమతిస్తామని వెల్లడించింది.

### ఢిల్లీ విజయవాడ ఎయిర్‌విస్తారాలో సాంకేతికలోపం




**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఢిల్లీ-విజయవాడ ఎయిర్ విస్తారా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరాల్సిన విమానంలో సమస్య తలెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 9:30 గంటలకు టేకాఫ్ కావాల్సిన ఈ విమానం రన్‌వేపై ఉన్నప్పుడే సమస్య తలెత్తింది. వేగం పుంజుకున్న విమానాన్ని అకస్మాత్తుగా వేగం తగ్గించి రన్‌వే పైనుంచి పక్కకు తీశారు. దాంతో సుమారు 160 మందికిపైగా ప్రయాణికులు మూడు గంటలకుపైగా విమానంలోనే నిరీక్షించాల్సి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ప్రయాణికులను విమానం నుంచి దింపి ప్యాసింజర్ లాంజ్‌కు తరలించారు. ఆ విమానంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ కూడా ప్రయాణిస్తున్నారు.

### ట్రంప్ గోల్ఫ్‌కోర్స్ క్లబ్ సమీపంలో ప్రయాణికుల విమానం



**న్యూజెర్సీ,ఆగస్టు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గోల్ఫ్‌రిసార్ట్ వద్ద భారీ భద్రతా వైఫల్యం బయటపడింది. న్యూజెర్సీలో గోల్ఫ్ క్లబ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ఓ ప్రయాణికుల విమానం దూసుకొచ్చింది. వెంటనే అప్రమత్తమైన ఫైటర్ జెట్స్ రంగంలోకి దిగాయి. ఫాక్స్ న్యూస్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12:50 గంటలప్రాంతంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకుంది. బెడ్‌మినిస్టర్‌లోని ట్రంప్ గోల్ఫ్‌క్లబ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ప్రయాణికుల విమానం ఒక్కసారిగా దూసుకొచ్చింది. విమానం రాకను గమనించిన ఫైటర్ జెట్స్ వెంటనే రంగంలోకి దిగి ఆ విమానాన్ని అడ్డుకున్నాయి.ఓ రకమైన జ్వాలతో ప్రయాణికుల విమానం పైలట్‌ను అప్రమత్తం చేశాయి. దాన్ని నోఫ్లైజోన్ నుంచి పంపించేశాయి.

### మార్నింగ్ వాక్‌చేస్తున్న మహిళా ఎంపి మెడలో చైన్ చోరీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత సురక్షితమైన ప్రాంతంలో కూడా మహిళలకు రక్షణ కరువవుతోందని మరో సారి రుజువైంది. కాంగ్రెస్ ఎంపీ సుధా రామకృష్ణన్ ఉదయం వాకింగ్‌కు వెళ్లగా గుర్తు తెలియని దుండగులు ఆమె నుంచి బంగారు గొలుసును లాక్కెళ్లారు. అది కూడా ఢిల్లీలోని హైసెక్యూరిటీ డిప్లొమాటిక్ ఎన్‌క్లేవ్ అయిన చాణక్యపురిలో చోటు చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఈ విషయంపై లేఖ రాస్తూ దేశ రాజధానిలో శాంతిభద్రతలపై ఆందోళన వ్యక్తం చేశారు.

### ఎయిరిండియా విమానంలో బొద్దింకలు

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 4:** శాన్‌ఫ్రాన్సిస్కో ముంబై విమానంలో ప్రయాణికులు బొద్దింకల కారణంగా ఇబ్బందికి గురయ్యారు. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి కోల్‌కతా మీదుగా ముంబై బయలుదేరిన విమానంలో ఇద్దరు ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారని, చిన్న బొద్దింకల కారణంగా వారు ఇబ్బందిపడ్డారని ఎయిరిండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది వెంటనే స్పందించి అదే క్యాబిన్‌లో వేరేచోట వారికి సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ జన్మదిన వేడుకలు

**- ఫోన్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**



**భీమవరం ఆగస్టు 4 ప్రభాతవార్త :** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మకి పుట్టినరోజు సందర్భంగా సోమవారం పలువురు ప్రముఖులు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసవర్మ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, అశ్విని వైష్ణవ్, కుమారస్వామి, గజేంద్ర సింగ్ షెకావత్, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, కిషన్ రెడ్డి వంటి ప్రముఖులు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలపడం తనకు ఎంతో సంతోషాన్ని, కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర సహాయ మంత్రులు, వివిధ రాష్ట్రాల మంత్రులు శుభాకాంక్షలు తెలపడం పట్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందరి అభినందనలు ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయడానికి తనకు ప్రేరణ ఇస్తాయని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. అలాగే జిల్లాలో మంత్రి నిమ్మల



రామానాయుడు, శాసనసభా మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, ఆరిమిల్లి రాధాకృష్ణ, బొమ్మిడి నాయకర్, జడ్. పి. చైర్పర్సన్ గంటా పద్మ ప్రసాద్, బిజెపి రాష్ట్ర స్థాయి నాయకులు, జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి చినబాబు, జిల్లా ఎస్పీ అద్నా అస్మి, ఇతర జిల్లాఅధికారులు వ్యక్తిగతంగా కలిసి వర్మ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పీ4 కార్యక్రమం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శం.

**- ఆగిరిపల్లిలో విస్తృతంగా పర్యటించిన నితిన్ కృష్ణ కన్‌స్ట్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ**

**- 10 బంగారు కుటుంబాలు ఆర్థికాభివృద్ధికి మొదటి విడతగా రూ.10 లక్షల విలువైన పాడిపశువులు ఉపకరణాలు అందజేత.**



**ఆగిరిపల్లి ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదరికం లేని సమాజ స్థాపనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పానికి మార్గదర్శిలుగా తాము పూర్తిగా సహకరిస్తా మని నితిన్ కృష్ణ కన్‌స్ట్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ చెప్పారు. ఆగిరిపల్లిలో సోమవారం విస్తృతంగా తిరిగి తాను దత్తత తీసుకున్న కుటుంబాలను కలుసుకుని ఆర్థికాభివృద్ధికి వారు కోరుకున్న షుమారు 10 లక్షలు రూపాయల విలువైన పాడి పశువులు, తోపుడు బళ్ళు, సైకిల్, కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా నితిన్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంతి చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని నూజివీడు నియోజక వర్గంలో ఆగిరిపల్లిలో లాంఛనంగా ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఫేస్ -1 గా మొదటి విడతలో 10 కుటుంబాలను ఇంటింటికి స్వయంగా వెళ్ళి వారు కోరుకున్న రూ 10 లక్షలతో ఉపకరణాలు అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆగిరిపల్లిలో బయో గ్యాస్ పరిశ్రమను స్థాపించి స్థానిక 600 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం కుటుంబాలను ధనవంతులైన 10 శాతం పారిశ్రామికవేత్తలు దత్తత తీసుకుని వారి జీవనోపాధి మెరుగుదల, జీవన ప్రమాణాల స్థాయి పెంపుదలకు సహకారం అందించడమే పీ4 లక్ష్యమన్నారు. పీ4 కార్యక్రమం దేశంలోనే ఏ రాష్ట్రం అమలు చేయని విన్నూత్న కార్యక్రమమని, అటువంటి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టి మన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలిపారన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పీ4 కార్యక్రమం మంచి వేదికన్నారు. సమాజంలో పేదరికం







కారణంగా అనీముత్యాల్లాంటి పిల్లలు విద్యను అభ్యసించేలా మార్గదర్శులు చేయూత అందిస్తారన్నారు. అంతేకాక బంగారు కుటుంబాలకి వారి చేతివృత్తులకు అవసరమైన చేయూతను అందిస్తే స్వంతంగా వ్యాపారాన్ని ప్రారంభించి తమ జీవన ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచేందుకు ఆవసరమైన చేయూత అందిస్తామని, అంతేకాక బంగారు కుటుంబాలలో విద్య నభ్యసించిన యువతకు వారికి అభిరుచి కలిగిన రంగంలో నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నేటి బంగారుకుటుంబాలే రేపటి మార్గదర్శులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తాను పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు సిఇవో, నియోజక వర్గ ప్రత్యేక అధికారి యం. శ్రీహరి, తహశీల్దారు పి. యన్. వి. ప్రసాదు, యంపిడివో బి. భార్గవి, మండల వివిధ శాఖలు అధికారులు, వివిధ గ్రామాలు సర్పంచులు, స్థానిక ప్రముఖులు, కూటమి నాయకులు, బంగారు కుటుంబాలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి సొసైటీలు కృషి చేయాలి

**- గత వైసీపీ హయాంలో సహకార వ్యవస్థ నిర్వీర్యం**

**- తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శలు**

**- కొత్తపాడు సొసైటీ నూతన కమిటీ ప్రమాణస్వీకారం**



**తణుకు/ఇరగవరం, ఆగస్టు 4 ( ప్రభాత వార్త) :** రైతుల సంక్షేమంతోపాటు వారి అభివృద్ధికి వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కృషి చేయాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ముఖ్యంగా సొసైటీలు ఆర్థికాభివృద్ధి సాధించడం ద్వారానే ఆయా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇరగవరం మండలం కొత్తపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ నూతన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసి అనేక సొసైటీల్లో అవకతవకలు చేసి భ్రష్టు పట్టించారని ఆరోపించారు. లాభాల్లో ఉన్న సొసైటీలను సైతం నష్టాల్లోకి నెట్టివేసి సొసైటీల్లోని నిధులను ఇతర మార్గాల ద్వారా మళ్లించి ఆర్థికంగా బలహీనం చేశారన్నారు. రైతులకు సంబంధించిన రుణాలను సైతం వైసీపీ నాయకులు వారి స్వప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. సొసైటీలు పరిపుష్టిగా ఉండే విధంగా వాటిని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు సమన్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వంలో వారికి గుర్తింపు ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాలు కోసం వారి అభివృద్ధి కోసం నూతన కమిటీ పని చేయాలని కోరారు. సొసైటీ పరిధిలో సుమారు వెయ్యి మంది సభ్యులు ఉంటే వీరిలో 588 మంది రైతులు రుణాలు తీసుకుంటున్నారని చెప్పారు. దాదాపు 80 ఏళ్ల క్రితం స్థాపించిన కొత్తపాడు సొసైటీను ఎంతో మంది ఉద్దండులు ముందుకు నడిపించారని అన్నారు. సొసైటీ వ్యవస్థాప అధ్యక్షులుగా పని చేసిన సుబ్బరాజు సొసైటీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో సొసైటీను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన బాటలో ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా రాజకీయంగా ప్రాధాన్యత లభిస్తోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాధాకృష్ణ సహకారంతో సొసైటీ పాలకవర్గం రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సొసైటీ చైర్మన్ కారెం బాబురావుతోపాటు డైరెక్టర్లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఛాంబర్స్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం


**పాలకొల్లు ప్రభాతవార్త :** స్థానిక బిఆర్ఆర్ & జీకేఆర్ ఛాంబర్స్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సోమవారం ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విచ్చేసిన కోటక్ మహేంద్ర బ్యాంక్ పాలకొల్లు బ్రాంచ్ మేనేజర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు గ్లోబలైజేషన్ మార్కెట్లో వాణిజ్య మరియు మేనేజ్మెంట్ విద్యార్థులకు ప్రపంచమే హద్దుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగి ఉన్నవని, పారిశ్రామీకరణకు సమానంగా వాణిజ్యశాస్త్రం అభివృద్ధి చెందుతుందుతూ వచ్చి నేడు ఈ -కామర్స్, ఈ -బ్యాంకింగ్ లాంటి ఆధునిక రూపం దాల్చినదని, కంప్యూటర్ ఆధారిత అకౌంటింగ్ విలువలతో కూడిన వాణిజ్యంకు ప్రాముఖ్యత పెరిగినదన్నారు, ప్రపంచ వాణిజ్య రంగంలో లాజిస్టిక్స్, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, హాస్పిటల్స్ , టూరిజం వస్తు సేవల రంగాలలో సాంకేతికతో కూడిన ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నవని నేడు వాణిజ్యశాస్త్ర విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల సెక్రటరీ శ్రీకే. వి .సీతారామరాజు మాట్లాడుతూ మార్కెట్లో డైనమిక్ బహుళ జాతి సంస్థల ప్రవేశాలు, వాణిజ్య చట్టం, ఎం ఎస్ ఎం ఎల్ నిర్వహణ ఎంటర్ప్యునర్ షిప్, లీడర్షిప్ స్కిల్స్ మార్కెటింగ్ స్కిల్స్ , డిజిటలైజ్ మార్కెటింగ్ ,అంతర్జాతీయ వాణిజ్య సంస్కృతి లాంటి అంశాలలో విద్యార్థులు పట్టు సాధించి మంచి ఉద్యోగాలకు అవకాశాలు నేడు వాణిజ్య మార్కెట్లో ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు అకాడమిక్స్ తో పాటుగా క్యాలెండర్లో నిర్దేశించిన వివిధ రోజుల ప్రాముఖ్యతలను విద్యార్థులకు తెలియజేయుటయే కాకుండా విద్యార్థులలో దాగి ఉన్న సబ్జెక్టు స్కిల్స్ అనగా సబ్జెక్టు పై విషయవగహన పోటీలు, పేపర్ ప్రజెంటేషన్ పోటీలు, నిర్వహించిడం ద్వారా విద్యార్థులలో నిమ్మిడీకృతమైన నైపుణ్యాలు వెలుగులోకి వచ్చేందుకు వారి భవిష్యత్తుకు ఉపయోగపడుతున్నాయని, తద్వారా వారి ఎంచుకున్న రంగాలలో మంచి ఉద్యోగులు సాధిస్తున్నారని అన్నారు. తదుపరి కళాశాల విద్యార్థులకు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వ్యాసరచన, క్విజ్ పోటీల యందు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు వచ్చిన వారిని సర్టిఫికెట్స్ తో బహుకరించి నారు. ఆ తదుపరి విద్యార్థులు బ్యాంకింగ్, మార్కెటింగ్ లాంటి పలు అంశాలలో పవర్ స్టార్




ప్రజెంటేషన్ ప్రదర్శించినారు కళాశాల యాజమాన్యం ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాయి శ్రీనివాస్ ని సత్కరించినారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రెటరీ శ్రీ కేవీ సీతారామరాజు గారు, అకాడమీకు అడ్వైజర్ డాక్టర్ ఎబిఎస్ మూర్తి గారు, గవర్నమెంట్ బాడీ మెంబర్ శ్రీ నాళం శ్రీనివాస గుప్తా గారు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి .వెంకటేశ్వరరావు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు , కళాశాల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టాఫ్ రాధా మాధవి, శిరీష, సత్యవేణి, ప్రసన్న నాగదేవి, ఉ ష,శ్రీ రవికృష్ణ , పూజ తదితరులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు భాష్యం

**పెనుగొండ-ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు భాష్యం విద్యార్థులు అర్హత సాధించారు. పెనుగొండ భాష్యం విద్యార్థులు ఈ నెల 03వ తేదీ ఆదివారం తణుకు శ్రీ చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్" అధ్యక్ష కార్యదర్శులు చింతకాయల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించబడిన అండర్ 14,16,18,20 బాలుర-బాలికల విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలలో తమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు ప్రిన్సిపల్ ఎన్.వి. అప్పారావు తెలిపారు. అండర్ 14 విభాగంలో ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన మ%శీ%గిన శివ (ఎనిమిదవ తరగతి )60 మీటర్స్ రన్నింగ్ ఫస్ట్ ప్లేస్, లాంగ్ జంప్ థర్డ్ ప్లేస్, బ్యాక్ త్రో షార్ట్ పుట్ ఫస్ట్ ప్లేస్, అండర్ 14 విభాగంలో ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన వీరమల్లు మోహిత్ రామ్ (ఎనిమిదో తరగతి ), 60 మీటర్స్ రన్నింగ్ థర్డ్ ప్లేస్, లాంగ్ జంప్ సెకండ్ ప్లేస్, బ్యాక్ త్రో షార్ట్ పుట్ సెకండ్ ప్లేస్, అండర్ 16 విభాగంలో పోడూరు మండలం పండితవిల్లూరు గ్రామానికి చెందిన జక్కంశెట్టి లోకేశ్వర దుర్గాప్రసాద్ (పదో తరగతి ) లాంగ్ జంప్ థర్డ్ ప్లేస్ కైవసం చేసుకున్నారని ప్రిన్సిపల్ అప్పారావు తెలిపారు. ఈ పోటీలలో విజయం సాధించిన తమ విద్యార్థులు ఆగస్టు 9 నుండి 11 వరకు బాపట్ల జిల్లా చీరాలలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు విద్యార్థి



దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని ప్రిన్సిపల్ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి వర్మకు జడ్పీ చైర్మన్ పద్మశ్రీ అభినందనలు

**ఏలూరు, ఆగష్టు, 4 : ప్రభాతవార్త :** కేంద్ర ఉక్కు మరియు భారి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ జన్మదినోత్సవం సందర్భంగా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ను స్వయంగా కలుసుకుని హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ "ప్రజల సంక్షేమాన్ని పరమావధిగా భావిస్తూ నిరంతరం కృషి చేస్తున్న శ్రీనివాస్ వర్మ మరింత బలంగా, ప్రజాసేవలో దీర్ఘకాలం పాటు కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. చైర్‌పర్సన్ మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, జిల్లా ప్రజల తరపున కూడా శుభాకాంక్షలు తెలిపారు.



## కేంద్ర మంత్రి వర్మ జన్మదిన వేడుకలు

**నరసాపురం ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి మరియు నర్సాపురం పార్లమెంట్ సభ్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ జన్మదినాన్ని పురస్కరించుకొని నరసాపురం బస్టాండ్ సమీపంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, తెలుగుదేశం, బీజేపీ



నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం - తాడేపల్లిగూడెం కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదన"

**ఎన్ హెచ్ 165 కు 2500 కోట్లు మంజూరు చేసిన కేంద్రమంత్రి**

**నితిన్ గడ్కరీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ**

**భీమవరం ఆగస్టు 4 ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధిగా తన పదవీకాలంలో నర్సాపురం పార్లమెంట్ పరిధిలో చిరస్మరణీయంగా ప్రజలు గుర్తుపెట్టుకునే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఎన్హెచ్ 165 గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టుకు 2500 కోట్లు మంజూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి నరసాపురం ప్రాంత ప్రజల తరపున ఆయన చిత్రపటానికి శ్రీనివాస వర్మ పాలాభిషేకం చేశారు. సోమవారం భీమవరంలోని కె ఎస్ రాజు ఫంక్షన్ హాల్ లో జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో నర్సాపురం లోక్సభ అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో తనకు ఆర్థికంగా బలం లేదని బలహీన అభ్యర్థి అని కొందరు అసత్య ప్రచారం చేసిన తనకు బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకత్వంతో పాటు టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అండగా నిలిచి ప్రోత్సహించాలన్నారు. ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తల కృషి, ప్రజల ఆశీర్వాదంతో రికార్డ్ స్థాయి భారీ మెజార్టీతో తాను ఎన్నికల్లో గెలుపొందానన్నారు. ప్రతి పుట్టినరోజు ఒక వేడుకగా చేసుకునే కంటే తాము పుట్టి దేశానికి, సమాజానికి ఏమి చేశామనేదే చాలా ముఖ్యం అనేది




తన అభిప్రాయం అని శ్రీనివాస వర్మ అన్నారు. నరసాపురం పార్లమెంట్ ఏర్పడిన తర్వాత 1952 ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఏ అభ్యర్థికి రాని మెజార్టీతో ప్రజలు తనను గెలిపించారని వారి రుణం తీర్చుకోవడానికి ప్రతి నిత్యం చిత్తశుద్ధితో పనిచేయటమే తన ధ్యేయం అని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. 35 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉండి ప్రజల ఇబ్బందులు తెలిసిన వ్యక్తిగాపనిచేస్తానన్నారు. ఎన్డీఏ కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల ప్రయోజనాలు కాపాడేందుకు ముందుంటానని శ్రీనివాస వర్మ అన్నారు.

## వేగవరంలో తల్లిపాల వారోత్సవాలు

**జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త:** తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జంగారెడ్డిగూడెం ఐసిడి ఎస్ పిఓ వి.బ్యూలా తెలిపారు. మండలంలోని వేగవరంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మాతన్నగూడెం అంగన్వాడి కేంద్రం నందు తల్లులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం. పద్మజ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు విజయనిర్మల ,దేబోరా శ్యామల కుమారి, దేవి, వైద్య సిబ్బంది నవ్య, స్కూల్ టీచర్ పాల్గొన్నారు.



## మార్గదర్శక ఇనుగంటి సుధీర్ బాబు కుటుంబం

**జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త:** చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ ప్రేరణతో లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామానికి చెందిన ఇనుగంటి సుధీర్ బాబు కుటుంబం మార్గదర్శిగా నిలిచారు. బంగారు కుటుంబాలుగా బంటు సుధాకర్ బంటు రమేష్ రెండు కుటుంబాలను ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమక్షంలో దత్తత తీసుకున్నారు. ఇనుగంటి సుధీర్ బాబు వారి కుటుంబ సభ్యులు (మార్గదర్శిలు)నలుగురు మారో 8 బంగారు కుటుంబాలకు ఒక్కొక్కరు రెండు కుటుంబాల చొప్పున దత్తత తీసుకున్న మార్గదర్శకులుగా నిలిచారు. తొలుత రెండు కుటుంబాలు (బంటు సుధాకర్,రమేష్ బంగారు కుటుంబలు) వారికి ధర్మాజీగూడెంలో ఒక రెస్టారెంట్ ఏర్పాటు చేయించడం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తునట్లు మార్గదర్శకులు పేర్కొన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో



తొలిసారిగా మేము మార్గదర్శకులుగా పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామంటూ వీరు తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది శాసనసభ్యుల రోషన్ కుమార్ స్ఫూర్తి ప్రోత్సాహంతో తాము ఈ నిర్ణయం చేపట్టినట్లు సుధీర్ బాబు తెలిపారు.

## రోటరీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు

**జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త:** స్నేహితుల దినోత్సవం మరియు చరితా హాస్పటల్ అధినేత వందనపు ప్రేమ్ చంద్, ఊడా రాంగోపాల్ పుట్టినరోజు సందర్భంగా జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. రోటరీ ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు, సెక్రెటరీ సంధ్యా ప్రవల్లిక ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చార్టర్ మెంబర్స్ మల్లాది సీతారామరావు (ఎమ్మెస్సార్), చామర్తి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రోటరీ క్లబ్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## భార్యపై భర్త కత్తితో దాడి

**జీలుగుమిల్లి-ప్రభాతవార్త :** మద్యం సేవించి భార్యపై భర్త కత్తితో దాడి చేసిన సంఘటన మండలంలోని పి.రాజవరంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వాసం క్రాంతి కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన తెల్లం సింగరాజు తన భార్య లక్ష్మి ని ప్రతిరోజు మద్యం తాగి వచ్చి ప్రతిరోజు కొడుతున్నట్లు, ఈ క్రమంలో సోమవారం మద్యం తాగి వచ్చి తన భార్య లక్ష్మితో గొడవ పడి గొడవపడి పుల్లలు నరికే కత్తితో తలపై దాడి చేశాడు. దీంతో లక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన బాధితురాలు అక్క కొడుకు తాటి వంశీ లక్ష్మిని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా, లక్ష్మీ చికిత్స పొందుతుంది. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

## జిల్లాలో ఈనెల 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా క్యాంపైన్-2025

### - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు, ఆగస్టు, 04: ప్రభాతవార్త జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఆగస్టు 15వ తేదీ వరకు పెద్దఎత్తున చేపట్టి ప్రజల్లో స్వాతంత్ర్యఉద్యమంపట్ల అవగాహన, దేశభక్తిభావం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో హర్ ఘర్ తిరంగా క్యాంపైన్-2025 నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి దిశా, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీలు,రంగోలీ పోటీలు, దేశభక్తిని పెంపొందించే ఫొటో ఎగ్జిబిషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతికార్యాలయం, ఇంటిపై జాతీయజెండా ఎగురువేయుట వంటి తదితర కార్యక్రమాలు నిర్వహించవలసి వుంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లాలోని యువత, స్వచ్ఛంధ సంస్థలు, యువజన సంఘాలు, స్థానిక సంస్థలు, విద్యా సంస్థల విద్యార్థినీ, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనడంతోపాటు జాతీయజెండావద్ద దిగిన సెల్ఫీలను www.harghartiranga.com వెబ్ సైట్ నందు అప్ లోడ్ చేయాలన్నారు. వివిధ ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ద్వారా నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను సంబంధిత మెయిల్ ఐడి కి పంపాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలు విజయవంతంగా జరిగేందుకు జెడ్పి సిఇఓ, డిఆర్డిఏ పిడి, ఐసిడిఎస్ పిడి, సెట్ వెల్ సిఇఓ, డిఇఓ, ఆర్ఐఓ, తదితర అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో యం.శ్రీహరి,డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి,డిఇఓ ఎం.వెంకట లక్ష్మమ్మ,ఆర్ఐఓ యోహాన్, ఐసిడిఎస్ పిడి పి. శారద, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈ పి. సాల్మన్ రాజుతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వంద సార్లు కాశీ యాత్ర చేసిన కొలనువాడ

ఆత్తిలి- ఆగస్టు 4( ప్రభాత వార్త)( గణపవరం): 24 ఏళ్లలో వందసార్లు కాశీ యాత్ర చేసిన సందర్భంగా గణపవరం మండలం పిప్పర గ్రామానికి చెందిన కొలనవాడ సుబ్బరాజు నివాసం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు , మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు , మాజి మంత్రి ఇందుకూరి రామకృష్ణంరాజు పాల్గొని అభినందించారు. వందసార్లు కాశీ యాత్ర చేసిన దానికి గుర్తు గా పాల్గొన్న భక్తులకు కాశీ జలాలను సుబ్బరాజు అందజేశారు.



## ఎమ్మెల్యే చిర్రిపై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గు చేటు,

### ఆర్యవైశ్య వర్తక సంఘం,

జీలుగుమిల్లి, ఆగస్టు-04, ప్రభాతావార్త: పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుపై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అని, దీన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని జీలుగుమిల్లి ఆర్యవైశ్య వర్తక సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎమ్మెల్యే చిర్రి పై ఇటీవల కొన్ని ఛానళ్ళలో అవినీతికి పాల్పడ్డారని దుష్ప్రచారం చేయడంపై విలేకరుల సమస్య నిర్వహించి ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలరాజు చిన్న వాడైనా గొప్ప మనసు ఉన్నా వ్యక్తి అని అన్నారు. నియోజకవర్గంలో ఒకపక్క ప్రజా సమస్యలు పరిష్కరిస్తూనే, మరో ప్రక్క రహదారులు, డ్రైనేజీలు, సిసి రహదారులు నిర్మించి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. అభివృద్దే ధ్యేయంగా, ప్రజా సంక్షే మే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బాలరాజును అవినీతిపరుడని, కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని ఆరోపణలు చేయడం దురదృష్టకరము అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు, దుష్ప్రచారాలు చేసే నాయకులు, చానళ్ళు ఈ విధానాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే బాలరాజు నీతికి నిజాయితీకి మారుపేరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కక్కిరాల రాము, కక్కిరాల చక్రి, కక్కిరాల శ్రీను, అప్పారావు, కక్కిరాల సతీష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ప్రదర్శన

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జర్నలిస్టు డిమాండ్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సోమవారం ఏలూరులో ఏలూరు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ డి జబీర్, వై హరీష్ ఆధ్వర్యంలో జర్నలిస్టు సోదరులు ప్రదర్శనగా వెళ్ళి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కి సమస్యలతో కూడిన వినతి పత్రం ను ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె. సోమశేఖర్, సీనియర్ నాయకులు ఎస్ కె బాబ్జి, మిల్టన్ ప్రతాప్, జయరాం, సజ్జి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు జర్నలిస్టుల డిమాండ్స్ డే

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: ఈనెల 5వ తేదీ మంగళవారం జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పాటించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూ.జె) పిలుపునిచ్చింది. ఈ మేరకు ఏలూరు జిల్లాలోని జిల్లా కేంద్రం, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాలలో ఏపీయూడబ్ల్యూ.జె ఆధ్వర్యంలో జర్నలిస్టులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఏలూరు జిల్లా కమిటీ యూనియన్ సభ్యులకు విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టుల దేను విజయవంతం చేయాలని ఐజేయు జాతీయ కార్యదర్శి జీవీఎస్ఎన్ రాజు (జ్యోతి రాజు), యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కే పీ కే కిషోర్, టైమ్స్ కిషోర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రెసిడెంట్, సెక్రటేరిలు సంజయ్ కుమార్, శీరా శ్రీనివాస్ లు విజ్ఞప్తి చేశారు.

## గిరిజన మహిళల జీవనోపాధికి ఊతం



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: గిరిజన స్వయం సహాయక సంఘ మహిళలకు జీవనోపాధులు మెరుగుపర్చేందుకు త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహించదలచినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కొంతమంది గిరిజన మహిళలు వెదురు కర్రలతో తయారుచేసిన ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పరిశీలించారు. బుట్టాయిగూడెం మండలం పులిరామన్న గూడెం మరియు కోటరామచంద్రాపురం గ్రామాల నందు వున్న వెదురు కర్రలతో బొమ్మలు తయారు చేసే హస్త కళాకారులకు పులిరామన్న గూడెంలో శిక్షణ పారంభించదలచినట్లు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత గిరిజన మహిళలతో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడారు. వెదురు ఉత్పత్తులను తయారుచేసే గిరిజన మహిళలకు 45 రోజులపాటు శిక్షణ అందించి అవసరమైన రుణాలు అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరు తయారుచేసిన వస్తువులను ఆన్ లైన్ ద్వారా అమ్ముకునే విధంగా ఓఎన్ డిసి ఆన్ లైన్ మార్కెట్ సౌకర్యానికి అనుసంధానం చేయబడుతుంది. రాష్ట్రంలో జరిగే వివిధ ఎగ్జిబిషన్ లలో వీరి ఉత్పత్తులను విక్రయించుకునేలా ప్రోత్సహించడం జరుగుతుంది. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ ఫోన్ యాప్స్ పై అంగన్వాడీలు నిరసన

పెనుమంట్ర, ఆగస్టు -04, ప్రభాతవార్త: పెనుమంట్ర ఐసిడిఎస్ పరిధిలోని ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు వారికి ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ ఫోన్స్ యాప్స్ నిరసిస్తూ సుమారు వంద మంది స్థానిక కార్యాలయం ను ముట్టడించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి మండల సిఐటియు కార్యదర్శి కోడి శ్రీనివాస ప్రసాద్, అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యకర్తల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కానూరి తులసి, విజయలక్ష్మి నాయకత్వం వహించారు. మూడు మండలాలకు చెందిన సుమారు వంద మంది అంగన్వాడీ కార్యకర్తలు స్మార్ట్ ఫోన్స్ ని పెద్ద కవర్ల లో చుట్టి, ఐ సి డి ఎస్ కార్యాలయం లోని ఒక గదిలో ఉంచి,వెనుదిరిగారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రతినిధులు మాట్లాడుతూ కార్యక్రమం ఉంటుందని మూడు రోజులు క్రితం అధికారులకు వినతి పత్రం ఇచ్చినా ఇక్కడ అధికారులు లేకపోవడం దారుణమని అన్నారు.



## హాస్టల్ విద్యార్థులకు వైద్యపరీక్షలు



ఆత్తిలి - ఆగష్టు -4( ప్రభాత వార్త )(గణపవరం ): గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బాలుర ఎస్ సీ హాస్టల్ లో డాక్టర్ పి కిరణ్మయి ఆధ్వర్యంలో విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గృహములో 45 మంది పిల్లలు ఉండగా హాజరైన 37 మందికి మందులు ఇచ్చినట్లు వైద్యాధికారి డాక్టర్ పి. కీరణ్మయి తెలిపారు. వసతి గృహం గదులు, కిచెన్ చూసి సంతృప్తి చెందారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలని, ఉతికిన దుస్తులు ధరించాలని, ఎవరి టవల్స్ వారే వాడాలని, జ్వరము తలపోటు వస్తే వెంటనే వార్డెన్ కి తెలియపరచాలని అన్నారు. జె. విల్సన్ బాబు, ఎం ఎల్ హెచ్ పి నున్న పాప, ఐ. జయమ్మ, , ఎం ఎన్ వి లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీ నవోత్సవాలు



వేలేరుపాడు, ఆగష్టు 4,ప్రభాత వార్త : ఆగష్టు 1 నుండి జరుగుతున్న ఆదివాసీ నవోత్సవాలను ప్రతి గ్రామం లో జరుపుకోవాలని కోరుతూ సోమవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 4వ రోజు నవోత్సవాలను పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోడే సీతారామయ్య మాట్లాడుతూ ఆదివాసుల కోసం కల్పించబడ్డ చట్టాల కొరకు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు కల్పించబడిన చట్టాలు అమలు అయితేనే ఆదివాసులకు మనుగడ ఉంటుందని అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగష్టు 9 నుంచి ఐక్యరాజ్యసమితి గుర్తించిందని, ఆదివాసి చట్టాలు అమలు అయితేనే విధ్య ఉద్యోగ ఉపాధి రాజకీయ ఫలాలు పొందగలరని తద్వారా అభివృద్ధి చెందుతారని ఈ యొక్క ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన తెలియజేశారు. కావునా ప్రతి ఒక్కరూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగష్టు 9న వేలేరుపాడు లో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరుపున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ మండలం అధ్యక్షులు పొట్ల మోహన్ దొర, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కార్యదర్శి వుయికే ముత్యాల రావు, పీసా కమిటీ కార్యదర్శి కాక విజయ్,మాజీ సర్పంచ్ మడకం సుబ్బారావు, మహిళా నాయకురాలు మడకం సునీత, మడకం రజినీ, శారదా, గ్రామస్తులు పొడియం రాము,తోడం చంటి, మహిళలు చిన్న పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పై ఎమ్మెల్యే తో సమీక్షించిన జెడ్పి ఛైర్పర్సన్.



ఆత్తిలి - ఆగష్టు 4 ( ప్రభాత వార్త ):( తాడేపల్లిగూడెం ):ప్రభుత్వ చీఫ్ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కలిసి, తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతి, రానున్న వర్షాకాలానికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, రహదారి మౌలిక సదుపాయాలు, పాఠశాలలు, ఆరోగ్య సేవల అభివృద్ధిపై సమీక్షించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు.

## కీ.శే కాయల రత్నమాల కుటుంబాన్ని పరామర్శించిన మానవత సభ్యులు,



పెనుమంట్ర, ఆగస్టు-04, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన కీ. శే కాయల రత్నమాల (కాయల వెంకటరెడ్డి శ్రీమతి) ఆకస్మిక మృతి కి చింతిస్తూ సోమవారం మానవత ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు వారి ఇంటి కి వెళ్లి కుటుంబ సభ్యులు కు మనో ధైర్యం ప్రసాదించాలని కోరుతూ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రత్నమాల కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు శిరం విశ్వనాథం, చైర్మన్ కదలి సుబ్రహ్మణ్యం, చిర్ల సూర్య నారాయణ రెడ్డి, పడాల రామచంద్ర రెడ్డి, మానవతా సభ్యులు తదితరులు ఉన్నారు.



కేంద్ర భారీ పరిశ్రమలు & ఉక్కు శాఖ సహాయ మంత్రి, నరసాపురం పార్లమెంటు సభ్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. వారు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని ప్రార్థిస్తూ దుస్సాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ లికొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అభిమానులు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రభాతవార్త నరసాపురం


## అర్జీల పరిష్కార తీరు పారదర్శకత, నాణ్యతతో ఉండాలి

### - ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం ఆగష్టు 4 ప్రభాతవార్త : సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తో పాటు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ గ్రామ, వార్డు సచివాలయ అధికారి, వై.దొసిరెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 191 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

## ప్రారంభమైన ఆలయ పవిత్రోత్సవములు



ఆగిరిపల్లి ఆగష్టు 4 ప్రభాతవార్త : శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం పవిత్రోత్సవాలు సోమవారం సుప్రభాత సేవతో అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. ఉదయం శ్రీ శోభనాచల వ్యాగన లక్ష్మీనరసింహస్వామి వార్లకు పరివార దేవతలకు విశేషలంకరణ సాయంత్రం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం అజేశ్వరీపారాధన ఆచార్య అర్చక రిత్విక్ యజమాని దీక్ష దారుణం అంకురారోపణ తదితర కార్యక్రమంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషబాబు మాట్లాడుతూ సంవత్సర కాలంలో జరిపించు నిత్య నైమితిగా విశేష ఉత్సవాలలో జరుగు లోకములు దోషములు ఆలయ సందర్శనలు భక్తుల నుండి తెలిసి తెలియక సంక్రమించు ఆచార అనాచార దోషములు రాజరాష్ట్ర గ్రామ యజమాని ఆచార్య అర్చక పాచిక పరిచారిక సమస్త భక్తజనుల సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని లోకకళ్యాణార్థం పవిత్రోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ ఈవో సిహెచ్ సాయి పర్యవేక్షణలో జరిగేఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మానవతా సంస్థకు అంబులెన్స్ ఇచ్చిన దాతలకు సన్మానం



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: మానవతా జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జంగారెడ్డిగూడెం మానవతా స్వచ్ఛంద సంస్థకు అంబులెన్సు ను స్వర్గీయ తల్లాడి సత్తిపండు జ్ఞాపకార్థం ఇచ్చిన రవి శంకర్ నారాయణ,గీతా నారాయణ దంపతులకు సన్మానం జరిగింది. వీరి తరపున మానవతా జంగారెడ్డిగూడెం ప్రెసిడెంట్ అల్లూరి రామకృష్ణ మెమెంటో, శాలువాను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మానవతా వ్యవస్థాపకులు ఎన్.చంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షులు దేవినేని భాస్కరరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రథమ అధ్యక్షులు కరాటం రెడ్డి నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు. రీజియన్ చైర్మన్ దల్లి ఆంజనేయ రెడ్డి 650 మొక్కలను పంపిణీ చేశారు.

## కేంద్రమంత్రి పుట్టినరోజు వేడుకలు



అత్తిలి -ఆగస్టు 4 (ప్రభాత వార్తా) (తాడేపల్లిగూడెం ):రాష్ట్ర ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు బొలిశెట్టిశ్రీనివాస్ కార్యాలయం వద్ద కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు శ్రీనివాస్ తో పాటు తాడేపల్లిగూడెం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ మారగాని సత్యనారాయణ, తాడేపల్లిగూడెం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, అడబాల నారాయణమూర్తి, అడ్డగర్ల సురేష్, కసిరెడ్డి మధులత, చామన సురేష్, మద్దాల మణికుమార్, చేపల రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముద్దాల లక్ష్మీ ప్రసన్న సామినేని సత్యవతి, కామిశెట్టి శ్రీనివాస్, కాజులూరి మల్లేశ్వరరావు, దస్తగిరి, నీలపాల దినేష్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, మలపాక చిట్టి, బైనపాలెపు ముఖేష్, సందాక రమణ ఎర్రంశెట్టి శ్రీనివాస్ యర్ర శ్రీను, అత్తిలి బాబి, యజ్జాడ అనిల్ దారపురెడ్డి శ్రీనివాస్, కూటమి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు..

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కుక్కునూరు-ప్రభాత వార్త :గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా నాయకులు కొన్నె లక్ష్మయ్య, సీపీఐ కుక్కునూరు సహాయ కార్యదర్శి కూరాకుల. బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘం గ్రామ పంచాయితీ కార్మికుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఏళ్ల నుంచి పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని ఆయన ఆరోపించారు. వెట్టిచాకిరి చేయించుకుంటూ కార్మికుల బాగోగులను పట్టించుకోకుండా ప్రభుత్వం గాలికి వదిలేదిందని విమర్శించారు.పంచాయితీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి ట్రెజరీ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.కాగా నెల మొదటి వారంలోనే కార్మికుల వేతనాలు చెల్లించాలని స్పష్టం చేశారు. అలాగే అర్హులైన కార్మికులకు గుర్తింపు కార్డులు,ప్రతి ఏటా యూనిఫామ్ ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.రాజకీయ ఒత్తిళ్లతో కార్మికుల అక్రమ తొలిగింపుకు అడ్డుకట్ట వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు .అనంతరం కుక్కునూరు మండల కమిటీని ఏర్పాటు చేశారు.కన్వీనర్ గా నకిరికంటి సంతోష్,కమిటీ సభ్యులుగా కురాకుల ఆనందరావు,కుండా.శేషగిరి,అవులూరి. వెంగళ రావు,మాచర్ల శ్రీను, రాజేష్, కృష్ణార్జున్ రావు, గాడిద కృష్ణ, వేల్పుల తిరుపతమ్మలను ఎన్నుకోవడం జరిగింది.

## సెల్ ఫోన్స్ మాకొద్దు బాబోయ్

### అంగన్వాడి కార్యకర్తలు మరియు హెల్పర్స్ ధర్నా



మొగల్తూరు ఆగస్టు 4 (ప్రభాతవార్త) ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నందు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెల గం శెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు మరియు హెల్పర్స్ , సెల్ ఫోన్స్ మాకొద్దు బాబోయ్ అని ధర్నా నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజలకు హాని కలిగించే సెల్ ఫోన్స్ మాకు వద్దు బాబాయ్ అని, జూన్ నెలాఖరులో ఫైవ్ జీ సెల్ ఫోన్స్ ఇస్తామని డైరెక్టర్ చెప్పారని, మూడు నెలల కాలం అవుతున్న ఇప్పటివరకు ఫైవ్ జి సెల్ ఫోన్స్ ఇవ్వలేదని, లబ్ధిదారులకు ఈ కేవైసీ చేయాలంటే 2జి ఫోన్ సహకరించడం లేదని, 5%త్ర% ఫోన్ ఇస్తేనే ఈ రెండు యాప్ లో వర్క్ చేస్తాము, ఫోన్స్ నెట్ సహకరించడం లేదు, గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల తల్లులు, చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు, గ్రామాలలో దీనివలన గొడవలు జరుగుతున్నాయి, భర్తలు, భార్యలు, పేస్ యాప్ వేయడానికి, ఏ డబ్ల్యు సి కి వస్తే, టైం అవుతుందని, భార్యలపై గొడవ పెడుతున్నారు, ఓటిపి చెప్పమంటే తిడుతున్నారు, అ అంగన్వాడి కార్యకర్తలు మరియు హెల్పర్స్ యూనియన్ వార ఆవేదన చెందుతున్నారు, ఈ కార్యక్రమంలో ఎం గంగాభవాని, రాజేశ్వరి, ఎస్ సూరమ్మ, జె, శ్రీ లక్ష్మి ఎం గంగాభవాని, డివి సత్యవతి, వై పార్వతి, టీవీ వరలక్ష్మి తదితరులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయం నందు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం



మొగల్తూరు ఆగస్టు 4 (ప్రభాతవార్త) ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ, బి ఊర్మిళ ఆదేశాల మేరకు, సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా, ఐసిడిఎస్, సూపర్వైజర్ పి విజయ్ కుమార్, మరియు కే శ్రీదేవి, అక్కడ ఉన్న లబ్ధిదారులకు, డిపార్ట్మెంట్ వారికి తల్లులకు తల్లిపాల లో ఉన్న పోషక విలువల గురించి, అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంఆర్ఓ, కె రాజ్ కిషోర్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, ఎంఈఓ మరియు ఇతర అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు అనంతరం తల్లిపాల వారోత్సవం పోస్టర్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు

భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన చిత్ర దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

## విజయానికి బలమైన భావోద్వేగాలే కారణం



దర్శకుడు గౌతమ్

**కింగ్‌డమ్ విడుదలకు ముందు, విడుదల తరువాత ఎలా ఉన్నారు?**

– విడుదలకు ముందు చివరి నిమిషం వరకు కూడా తుది మెరుగులు దిద్దడానికి ప్రయత్నిస్తుంటాం. దాని వల్ల నిద్ర కూడా సరిగా ఉండదు. విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూశాక ప్రశాంతంగా నిద్రపోయాను.

**కింగ్‌డమ్ అనే టైటిల్ పెట్టడానికి కారణం?**

– ఏ సినిమాకైనా కథ రాసేటప్పుడు మొదట ఒక టైటిల్ అనుకుంటాం. అలాగే, కింగ్‌డమ్ కథ రాసే సమయంలో కూడా కొన్ని టైటిల్స్ అనుకున్నాం. 'యుద్ధకాండ' అనే టైటిల్ ను పరిశీలించాం కానీ, చివరికి 'కింగ్‌డమ్'ని ఖరారు చేశాం.

**ఈ కథ రాసుకున్నప్పుడే విజయ్‌తో చేయాలి అనుకున్నారా?**

–ఈ కథ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. షూటింగ్ విషయంలో స్పష్టత వచ్చిందో. .అప్పుడు సత్యదేవ్‌ని కలవడం జరిగింది. ఆయన కూడా కథ విని, సినిమా చేయడానికి వెంటనే అంగీకరించారు.

**కింగ్‌డమ్ రెండో భాగం ఎప్పుడు మొదలవుతుంది?**

–రెండో భాగానికి సంబంధించిన మూల కథ ఉంది. త్వరలోప్రారంభిస్తాం

**దర్శకుడిగా ఈ ఎనిమిదేళ్ల ప్రయాణం ఎలా ఉంది?**

–ఇంకొన్ని ఎక్కువ సినిమాలు చేసి ఉండాల్సింది అనిపించింది. అలాగే ఒక్కోసారి స్క్రిప్ట్ కోసం ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తుంది. నా తదుపరి సినిమాలను వేగంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాను.

# కూలీ విజయం సాధించాలని కోరుకుంటున్నా

సూపర్ స్టార్



రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ కూలీన. 'కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమీర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతిహాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రీరిలీజ్ ఈవెంట్ కి కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నిన్నేపెళ్లాడతా చేసిన తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే.. రజనీ సర్ చెప్పినట్లు ఎప్పుడూ మంచి వాళ్లగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా వైజాగ్‌లో మా ఫస్ట్ షూట్ జరిగింది. ఇందులో బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్ యూ. ఇది నాకు చాలా పాజిటివ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చిన సినిమా. చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. సినిమా చేస్తూ ఒక బెటర్ యాక్టర్ గా ఫీల్ అయ్యాను. ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ, తెలుగు సినిమా ప్రేక్షకులకు. నమస్కారం నేను ఇండస్ట్రీకి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన కూలీఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. కూలీ నా డైమండ్ జూబ్లీ పిక్చర్. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా.ఆయన చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్స్. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు అమీర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. సౌత్ ఫిలిమ్స్ ఆయన ఫస్ట్ టైం యాక్ట్ చేస్తున్నారు. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు.

సైమన్‌గా నా నాగార్జున అదరగొట్టేశారు. అనిరుధ్ రవిచంద్రన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు.




## స్పెషల్ సాంగ్ పై బోయపాటి ఫోకస్ !

నటసింహం బాలయ్య – బోయపాటి శ్రీను కాంబినేషన్లో వచ్చిన అఖండ చిత్రం అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో, 'అఖండ 2 – తాండవం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఐతే, తాజాగా ఈ సినిమా గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సాంగ్ కోసం ఓ స్టార్ హీరోయిన్ని ఎంపిక చేయాలని బోయపాటి ప్లాన్ చేస్తున్నాడట. కమర్షియల్ ఎలిమెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని బోయపాటి ఈ సాంగ్ పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.కాగా ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో సెన్సేషన్ క్రియేట్ చేసేందుకుసిద్ధమవుతున్నాడు. అందాల భామ సంయుక్త మీనన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో నటిస్తున్నాడు.



శ్రీలీల

## "రాజా సాబ్" హీరోయిన్ మాళవిక మోహనన్ బర్త్ డే పోస్టర్ రిలీజ్..



బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్"తో టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మూవీ టీమ్ బర్త్ డే విశెస్‌తో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో చీరకట్టులో ట్రెడిషనల్‌గా కనిపించి ఆకట్టుకుంటోంది మాళవిక. కొద్ది రోజుల క్రితం రిలీజ్ చేసిన "రాజా సాబ్" టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్‌ను మెస్మరైజ్ చేసింది. ఈ మూవీలో మాళవిక నటన, అందం ప్రత్యేక ఆకర్షణ కానుంది. 'రాజా సాబ్' లాంటి క్రేజీ మూవీతో తెలుగు ఆడియెన్స్‌కు పరిచయం కావడం ఎంతో ప్రత్యేకంగా భావిస్తోంది మాళవిక మోహనన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "రాజా సాబ్" సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

## 'బాలుగాడి లవ్ స్టోరీ' ఆగస్టు 8న విడుదల



ఆకుల అఖిల్, దర్శిక మీనన్, చిత్రం శ్రీను, గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'బాలుగాడి లవ్ స్టోరీ'. శ్రీ ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల మంజుల నిర్మిస్తున్న చిత్రానికి యల్. శ్రీనివాస్ తేజ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 8న విడుదల కాబోతోంది. ఈ సినిమాను 'సిల్వర్ స్క్రీన్' గణేష్ భారీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది, ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులతో పాటు జర్నలిస్ట్ ప్రభు, కిషోర్ దాస్, వినోద్ చౌదరి, శబరి నిర్మాత మహేంద్రనాథ్ హీరోయిన్ మేఘన, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ మానిక్, డైరెక్టర్ తల్లాడ సాయి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. .దర్శకుడు ఎల్.శ్రీనివాస్ తేజ్ మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని నేను ఇండస్ట్రీకి వచ్చాను. ఆయన స్పూర్తి తోనే సినిమాను డైరెక్ట్ చేశాను, ఈ సినిమాలో కామెడీ, లవ్, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. అందరూ నటీనటులు చాలా అనుభవం కలిగిన వారిలాగా బాగా చేశారు. హీరో ఆకుల అఖిల్ మాట్లాడుతూ,మేము అందరూ వెయిట్ చేస్తున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా ఆగస్ట్ 8న థియేటర్స్‌లో రాబోతోంది, ప్రేక్షకులు మా సినిమాకు కనెక్ట్ అవుతారని నమ్మకం ఉంది, డైరెక్టర్ ఎల్.శ్రీనివాస్ తేజ్ సినిమాను రియల్ ఇన్సిడెన్స్‌తో బాగా తీశారు, మా అందరికి మీ సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు.

హీరోయిన్ దర్శిక మీనన్ మాట్లాడుతూ,నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలు ఆకుల భాస్కర్‌కి ఆకుల మంజులకి దర్శకులు ఎల్.శ్రీనివాస్ తేజ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.నమ్ముతున్నాను, సాంగ్స్ అందరికి నచ్చుతుందని భావిస్తున్నాను అన్నారు.ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను, జబర్దస్త్ గడ్డం నవీన్, జబర్దస్త్ చిట్టిబాబు, రేవతి, లక్ష్మీ, రాఘవరావు, మహేష్, సూరజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ శ్రీ ఆకుల భాస్కర్, బ్యానర్ భామ క్రియేషన్స్, రైటర్, డైరెక్టర్ యల్. శ్రీనివాస్ తేజ్, నిర్మాత ఆకుల మంజుల, డి.ఓ.పి రవి కుమార్ నీర్ల,లుగా వ్యవహరిస్తున్నారు.

## శ్రీ చిదంబరం గ్లింప్స్ విడుదల

చిత్రం మేకర్స్ నుండి రాబోతున్న మరో డిఫరెంట్ న్యూఏజ్ కాన్సెప్ట్ చిత్రం 'శ్రీ చిదంబరం' టైటిల్ గ్లింప్స్ విడుదల వీ కిరణ్ అబ్బవరం హీరోగా రూపొందిన 'క' చిత్రం ఎంతటి సన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రంగా నిలిచిందో అందరికి తెలిసిందే. ఇప్పుడు 'క' చిత్రాన్ని నిర్మించిన మేకర్స్ మరో డిఫరెంట్ అండ్ న్యూ ఏజ్ కాన్సెప్ట్ ఫిల్మ్‌తో రాబోతున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై శ్రీమతి చింతా వరలక్ష్మీ సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి వినయ్ రత్నం దర్శకుడు. వంశి తుమ్మల, సంధ్య వశిష్ట హీరో, హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను సోమవారం కథానాయకుడు కార్తికేయ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, యంగ్‌స్టర్స్ అంతా కలిసి చేసిన ఫ్రెష్ ఫీల్ వున్న చిత్రమిది. మెల్లకన్ను ఉన్న యువకుడు ఇన్‌సెక్యూర్‌తో కళ్ళద్దాలు పెట్టుకుని లైఫ్‌ని మేనేజ్ చేస్తుంటాడు. అలాంటి అబ్బాయి లవ్‌లో పడితే ఏం జరుగుతుంది అనే ఓ ఫన్ డ్రామా చుట్టు జరిగే కథ ఇది. బ్యూటిఫుల్ విలేజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం ఎంతో సహజంగా ఉంటుంది. చిత్రంలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు పూర్తి సంతృప్తినిచ్చే చిత్రమిది అన్నారు. వంశీ తుమ్మల, సంధ్య వశిష్ట, కల్పలత గార్లపాటి, తులసి, కిట్టయ్య, గోపీనాథ్ (గోపీ హ్యాపీ), శివకుమార్ మట్ట, అరుణ్‌కుమార్, శంకర్, నాయుడు ఫణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కూడా పుల్ల,సౌండ్ మిక్సింగ్,విష్ణు సుజాతన్ కోరైటర్ రామ్‌చరణ్, సత్తిరాజు .




రచన,దర్శకత్వం : వినయ్ రత్నం,నిర్మాత :చింతా వినీషా రెడ్డి,చింతా గోపాలకృష్ణ రెడ్డి ,
సహనిర్మాత : చింతా రాజశేఖర్ రెడ్డి
,సినిమాటోగ్రాఫర్ : అక్షయ్‌రామ్, పొడిశెట్టి:
ఎడిటర్: అన్వర్ అలీ,
సంగీతం,చందు రవి,
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : షేక్ రజాక్, టి.కార్తీక్ రెడ్డిసింక్ సౌండ్ డిజైన్
.వి.స్వప్నిక్ రావ్
ఆర్ట్ డైరెక్టర్
,విష్ణువర్ధన్

## నేచురల్ థ్రిల్లర్ జటాధర ఫస్ట్‌లుక్

సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్,, 'జటాధర' థండరస్ ఫస్ట్ లుక్ రిలీజ్సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా లీడ్ రోల్స్‌లో జీ స్టూడియోస్ , ప్రెర్నా అరోరా ఎస్ కే గీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ పై నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర' ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. భారతీయ పురాణాల్ని అద్భుతమైన గ్రాఫిక్స్‌తో బ్లెండ్ చేస్తూ, విజువల్ వండర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పోస్టర్ అద్భుతంగా వుంది. మానవాళి దైవత్వం, శాపం శక్తి మధ్య సంగ్రామానికి చిహ్నంగా నిలిచింది. మెరుపుల మధ్య ఆకాశాన్ని చీల్చుకుంటూ త్రిశూలం దూసుకెళ్తుంటే, సుధీర్ బాబు యుద్ధానికి సిద్ధమవుతాడు. అతని వెనుక ఉగ్ర శివుడి రూపం కనిపిస్తుంది. ఈ ఫస్ట్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది.టీజర్ ఆగస్ట్ 8, 2025న వస్తోంది.ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తున్నారు. వరల్డ్ క్లాస్ గ్రాఫిక్స్, ఏఐఎన్‌హాన్స్‌డ్ స్టోరీటెల్లింగ్, గొప్ప స్క్రీన్‌ప్లే తో సిమిమా విజువల్ గ్రాండియర్ గా వుండబోతుంది. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో మ్యూజిక్ లో రూపొందుతోంది. సినిమా ఏడాదిలోనే పాన్ ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది.జీ స్టూడియోస్ ఇప్పటికే ఎన్నో విభిన్న కథలతో ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టు ను జీ స్టూడియోస్ సీబీవో ఉమేష్ కుమార్ బన్సల్ ఆయన విజన్, స్పెషల్ కాన్సెప్ట్‌ల మీద ఆసక్తి, ఈ సినిమాని ప్రత్యేకంగా నిలిపేలా చేస్తోంది.

ప్రెర్నా అరోరాకి ఇది జీ స్టూడియోస్‌తో రెండవ భారీ ప్రాజెక్ట్. ఇంతకుముందు "రుస్తమ్"తో పని చేశారు. 'టాయిలెట్: ఎక్ ప్రేమ్ కథ', "ప్యాడ్‌మ్యాన్", "పరి", "బట్టి గుల్ మీటర్ చాలు" వంటి అవార్డు విన్నింగ్ సినిమాలను నిర్మించారు.జటాధర సినిమాను ఉమేష్ కుమార్ బన్సల, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రెర్నా అరోరా, శిల్పా సింగాల్, నిఖిల్ నందా కలిసి నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా అక్షయ్ కేజ్రీవాల్, కుసుమ్ అరోరా ఉండగా, దివ్య విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్. జటాధర ప్రేక్షకులు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది



## ఎస్ఎల్‌వి ఫిల్మ్10 పూజా కార్యక్రమంలో నాని




ఎస్ఎల్‌వి సినిమాస్ పాన్ ఇండియా ఫిల్మ్ 10 పూజాకార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టిన నేచురల్ స్టార్ నాని రెగ్యులర్ షూటింగ్ ఈరోజు ప్రారంభంవెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ అద్భుతమైన స్క్రిప్ట్ సెలెక్షన్స్ తో ఎప్పుడూ యూనిక్ కథలు, చాలెంజింగ్ రోల్స్ తో అలరిస్తున్నారు. తన 41వ చిత్రం డిక్యూ 41 కోసం దుల్కర్, నూతన దర్శకుడు రవి నేలకుదిటితో చేతులు కలిపారు. లవ్ స్టోరీ తో పాటు అద్భుతమైన హ్యూమన్ డ్రామా గా రూపొందనున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తారు. ఇది నిర్మాణ సంస్థ 10వ వెంచర్. ఎస్ఎల్‌వి10 మైల్ స్టోన్ గా నిలుస్తుంది. ఈ రోజు హైదరాబాద్లో ప్రాజెక్ట్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ముహూర్తపు షాట్‌కు నేచురల్ స్టార్ నాని క్లాప్ కొట్టారు. దర్శకుడు బుచ్చి బాబు సానా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, గుణ్ణం సందీప్, నాని, రమ్య గుణ్ణం స్క్రిప్ట్‌ను టీంకు అందజేశారు. ఫస్ట్ షాట్‌ను రవి నెలకుడిటి స్వయంగా దర్శకత్వం వహించారు.దసరా, ది ప్యారడైజ్ చిత్రాల దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈరోజుప్రారంభంఅవుతుంది.మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దుల్కర్ సల్మాన్ లాంటి హీరోని ఒప్పించడం మామూలు విషయం కాదు. దర్శకుడు రవి నెలకుడిటి ఒక అద్భుతమైన కథ, కాన్సెప్ట్ తో దుల్కర్ ని ఇంప్రెస్ చేశారు.

హై ప్రొడక్షన్ అండ్ టెక్నికల్ వాల్యూస్ తోమలయాళం, హిందీ, కన్నడ, తమిళ భాషలలో పాన్ ఇండియా విడుదల కానుంది.

## రాజమౌళి,మహేష్‌పై క్రేజీ అప్ డేట్

రాజమౌళి

–మహేష్‌సినిమా పై క్రేజీ అప్ డేట్ దర్శకధీరుడు రాజమౌళి – మహేష్ బాబు సినిమాను హాలీవుడ్‌స్థాయిలో నిర్మించబోతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. ఐతే, ఇప్పుడు ఈ సినిమా పై మరో క్రేజీ గాసిప్ వినిపిస్తోంది. అయితే, ఈ సినిమా ఇంటర్వెల్ సీక్వెన్స్ మొత్తం ఓ లోయలో జరుగుతుందని.. ముఖ్యంగా ఫారెస్ట్‌విజువల్స్ అద్భుతంగా ఉంటాయని తెలుస్తోంది. లోయ లోపల చేసే ఛేజింగ్ యాక్షన్ సీక్వెన్స్ ఓ రేంజ్ లో ఉంటుందట. అన్నట్టు ఈ సినిమాలో మహేష్ చేస్తున్న రోల్ లో చాలా వేరియేషన్స్ ఉంటాయట. కాగా ఆ మధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ..నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్ కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ సినిమా స్క్రిప్ట్ ను రాశాను అంటూ చెప్పుకొచ్చారు.



# వర్షాకాలం వంటింట్లో !



ఈ సీజన్‌లో నిత్యావసర వస్తువులు, కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు, మిగిలిన ఆహార పదార్థాలను సరైన పద్ధతిలో నిల్వ చేయాల్సి ఉంటుంది. లేదంటే త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంది.

అత్యవసరానికి ఉపయోగపడేలా కట్ చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచే క్యారెట్, బీన్స్, అలాగే ఒలిచిన బఠాణీ, మొక్కజొన్న గింజలను పొడి డబ్బాల్లో నింపాలి. తడి లేదా చెమ్మను పీల్చే సిలికకా జెల్ ప్యాకెట్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని ఈ డబ్బాల్లో ఉంచితే చాలు. కట్ చేసిన కూరగాయల నుంచి వచ్చే తేమను ఈ ప్యాకెట్స్ పీల్చు కోవడంతో పాడవకుండా ఉంటాయి.

అలాగే కూరగాయలను ముందుగా తడి లేకుండా పొడి వస్త్రంతో తుడిచి గాలికి ఆరనివ్వాలి. ఆ తర్వాత పొడిగా ఉండే ప్లాస్టిక్ కవర్‌లో నింపి లోపల కాస్తంత చోటు ఉండేలా వదులు చేసి అందులో టిష్యూ ఉంచాలి. కవర్‌ను గాలి చొరబడకుండా ముండి వేయాలి. వీటని ఫ్రిజ్‌లో ఉంచితే చాలు. కాయగూరల నుంచి వచ్చే తేమను టిష్యూ పీల్చుకుంటుంది. దీంతో వారం రోజులపాటు కవర్లలో ఉన్నవి తాజాగా ఉంటాయి. అలాగే ఆకుకూరలను పేపర్‌టవల్‌లో చుట్టి, ఆ తర్వాత పొడి ప్లాస్టిక్ కవర్లలో ఉంచి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే చాలు. వారం రోజులైనా పాడవకుండా ఉంటాయి. అంతేకాదు, ఓ డబ్బాలో అడుగున టిష్యూ పరిచి కరివేపాకు లేదా కొత్తిమీర నిపాలి. తిరిగి పైన మరో పేపర్‌టవల్ కప్పి డబ్బా మూత పెట్టాలి. భద్రపరిస్తే రెండు వారలకు పైగా తాజాగా ఉంటాయి.

**ఆహార పదార్థాలు..** అన్నం మిగిలిన కూరలు తదితర ఆహార పదార్థాలనుఫ్రిజ్‌లో భద్రపరచాలనుకుంటే ముందుగా చల్లార్చి ఆ తర్వాతే నిల్వ ఉంచాలి. అలా కాకుండా వేడివేడి పదార్థాలను ఉంచితే వాటి నుంచి వచ్చిన ఆవిరి అందులోనే ఉండి ఆహారాన్ని పాడయ్యేలా చేస్తుంది. అలాగే ఫ్రై చేసిన ఆహారపదార్థాలు ఈ సీజన్‌లో త్వరగా మెత్తబడతాయి. అలా కాకుండా ఉండాలంటే అడుగున పేపర్‌టవల్ పీల్చుకొని ఆహారపదార్థాన్ని మెత్తబడనివ్వకుండా, క్రిస్పీగా ఉంచుతుంది. అలాగే పప్పుదినుసులు నింపే డబ్బాల్లో ఒక ఎడుమిర్చి లేదా బిరియానీ ఆకు వేసి మూత పెడితే మంచిది. వాతావరణంలోని తేమకు పురుగుపట్టదు. వంటింటి దిమ్మ, కబోర్డుల వద్ద పరిశుభ్రత పాటించాలి. కడిగిన గిన్నెలను అరనిచ్చి పొడి వస్త్రంతో తుడిచిన తర్వాతే అలమరలలో సర్దుకోవాలి. లేదంటే ఆ చెమ్మకు బొద్దింకలు లేదా చిన్నచిన్న పురుగులు చేరతాయి. వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పనిసరి. అప్పుడే వంటగది పొడిగా పొడిగా ఉండి, బ్యాక్టీరియాలకు నివాసం కానివ్వదు. □

# ఐదు గిన్నిస్ రికార్డులు ఆమె సొంతం



తమకు ఆసక్తి ఉన్న రంగంలో రాణించడమే కాదు.. అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకోవాలని ఆరాటపడుతున్నారు. ఈతరం అమ్మాయిలు. చండీగఢ్ టీన్ జాన్వీ జిందాల్ కూడా ఇదే కోవకు చెందుతుంది. ఫ్రీస్టైల్ స్కేటింగ్‌లో అద్భుతాలు సృష్టిస్తున్న ఆమె.. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా ఐదు గిన్నిస్ రికార్డులు తన పేరిట లిఖించుకుంది. ఈ క్రీడలో భాగంగా ఐదు విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన చేసి ఈ ఘనత సాధించిన ఆమె.. వీటికి సంబంధించిన రికార్డులను ఇటీవలే అందుకుంది. దీంతో ఆమె సాధించిన విజయాల గురించి ప్రపంచవ్యాప్తంగా తెలిసింది.

ఇలా ఐదు గిన్నిస్ రికార్డులు అందుకున్న అతిపిన్న భారతీయ అమ్మాయిగా చరిత్ర లిఖించిన జాన్వీ అడ్వెంచర్ జర్నీ గురించి తెలుసుకుందాం..! అందరిలా రొటీన్ లైఫ్‌స్టైల్ అలవాటు పడి పోకుండా.. సాహసాలు చేయడానికి ఇష్టపడుతుంటారు కొందరు. జాన్వీ కూడా ఇలాంటి అడ్వెంచర్ లవరే! స్కూల్లో అటు చదువుతో పాటు.. ఇటు సాహస క్రీడల పైనా మక్కువ చూపేది. ఈ ఇష్టంతోనే నదిలో ర్యాఫ్టింగ్, కొండలెక్కడం.. వంటి యాక్టివిటీల్లో తరచూ పాల్గొనేది. మరోవైపు స్కేటింగ్ పైనా ఇష్టం పెంచుకున్న జాన్వీ.. ఎనిమిదేళ్ల వయసులోనే కాళ్లకు రోలర్ స్కేట్స్ కట్టుకొని సాధన చేయడం ప్రారంభించింది.

**నాన్నే కోచ్!** తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆసక్తి ఉన్న అంశాల్లో ప్రోత్సహిస్తే వాళ్ళు అద్భుతాలు సృష్టించారు. తన పేరెంట్స్ కూడా తనను స్కేటింగ్‌లో ఇలాగే ప్రోత్సహించారని చెబుతోంది జాన్వీ. 'అప్పుడు నాకు ఎనిమిదేళ్లు. స్కేటింగ్‌పై ఇష్టంతో నాకు రోలర్ స్కేట్స్ కొనివ్వమని మా నాన్నను అడిగా. వెంటనే కొనిచ్చాడు. అంతేకాదు.. నేను యూట్యూబ్ వీడియోలు చూస్తూ సొంతంగా ఈ క్రీడల్లో మెలకువలు నేర్చుకోవడం చూసి తనే నాకు కోచ్‌గా మారాడు. ఈ వీడియోల ద్వారానే రోలర్ ఫ్రీస్టైల్ స్కేటింగ్, ఇన్‌లైన్ ఫ్రీస్టైల్ స్కేటింగ్‌లలో నాకు శిక్షణ ఇచ్చాడు. మొదట్లో వీటిని సాధన చేసే రోజుకి కనీసం 50 సార్లైనా కింద పడేదాన్ని. అయినా ప్రాక్టీస్ ఆపలేదు. కాళ్లకు రోలర్ స్కేట్స్ కట్టుకొని ముందుగా నా శరీరాన్ని బ్యాలన్స్ చేసుకోవడంపై దృష్టి పెట్టా. ఆపై స్కేటింగ్ చేస్తూ వివిధ విన్యాసాలు చేయడం నేర్చుకున్నా.. అంటోంది యువ స్కేటర్,

**పతకాల పంట పండించి...!** ఫ్రీస్టైల్ స్కేటింగ్ (స్కేటింగ్ చేస్తూ ఎగిరి దూకడం, గుండ్రంగా తిరగడం, నృత్యం చేయడం.. ఇతర విన్యాసాలు), ఇన్‌లైన్ స్కేటింగ్ (వరుసగా నాలుగు రోలర్స్ ఉండే ఇన్‌లైన్ స్కేట్స్ ధరించి స్కేటింగ్). వంటి క్రీడాంశాల్లో పూర్తి పట్టు సాధించిన జాన్వీ. 2019లో తొలిసారి జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. విశాఖపట్నంలో జరిగిన 'జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్'లో తొలి పతకం గెలుచుకున్న ఆమె.. ఆపై పలు నేషనల్ కాంపిటీషన్స్‌లో పసిడి, కాంస్య పతకాలు సొంతం చేసుకుంది. బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఇన్‌లైన్ ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో కాంస్య పతకంతో సత్తా చాటింది యువ స్కేటర్. 'స్కేటింగ్‌లో పతకాలు గెలిచే కొద్దీ నాలో ఆత్మవిశ్వాసం పెరుగు తుంది. ఇందులోనే సరికొత్త విన్యాసాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. అయితే ఇదంత సులభం కాదు. ఆయా విన్యాసాల్ని బట్టి శరీరాన్ని బ్యాలెన్స్ చేయాలి. ఈ ఆలోచనతో నే ఇటు స్కేటింగ్ సాధన చేస్తూనే .. అటు శారీరక దృఢత్వం కోసం యోగా, వ్యాయామాలు చేసేదాన్ని. స్కేటింగ్‌తో పాటు



వివిధ రకాల విన్యాసాలు చేస్తుంటే మనసుకు ఎంతో సంతృప్తిగా అనిపిస్తుంటుంది. అని చెబుతోంది జాన్వీ.

**ఒక ఈవెంట్ .. ఐదు గిన్నిస్‌లు !**

అయితే తన స్కేటింగ్ నైపుణ్యాలతో ఇటు పతకాలు సాధి స్తూనే.. మళ్లీ గిన్నిస్ రికార్డు సాధించాలన్న లక్ష్యాన్ని పెట్టు కుంది జాన్వీ. ఈ విధంగానే గిన్నిస్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో సత్తా చాటింది అడ్వెంచరస్ గర్ల్. ఒకటి కాదు, రెండు కాదు.. ఐదు స్కేటింగ్ విన్యాసాల్ని అలవోకగా ప్రదర్శించి.. ఐదు గిన్నిస్ రికార్డుల్ని తన పేరుతో లిఖించుకుంది. జాన్వీ ఇన్‌లైన్ స్కేట్స్ ధరించి 30 సెకన్లలో 27 భ్రమణాలు తిరిగింది. తద్వారా తక్కువ సమయంలో ఎక్కువ భ్రమణాలు చేసిన రికార్డును సొంతం చేసుకుంది. నిర్ణీత దూరాల్లో వరుసగా అమర్చిన 20 కోన్స్ మధ్య జిగ్‌జాగ్‌గా స్కేటింగ్ చేసింది. ఫ్రీస్టైల్ స్లాలోమ్'గా పిలిచే ఈ అరుదైన ఫీట్‌ను కేవలం 8.85 సెకన్లలోనే పూర్తిచేసి.. అత్యంత వేగంగా పూర్తి చేసిన రికార్డును అందుకుంది. ఇన్‌లైన్ స్కేట్స్ ధరించి 30 సెకన్లలో 27 భ్రమణాలు తిరిగింది. తద్వారా తకునకవ సమయంలో ఎక్కువ భ్రమణాలు చేసిన రికార్డును సొంతం చేసుకుంది. నిర్ణీత దూరాల్లో వరుసగా అమర్చిన 20 కోన్స్ మధ్య జిగ్‌జాగ్‌గా స్కేటింగ్ చేసింది. ఫ్రీస్టైల్ స్లాలోమ్'గా పిలిచే ఈ అరుదైన ఫీట్‌ను కేవం 8.85 సెకన్లలోనే పూర్తిచేసి.. అత్యంత వేగంగా పూర్తిచేసిన రికార్డును అందుకుంది. ఇన్‌లైన్ స్కేట్స్ ధరించి ఒక కాలిపై నిల్చొని.. 30సెకన్లలో 42 భ్రమణాలు తిరిగింది జాన్వీ. తద్వారా ఈ భంగిమలో తక్కువ సమయంలోనే ఎక్కువ భ్రమణాలు పూర్తిచేసిన రికార్డును సొంతం చేసుకుంది. ఆపై ఇదే భంగిమలో ఒక నిమిషంలో 72 భ్రమనాలు తిరిగి.. మరో రికార్డును నెలకొల్పింది జాన్వీ. ఒంటి కాలిపై ల్చొని ఆగకుండా 22 భ్రమణాలు తిరిగింది జాన్వీ. దీంతో ఇలా వరుసగా ఎక్కువ స్కెటింగ్ భ్రమణాలు చేసిన రికార్డునూ తన పేరిట లికించుకుంది. □

# తేనెతో ఆ మచ్చలు దూరం



తేనె వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్న విషయం తెలిసిందే. ఆరోగ్యానికే కాదు.. సౌందర్య పరిరక్షణలోనూ తేనె ఎంతగానో ఉపయోగపడుతుంది. మరి అదెలాగో తెలుసుకోవాలనుకుంటున్నారా?

◆ కాలి గాయాల పైన తేనెను పూయడం నల్లమచ్చలు పడవు. ◆. మొటిమల మీద తేనెను రాయడం వల్ల అతి త్వరగా తగ్గుతాయి. ◆. తేనె రాయడం వల్ల మొటిమల మచ్చలు చర్మపు రంగులో కలిసిపోతాయి. ◆. తేనె చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుంది. అంటే చక్కటి మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుందన్న మాట. ◆. మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం నల్లగా మారిందా..? తేనెను పూయడం వల్ల ఈ నలుపు తగ్గి మృదువుగా మారుతుంది. పరగడుపున తేనె, నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల త్వరగా సన్నబడే అవకాశాలు ఎక్కువ. ◆ రోజూ తేనెను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరిగి చర్మం కాంతులీనుతుంది.



ఇవి కూడా...

- తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.
- . తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తల స్నానం చేయడం వల్ల జుట్టు పట్టులా మెరుస్తుంది.
- . తలస్నానం చేసేముందు తేనె, పాలు కలిపి తలకు పట్టిస్తే జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా తయారువుతుంది.
- . టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, సలాడ్స్‌లో చక్కెరకు బుదులుగా తేనెను వాడొచ్చు. దీనివల్ల బరువు తగ్గే అవకాశా లుంటాయి.

□

# సాధనం చిన్నది.. సాయం పెద్దది

ఘాటైన పరిమళాలు వెదజల్లే వెల్లుల్లిని అనేక వంటల్లో ఉపయోగిస్తాం. వీటిని వంటకు అనుకూలంగా మెదిపేందుకు వీలుగా ఉండే పరికరం మాన్యువల్ గార్లిక్ గైండర్ అతి తక్కువ బరువుతో, ఆకర్షణీయంగా కనిపించే ఈ సాధనానికి కరెంట్‌తో పనిలేదు.



దీంతో వెల్లుల్లి మాత్రమే కాదు పండ్లు, అల్లం, ఉల్లి, టొమాటోలు-ఇలా అన్నిటికీ ఉపయోగించ వచ్చు. ఈ చిన్న సాధనం వంటలో ఎంతో సాయం చేస్తుంది. సిలికాన్ బేస్ వల్ల స్థిరంగా ఉంటుంది. ఎక్కువకాలం

# రక్తహీనత లేకుండా..



వర్షం సాక్షిగా వీలైనప్పుడల్లా వేడివేడి మొక్కజొన్న పొత్తును లాగించేస్తాం కదా.. ఏదో కాలక్షేపానికి తినడమే కాదు. ఇది ఆరోగ్యాని కీ ఎంతో మేలు చేస్తుంది. ఎలాగంటే.. ✦ మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. రక్తాన్ని వృద్ధిచేస్తుంది. ✦ దీన్ని తరచూ తింటే పేగులకు బలం చేకూరుతుంది. ✦ మూత్రపిండాల సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది. ✦. మూత్రపిండాల్లోని రాళ్లను కరిగించడానికీ సాయపడు తుంది. ✦ పక్క తడిపే అలవాటును మాన్పించాలంటే.. తరచూ దీన్ని పిల్లలకు తినిపించాలంటారు నిపుణులు. ✦ ఇది మూత్రంలో మంటను తగ్గిస్తుంది. ✦ ఈ కాలంలో తరచూ వచ్చే జలుబూ, దగ్గుల నివారణకు ఉపయోగపడు తుంది. □

# ఒక్క ఆపిల్‌లో..

ఒక్క ఆపిల్ లో పదికోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. రోజుకో ఆపిల్ తింటే.. ఎన్నో రకాల వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చని మనకు తెలుసు. కానీ, ఒక్క ఆపిల్‌ను తింటే 10 కోట్ల బ్యాక్టీరియాలు మన పొట్టలోకి చేరినట్టే అని మీకు తెలుసా! మరీ అంత ఆశ్చర్య పోకండి. అదంతా మనకు మంచి చేసే బ్యాక్టీరియానే! అవును .. 240 గ్రాముల బరువున్న ఒక ఆపిల్‌లో సుమారు 10 కోట్ల బ్యాక్టీరియా ఉంటుందట. తాజాగా ఆస్ట్రియాలోని గ్రాజ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ చేసిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఆపిల్‌లోని కాడ, గుజ్జు, విత్తనాలు, తొక్క.. ఇలా ప్రతి భాగమూ.. బ్యాక్టీరియా మయమేనట. ఇక గుజ్జు, విత్తనాలైతే బ్యాక్టీరియా హాట్‌స్పాట్‌లే. అయితే, సేంద్రి య పద్ధతుల్లో పండించిన ఆపిల్ రకాలే ఉత్తమం అంటు న్నారు పరిశోధ నలు. ఎందుకంటే,



ఈరెండు రకాల ఆపిల్ పండ్లలో బ్యాక్టీరియా సంఖ్యలో పెద్దగా మార్పు లేనప్పటికీ, అందులో ఉండే మంచి బ్యాక్టీరియాలో మాత్రం తేడా ఉంటుందట. పంట పండే ప్రాంతం, భద్రపరిచే విధానాలను బట్టి వాటిలోని మైక్రోబయోమ్‌ల కంపోజిషన్ మారిపోతుందట. దాన్నిబట్టే ఆపిల్ రంగూ, రుచీ, రూపంలోనూ మార్పులొస్తాయట. ఏదిఏమైనా ఈ ఆపిల్‌లో ఓ బ్యాక్టీరియా సామ్రాజ్యమే ఉందన్నమాట! ఇంతకూ ఈరోజు మీరు మీ పొట్టలోకి ఎన్ని కోట్ల బ్యాక్టీరియాను పంపారు. □

# వారిపై చెడు ప్రభావం పడేలా..

**ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారులతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడుకుంటూనే ఉంటాం కదా? మన పెంపకంతో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?**

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పొ ఒప్పొ అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల



మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శింస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సిన అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా? పైగా వాళ్లకి ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారినీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు. ఇంకా వీలుంటే వాళ్లు లేనప్పుడో, ఆరోగ్యం బాలేనప్పుడో వీలైనంత సాయం చేయండి. ఇతరులతో మంచిగా మెలగడం, సాయం చేయడం వంటివి నేర్పినవారవుతారు. □



# శుభసూచకం



మాసాలలో శ్రావణం అత్యంత ఫల ప్రదమైనదని పలువురి నమ్మకం ఈ మాసములో వచ్చే పండుగలు, శుభమూహుర్తాలు మిక్కుటం. నాగపంచమి ఈ మాసంలోనే ఎక్కువగా ఆచరిస్తారు. రక్షాబంధన్ కూడా శ్రావణంలోనే రావడం, అక్కాతమ్ముడుల అపూర్వ బంధనానికి ప్రతీక. ఇక ప్రతి సోమవారంలలో శివాలయాలు కిక్కరిసి పోతుంటాయి. ఓం నమః శివాయ అని భక్తులు తమ భక్తిని ప్రదర్శిస్తూ పునీతమైతారు. ప్రతి మంగళవారం గౌరీదేవి పూజలు మగువలు, పెళ్లికాని స్త్రీలు, వివాహ బంధం పటిష్టం కావడానికి ఆలు మగల మధ్య వచ్చే సంఘర్షణలు సమసి పోవాలని గౌరి పూజ చేస్తారు. గౌరి అంటే పార్వతి దేవి ఆ దేవి కటాక్షం ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంటారు. భర్త ఉన్న స్త్రీలే కాకుండా కోల్పయిన వారు కూడా గౌరి దేవతను కొలు స్తారు అందరిని కరుణించే స్త్రీ మూర్తి గౌరి. అందుకే మంగళగౌరి వ్రతం ప్రతి వారం అందులో ఈ మాసంలో మంగళ వారం ఆచరిస్తే పుణ్యం ఉంటుం దని ఓ విశ్వాసం. చాలామంది స్త్రీలు, యువతులు వారి పేర్లు మంగళ అని మంగళగౌరి అని, గౌరిశ్రీ అని పార్వతి అని ఇలా దేవతల పేర్లు పెట్టుకుంటారు. ఊరికే దేవి పేర్లు పెట్టుకుంటే చాలదు. ఆ దిశలో వారి ప్రవర్తన మాట తీరు కూడా సౌమ్యంగా ఉండాలి. మొత్తానికి స్త్రీలు కోపం ప్రదర్శించకుండ సంయమనం పాటించి సంసారంలో తగిన జాగ్రత్తలు పాలిస్తే అది శ్రావణంలో పాటిస్తే బాగుంటుంది. అది క్రమంగా అలవాటుగా మారి ప్రతి గృహంలో నిత్య శోభ ఉంటుందని విశ్వాసం. □

ఆధ్యాత్మికం

# నవ్వడానికి కారణం అవసరం లేదు



ఉదయం లేచింది మొదలు పిల్లల్ని స్కూళ్లకు తయారుచేయాలి. టిఫిన్, లంచ్ సిద్ధం చేయాలి... బస్సు వచ్చేలోగా బ్యాగులతో సహా వాళ్లని బయటికి పంపాలి. ఇవన్నీ జరుగుతుండగానే... ఏమోయ్ నా టైం ఎక్కడ... ఆ అను నా మందులు ఇవ్వవా! కళ్లజోడు ఎక్కడ... ప్రశ్నల ప్రవాహం. తొమ్మిదయ్యేదాకా ఎన్ని పనులో... అన్నీ ఒంటి చేత్తో చక్కబెట్టి కాఫీ కప్పు పట్టుకుని ఒక్క సిప్ తాగేసరికి ఆఫీస్‌లో ప్రాజెక్టు గుర్తొస్తుంది. మెయిల్ పంపాలి. డెడ్‌లైన్ దగ్గరకొస్తోంది అంటూ ఎన్ని ఆలోచనల్లో, తీరా కార్యాలయానికి చేరుకున్నాక... రిపోర్టులు, గ్రాఫ్‌లు, బాస్ తిట్లు... అదో రసాభాస ఇవన్నీ తెచ్చే ఒత్తిడి ఒకవైపైతే... పిల్లలు తిన్నారా లేదా... అన్న సందేహాలు మనసుని తొలిచేస్తుంటాయి. ఇది అను పరిస్థితి మాత్రమే కాదు. ఉద్యోగం చేస్తోన్న ఆడవాళ్లంతా ఎదుర్కొంటున్నదే. ఇదంతా ఎంత ఒత్తిడి మరి దీన్ని మార్చాలంటే ఓ మంత్రం కావాలి కదా! అదే నవ్వు... అవును రోజూ మనకి ఎదురవుతున్న ఆందోళనలకు చక్కని నవ్వే నిపుణులు, అధ్యయనాలు చెబుతున్న మాట ఇది. రోజులో కాసేపయినా ఏదో విధంగా నవ్వడానికి ప్రయత్నించండి. ఇది మీ మనసుకే కాదు శరీరానికీ ఒత్తిడి నుంచి ఉపశమనం ఇస్తుంది. ఇందుకోసం పెద్ద పెద్ద టాస్కులు, ప్రణాళికలు ఏం అవసరం లేదు. ప్రయాణాల్లోనో, బ్రేక్ దొరికినప్పుడో... ఫోన్లో రీల్స్, కామెడీ క్లిప్స్, మీమ్స్ లాంటివి చూస్తే చాలు, ఎండార్ఫిన్లు విడుదలై ఆందోళన తగ్గి, రోజంతా సాఫీగా సాగిపోతుంది. ప్రయత్నించారు. □

# పాత్రలు శుభ్రంచేసే బ్రష్

**ఉదయం టిఫిన్లు,** మధ్యాహ్నం భోజనం, రాత్రికి మళ్లీ ఏ చపాతీలో, పుల్కాలో చేసుకుంటాం. ఇదంతా ఒక ఎత్తయితే వంట అయిన తర్వాత పాత్రలు శుభ్రం చేసుకోవడమైతే పెద్ద ప్రవాసమే. గిన్నెలో డిష్‌వాష్ లిక్విడ్ పోసుకుని దాంట్లో స్పాంజి ముంచి పాత్రలను గట్టిగా రుద్దితే గానీ మురికిపోదు. ఈ పనులన్నీ ఎంత జాగ్రత్తగా చేసినా.. లిక్విడ్ అంటుకుని కొన్నాళ్లకు మెత్తగా ఉండే అరచేతులు కాస్తా గరుగ్గా మారిపోతాయి. కొందరికైతే అలర్జీలూ వచ్చేస్తాయి. ఈ బాధలన్నీ లేకుండా ఉండాలంటే ఇలాంటి బ్రష్ మన దగ్గర ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుంది. పాత్రలను శుభ్రంచేసే లిక్విడ్‌ను దీంట్లోనే పోసుకుని పైన పట్టుకుని పాత్రలను రుద్దుకుంటే సరిపోతుంది.



పైగా జారిపోకుండా పట్టుకోవడానికి ఇది అనువుగానూ ఉంటుంది. □

# ఉత్కంఠ పోరులో.. టీమిండియా సంచలనం



## 6 రన్స్‌తో ఇంగ్లండ్ ఓటమి
## సిరీస్ 2-2తో సమం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా సంచలన విజయాన్ని నమోదు చేసింది. లండన్‌లోని ఓవల్ వేదికగా సోమవారం ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టు చివరి మ్యాచ్ ఉత్కంఠ పోరులో 6 పరుగుల తేడాతో టీమిండియా హ్యాట్రిక్ విక్టరీ కొట్టింది. దీంతో ఐదు మ్యాచ్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని 2-2తో భారత్ సమంచేసింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 367 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఖరి రోజు ఆటలో భారత్ స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంచేశాడు. ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు, 3 వికెట్లు అవసరం కాగా, సిరాజ్ 3వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఓవరాల్‌గా సిరాజ్ 5 వికెట్లుతో చెలరేగాడు. అతడితో పాటు, ప్రసిద్ద్ కృష్ణ 4 వికెట్లతో సత్తాచాటాడు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్ (105), హ్యారీ బ్రూక్ (111) అద్భుతమైన సెంచరీతో రాణించారు. ఓ దశలో వీరిద్దరూ తమ జట్టును సునయాసంగా గెలిపించేలా కన్పించారు. కానీ ప్రత్యర్థి జట్టు వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో కథ తారుమారైంది.

ఇంగ్లండ్ ఓటమిపాలవ్వడంతో రూట్, బ్రూక్ సెంచరీలు వృధాఅయ్యాయి. కాగా తొలి ఇన్నింగ్స్ లో భారత్ 224 పరుగులకు ఆలౌట్ కాగా, ఇంగ్లండ్ తమ మొదటిఇన్నింగ్స్ ను 247 పరుగులకు ముగించింది. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం భారత్ అదరగొట్టింది. యశస్వి జైస్వాల్ (118) సెంచరీ, ఆకాష్ దీప్ (66), రవీంద్ర జడేజా (53), వాషింగ్టన్ సుందర్ (53) అర్ధ సెంచరీలతో చెలరేగడంతో భారత్ 396పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లండ్‌కు 374 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. ఈ భారీ లక్ష్యాన్ని ఇంగ్లండ్ జట్టు ఛేదించడంలో చదికలపడింది. కాగా సిరీస్ డ్రా గా ముగియడంతో ట్రోఫీ ఇంగ్లండ్‌లోనే ఉంటుందా లేదా టీం ఇండియాతో కలిసి భారత్‌కు వస్తుందా అనేది ప్రశ్న. సిరీస్ డ్రా అయినప్పుడు, చివరిసారి ఈ ట్రోఫీని గెలుచుకున్న జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని గతంలో పటౌడి ట్రోఫీ అని పిలిచేవారు. ఈ సిరీస్ చివరిసారిగా 2021-22 సంవత్సరంలో జరిగింది. అప్పుడు డ్రాగా ముగిసింది. గతంలో ఈ సిరీస్ 2018లో జరిగింది. అప్పుడు ఇంగ్లాండ్ 4-1తో గెలిచింది. అప్పటి నుంచి ఈ ట్రోఫీ ఇంగ్లాండ్ వద్దే ఉంది. ఈసారి కూడా సిరీస్ డ్రా కావడంతో అది ఇంగ్లాండ్ వద్దనే ఉంటుంది.



## ట్రోఫీ విజేతగా రామ్-అనిరుధ్
### భారత్ ద్వయానికి తొలి టైటిల్

**న్యూఢిల్లీ:** టెన్నిస్ లెక్సింగ్టన్ ఛాలెంజర్-2025, డబుల్స్‌టైటిల్‌ను భారత టెన్నిస్ ఆటగాళ్ళు రామ్ కుమార్- అనిరుధ్ చంద్రశేఖర్ గెలుచుకున్నారు. ఈ భారత్ ద్వయం యు హ్సియో హ్సు-రే హో హువాంగ్‌లను ఓడించి తమ తొలి ఎటిపి ఛాలెంజర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. కెంటుకీలో సోమవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భాగంగా ఫైనల్‌లో రెండవ సీడ్‌గా నిలిచిన ఈ భారత జంట చైనీస్ తైపీ ద్వయం యు హ్సియో హ్సు మరియు రే హో హువాంగ్‌లను వరుస సెట్లలో 6-4, 6-4 తేడాతో ఓడించి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది. రామ్-అనిరుధ్ ఒక్క సర్వీస్ గేమ్‌ను కూడా వదలలేదు. ప్రతి సెట్‌లో ఒకే ఒక్క సర్వీస్ బ్రేక్‌తో, వారు కేవలం 68 నిమిషాల్లో పోటీని ముగించారు.

ఈ విజయం రామ్‌కు 11వ ఎటిపి ఛాలెంజర్ డబుల్స్ టైటిల్. ఈ విజయంతో అనిరుధ్ తన 8వ ఛాలెంజర్ ట్రోఫీని అందుకున్నాడు. డబుల్స్ ఆటగాడు రామ్‌కుమార్, సాకేత్ మైనేనితో కలిసి హాంగ్‌జౌలో జరిగిన 2023 ఆసియా క్రీడల్లో పురుషుల డబుల్స్‌లో రజతం కూడా గెలుచుకున్నాడు. అలాగే రెండు ఎటిపి 250 టైటిళ్లను 2022లో రోహన్ బోపన్నతో కలిసి గెలిచాడు. ఇక లెక్సింగ్టన్‌డ్రాలో భారత ద్వయం కొలంబి యన్లకు చెందిన నికోలస్ మెజియా-క్రిస్టియన్ రోడ్రిగ్జ్‌పై 6-3,6-2 తేడాతో విజయం సాధించారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో, అమెరికన్ వైల్డ్‌కార్డ్‌లు జాచరీ ఫుచ్స్-వాలీథేన్‌లను 7-6(5), 6-3 తేడాతో ఓడిం చారు. అమెరికాకు చెందిన ప్రణవ్-ఆస్ట్రేలియాకు చెందిన పియర్సన్‌తో జరిగిన సెమీ ఫైనల్స్‌లో భారత జట్టు మ్యాచ్ టైబ్రేక్‌లో తమ పట్టుదలను నిలుపుకుని, 7-6(3),4-6,10-3తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది.

## పురుషుల ట్రిపుల్ జంప్‌లో..
## అబ్దుల్లాకు స్వర్ణం




**న్యూఢిల్లీ:** పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారత్ అథ్లెట్ అబ్దుల్లా అబూబకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. కజకిస్తాన్‌లోని అల్మట్టిలో సోమవారం జరిగిన 2025 కోసానోవ్ మెమోరియల్‌లో పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారతదేశానికి చెందిన అబ్దుల్లా అబూబకర్ స్వర్ణం సాధించాడు. వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ కాంస్య స్థాయి ఈవెంట్‌లో పోటీ పడుతున్న అబూబకర్ తన మూడవ ప్రయత్నంతో పోడియంపై అగ్రస్థానంలో నిలిచేందుకు 16.08 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశాడు. 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ప్రత్యక్ష అర్హత కోసం పోటీ పడుతున్న అబూబకర్‌కు ఇది స్వల్ప విజయం. రెండవ మరియు మూడవ స్థానాల్లో నిలిచిన దక్షిణ కొరియన్లు యు గ్యుమిన్, కిమ్ జాంగ్వూ ఇద్దరూ 16.07 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశారు, ఇది అబూబకర్ బంగారు పతకం గెలుచుకున్న లీపుకు కేవలం 1 సెం.మీ. దూరంలో ఉంది. యు మరియు కిమ్ వరుసగా వారి మొదటి మరియు రెండవ ప్రయత్నాలలో వారి ఉత్తమ జంప్‌లను నమోదు చేయగా, అబూబాకర్ తన మూడవ ప్రయత్నంతో మాత్రమే తన ఉత్తమ ప్రదర్శనను సాధించాడు. భారత ఆటగాడు తన మొదటి ప్రయత్నాన్ని ఫౌల్ చేశాడు మరియు అతని రెండవ ప్రయత్నానికి 15.94 మీటర్ల దూరం నమోదు చేశాడు. మూడవ రౌండ్‌లో పోటీలో ముందంజ వేసిన తర్వాత, అబూబకర్ తన నాలుగో ప్రయత్నాన్ని దాటవేసాడు. ఆ తర్వాత తన చివరి రెండు ప్రయత్నాలను కూడా ఫౌల్ చేశాడు. అదే మీట్‌లో పురుషుల ఇక లాంగ్ జంప్‌లో మురళీ శ్రీశంకర్ స్వర్ణం సాధించిన ఒక రోజు తర్వాత, కోసనోవ్ మెమోరియల్‌లో అబూబకర్ స్వర్ణం గెలుచుకున్నాడు.




## డ్యూరాండ్ కప్‌లో.. అగ్రస్థానంలో నామ్‌ధారి ఎఫ్‌సి

**న్యూఢిల్లీ:** ఒక గోల్ వెనుకబడిన నామ్‌ధారి ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సి) తిరిగి 134వ డ్యూరాండ్ కప్‌లో తమ విజయ పరుగును కొనసాగించింది. వివైబికెలో జరిగిన కీలకమైన గ్రూప్ ఎ పోరులో భారత వైమానిక దళ ఫుట్ బాల్ జట్టుపై 4-2 తేడాతో విజయం సాధించింది. సామ్యూల్ 7వనిమిషంలో ఎయిర్‌మెన్‌కోసం స్కోరింగ్‌ను ప్రారంభించాడు. కానీ లీగ్ జట్టు క్లెడ్సన్ దసిల్వా (పెనాల్టీ, 37), అమన్‌దీప్ సింగ్ (45), ధర్మ్‌ప్రీత్ సింగ్ (60), ప్రత్యామ్నాయ ఆటగాడు సీలెంతాంగ్ లోట్జెమ్ (74) రెండవ అర్ధభాగంలో గోల్స్ చేయడం ద్వారా మూడు పాయింట్లను సాధించింది. 78వ నిమిషంలో సంకిత్ చివరిగోల్ చేసినప్పటికీ, ఎయిర్‌మెన్ తిరిగి విజయం సాధించలేక పోయింది. రెండు జట్లు 4-4-2 ఫార్మేషన్‌లో దాడి చేసే ఉద్దేశ్యంతో బరిలోకి దిగాయి. భారత వైమానిక దళ కోచ్ ప్రియదర్శన్ అనుభవజ్ఞులైన సౌరవ్‌సాధుఖాన్, అమన్‌ఖాన్‌పై ఆధారపడ్డాడు. అయితే నామ్‌ధారి ఫుట్‌బాల్ క్లబ్‌ప్రధాన కోచ్ హర్‌ప్రీత్ సింగ్ బ్రెజిలియన్ స్ట్రైకర్ క్లెడ్సన్ దసిల్వా మరియు వింగర్ భూపిందర్ సింగ్ నేతృత్వంలో బలమైన 11ను రంగంలోకి దించాడు. సౌరవ్ ఇచ్చిన క్రాస్ తర్వాత మిడ్‌ఫీల్డర్ సామ్యూల్ బంతిని సద్వినియోగం చేసుకున్న 7వ నిమిషంలో ఎయిర్‌మెన్‌జట్టు మొదటగాస్కోరు చేసింది. నామ్ధారి వరుస దాడులతో 12వ, 35వ నిమిషాల్లో దసిల్వా రెండు స్పష్టమైన అవకాశాలను కోల్పోయాడు. 37వ నిమిషంలో డిఫెండర్ లామిన్ మోరోను అమన్ ఖాన్ బాక్స్‌లోపల ఫౌల్‌చేయడంతో వారిపట్టుదల ఫలించింది. దసిల్వా ముందుకు వచ్చి పెనాల్టీ కొట్టి స్కోరును సమం చేశాడు. 45వ నిమిషంలో, జస్కరన్‌ప్రీత్ సింగ్ చేసిన లాంగ్ త్రోఇన్‌ను అమన్‌దీప్ బాక్స్‌లోకి కొట్టగా, ఎయిర్ ఫోర్స్ డిఫెన్స్ దానిని అంచనా వేయలేకపోవడంతో నామ్‌ధారికి 2-1ఆధిక్యంలభించింది. 60వ నిమిషంలో ధరమ్‌ప్రీత్ 3-1కిపెంచాడు. 73వ నిమిషంలో దసిల్వా ఎయిర్‌మెన్ డిఫెన్స్‌ను ఛేదించి, బంతిని సమీప పోస్ట్‌లోకి కొట్టి 4-1తో స్కోరును సాధించాడు. నామ్ధారి విజయంతో రెండుమ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో గ్రూప్ సునాయాసంగా అగ్రస్థానంలో నిలిచింది.

## కెనడియన్ ఓపెన్‌లో.. నెం.1 సీడ్
## గౌఫ్ సంచలన ఓటమి





**న్యూఢిల్లీ:** కెనడియన్ ఓపెన్-2025లో ప్రపంచ నెంబర్ 1 కోకో గౌఫ్ సంచలన ఓటమిని చవిచూసింది. విక్టోరియా ఎంబోకో ఓమ్నియం బాంక్ నేషనల్‌లో 6-1, 6-4 తేడాతో గౌఫ్‌ను ఓడించి సోమవారం క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. రెండవ రౌండ్ మ్యాచ్‌లో గౌఫ్‌ను మూడు సెట్లకు నెట్టింది. ఎంబోకో అపారమైన సమతుల్యతను ప్రదర్శించింది. గౌఫ్‌పై బ్రేక్ పాయింట్లను మార్చు కుంటూ, ఐదు బ్రేక్ పాయింట్లను కాపాడుకోగలిగింది. మూడు సంవత్సరాల క్రితం గౌఫ్ తర్వాత ఇక్కడ ఎలైట్ ఎనిమిదో స్థానంలో నిలిచిన అతి పిన్న వయస్కురాలుగా నిలిచింది. 2006లో స్టెఫానీ దుబోయిస్ తర్వాత కెనడియన్ ఓపెన్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఓపెన్ ఎరాలో ఎంబోకో రెండవ వైల్డ్ కార్డ్ మాత్రమే. 2009లో ఫార్మాట్ ప్రవేశపెట్టినప్పటి నుండి డబ్ల్యూటిఎ 1000 ఈవెంట్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఐదవ అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం. పిఐఎఫ్ డబ్ల్యూటిఎ ర్యాంకింగ్స్‌లో 333వ స్థానంతో ఈ సీజన్‌ను ప్రారంభించిన ఎంబోకో, ఇప్పుడు గౌఫ్‌పై విజయంతో 53వ స్థానానికి చేరింది. ఇక మరో క్వార్టర్ ఫైనల్లో 24వ సీడ్ మార్తా కోస్ట్యుక్, 3వ సీడ్ ఎలెనా రైబాకినా కోస్ట్యుక్ 2 గంటల 35 నిమిషాల పాటు సాగిన మారథాన్‌లో 28వ సీడ్ మెక్‌కార్ట్నీ కెస్లర్‌ను 5-7, 6-3, 6-3 తేడాతో ఓడించారు. ఇదే మ్యాచ్‌లో రైబాకినా 30వ ర్యాంకర్ డయానా యాస్ట్రెంస్కాను 5-7, 6-2, 7-5 తేడాతో ఓడించారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మెటల్, ఐటి, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా జూలై నెలకు సంబంధించి అమెరికా జాబ్స్ డేటా ఊహించిన దాని కంటే తక్కువగా వచ్చింది. దీంతో అమెరికా ఫెడ్ సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనాలు దేశీయ మార్కెట్లలో జోష్ నింపాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే ఆ మేర అక్కడి బాండ్లపై రాబడి తగ్గడంతో పాటు డాలర్ కూడా బలహీన పడుతుంది. ఇది భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు లాభించే అంశం. కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4.5 లక్షల కోట్లు పెరిగి రూ.449 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 418.81 పాయింట్లు పెరిగి 81,018.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 157.40 పాయింట్లు పెరిగి 24,722.75 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్ బిఇఎల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టిసిఎల్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.



## ట్రంప్ సుంకాలు భారత్ ఆర్థిక వృద్ధికి ఎఫెక్ట్!

**ముంబై, ఆగస్టు 4:** అమెరికా సుంకాలు ప్రకటించిన తర్వాత భారత్ జిడిపి తగ్గుతుందని గ్లోబల్ రేటింగ్స్, బ్రోకరేజి సంస్థలు అంచనాలు వేస్తున్నాయి. ఈ నెల నుంచే 25శాతం సుంకాలువిధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో ఈ ప్రభావం జిడిపి వృద్ధిపై పడుతుందని గ్లోబల్ బ్రోకరేజి సంస్థ గోల్డ్‌మాన్ శాక్స్ అంచనా వేసింది. ప్రపంచంలోనే అత్యధిక దిగుమతి సుంకాలు వేసే దేశం భారత్ అని, ఇకపై రష్యా ఇంధనం ముడిచమురు కొనుగోలు చేస్తే మరింతగా పెనాల్టీలు ఉంటాయని కూడా ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే బ్రోకరేజి సంస్థలు మాత్రం తుదిదశలో టారిఫ్ కొంత తగ్గవచ్చని 15నుంచి 20శాతానికి ఉంటుందని అంచనా వేసారు. గోల్డ్‌మాన్ శాక్స్ భారత్ వాస్తవ జిడిపి వృద్ధి అంచనాలను 0.1 పర్సంటేజి పాయింట్ తగ్గుతుందని ఈ కేలండర్ సంవత్సరంలో తగ్గుదల కేవలం ట్రంప్ సుంకాల ఫలితమేనని పేర్కొంది. అలాగే 2026 కేలండర్ సంవత్సరంలో 0.2 పర్సంటేజి పాయింట్లు, ఆ తర్వాత సంవత్సరాల్లో 6.5శాతం, 6.4శాతం చొప్పున తగ్గుతుందని వెల్లడించింది. గ్రామీణ వినియోగం కొంత మేర స్థిరంగా ఉందని, వ్యవసాయ కార్యకలాపాలు పటిష్టంగా ఉన్నాయని, వేసవి పంటలసాగు నాట్లు పడుతున్నాయని, దీనివల్ల ఆహార ద్రవ్యోల్బణం తగ్గుతుందని ప్రకటించింది. ఇక సేవలరంగ పిఎంఐ పటిష్టంగా ఉందని, ఎయిర్ ప్యాసింజర్ ట్రాఫిక్ వృద్ధి కొంతమేర తగ్గుతుందని అంచనా వేసింది. ట్యారిఫ్ సంబంధిత అనిశ్చితితోపాటు ద్రవ్యోల్బణం కూడా ఒకింత కారణం అవుతుందని గోల్డ్‌మాన్ శాక్స్ వెల్లడించింది. ఆర్‌బిఐ రెపోరేట్లు మరో 25 బేసిస్ పాయింట్లు కోత విధించే అవకాశం ఉందని, ఆగస్టు భేటీలో ఆర్బీఐ యధాతథ స్థితిని ప్రకటించవచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయని తెలిపింది. ద్రవ్యోల్బణం ఆధారంగా రెపోరేట్లు తగ్గిస్తే కొంతమేర వృద్ధికి దోహదకారి అవుతుందని తేలింది. అలాగే ద్రవ్యోల్బణం పరంగా కూడా గోల్డ్‌మాన్ శాక్స్ 0.2శాతం పర్సంటేజి పాయింట్లు తగ్గవచ్చిని, వార్షికపద్ధతిలో అయితే 3శాతం రావచ్చన్న అంచనాలు వేస్తోంది. కూరగాయల ధరలు తగ్గితే ద్రవ్యోల్బణం కొంతమేర మారుతుందన్నది తెలిసిందే. ఆహార ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు, కూరగాయల ధరలు వంటివి తగ్గితే గ్రామీణ ప్రాంతాల్లో వినిమయ ఖర్చు తగ్గడం ద్వారా పొదుపుపెరిగి జిడిపి వాటా పెరిగేందుకు దోహదంచేస్తుందని అంచనావేస్తున్నారు. ఆగస్టు సమావేశంలో ఆర్బీఐ యధాతథ స్థితిలో ఉండవచ్చని జూన్ సమీక్షనాటికి 50 బేసిస్‌పాయింట్లు తగ్గించినందున మరింతగా తగ్గించేందుకు ఆర్బీఐ ఆసక్తి చూపించక పోవచ్చని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా.




## వాణిజ్యం

## భారత్‌లో 'విన్‌ఫాస్ట్' ప్లాంట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** వియత్నాం ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ భారత్ మార్కెట్లో దూకుడుగా వ్యవహరిస్తోంది. వారం రోజుల క్రితమే మనదేశంలో మొదటి షోరూమ్‌ను ఏర్పాటు చేసిన కంపెనీ సోమవారం తన తొలి తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. తమిళనాడులో తూత్తుకుడిలో రూ.16వేల కోట్లతో దీన్ని మొదలుపెట్టింది. ఇది ప్రపంచంలోనే కంపెనీకి చెందిన మూడో ప్లాంట్ కావడం విశేషం. ప్రారంభంలో ఈ ప్లాంట్ నుంచి విన్‌ఫాస్ట్ ప్రీమియం ఎస్‌యువి మోడళ్ల విఎఫ్7, విఎఫ్6 అసెంబుల్ చేయనున్నారు. మొదటి సంవత్సరంలో 50వేల కార్లను, మార్కెట్ డిమాండ్ ఆధారంగా యేటా 1.50 లక్షల యూనిట్లను తయారు చేయాలని భావిస్తున్నట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సిఇఒ ఫామ్ సాన్ చౌ అన్నారు. ప్రపంచ ఈవీ పరిశ్రమ భవిష్యత్తులో ఈ ప్లాంటు కీలకపాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నాం. తూత్తుకుడిలోని ప్లాంటు అధునాతన ఆటోమేషన్, టెక్నాలజీ ద్వారా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో సిద్ధంగా ఉంది. భారత వినియోగదారులకు అధిక-నాణ్యత, పోటీ ధరలకు ఎలక్ట్రిక్ వాహనాలను అందించే లక్ష్యంతో ఉన్నామని సాన్ చౌ తెలిపారు. పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే ఈ ప్లాంటు 3000-3,500 ప్రత్యక్ష ఉద్యోగాలను, సరఫరాలో పరోక్షంగా మరెంతో మందికి ఉపాధిని కల్పిస్తుంది. మరోవైపు తూత్తుకుడి ప్లాంటుతో పాటు దక్షిణాదిన మరో తయారీ యూనిట్ ఏర్పాటుకోసం విన్‌ఫాస్ట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతోంది. మరింత విస్తరణ ప్రణాళికలో భాగంగా తమిళనాడుతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్లాంటు ఉండాలని భావిస్తునామని సాన్ చౌ చెప్పారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నాం. మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.




## జుకర్‌బర్గ్‌పై మస్క్ ఘాటు వ్యాఖ్యలు..

**వాషింగ్టన్, ఆగస్టు 4:** మెటా వంటి కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్న టాలెంట్ వార్‌పై ఎలాన్ మస్క్ మౌనం వీడారు. సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం మెటా సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ ఎఐ టాలెంట్‌వార్‌ను ప్రారంభించారు. దాదాపు చాలా టాప్ టెక్నాలజీ కంపెనీల నుంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను మెటాలో నియమించుకుం టున్నారు. అందుకోసం భారీగా వేతన ప్యాకేజీలు ప్రకటిస్తున్నారు. దీనిపై ఎలాన్ మస్క్ తాజాగా వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ ఎఐలో చేరిన మెటా ఇంజినీర్లను ఉద్దేశించి ఎలాన్ మస్క్ మాట్లాడుతూ, కంపెనీ ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐలో చాలా మంది మెటా ఇంజినీర్లు చేరారు. అయితే మెటా మాదిరిగా కాకుండా, ఎక్స్ ఎఐ వారిని అనైతికంగా కంపెనీలో చేరడానికి భారీ వేతనాలు ఇవ్వడం లేదు. మెరుగైన నైపుణ్యం కలిగిన చాలా మంది మెటా ఇంజినీర్లు ఎక్స్ ఎఐలో చేరుతున్నారు. మెటా కంటే ఎక్స్ ఎఐకి చాలాఎక్కువ మార్కెట్‌కేపిటల్ వృద్ధి సామర్థ్యం ఉంది. హైపర్ మెరిట్ ఆధారంగా నియమకాలు చేపడుతున్నాం. భారీ ప్యాకేజీల ఆశ చూపడం లేదు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ (ఎంఎస్ఎల్) అనే కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పటికే ప్రకటించారు. ఈ విభాగంలో పనిచేసే మెటా ఎఐ మోడల్, ఉత్పత్తి బృందాలు ఫండమెంటల్ ఎఐరీసెర్చ్‌ను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. ఎంఎస్ఎల్‌కింద కొత్త ల్యాబ్ తదుపరి తరం లార్జ్ ల్యాంగ్వేజ్ మోడళ్ల నిర్మాణంపై దృష్టిపెడుతుందని తెలిపారు.



## అనిల్ అంబానీ రుణదాతలకు ఇడి నోటీసులు!

**ముంబై, ఆగస్టు 4:** రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీ కష్టాలు మరింత పెరిగాయి. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో ఆయన పాత్రపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసి వివరాలను కోరింది. వీటిల్లో ఆయన కంపెనీలకు చెందిన రుణ మంజూరు పత్రాలు వంటివి ఉన్నాయి. మొత్తం 1213 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటిల్లో పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి. ఇవి రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు భారీగా అప్పులు ఇచ్చాయి. తాజాగా ఈడీ నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సింద్ బ్యాంక్ ఉన్నట్లు తెలిసింది. అనిల్ అంబానీ సంస్థలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు అధికారులకు ఈడీ నుంచి నోటీసులు వెళ్లాయి. వీరిని లోన్ క్లియరెన్స్‌లకు సంబంధించి అనుసరించిన ప్రాసెస్‌లను అడిగినట్లు తెలుస్తోంది. గత వారం రూ.3,000 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న పార్థసారథి బిస్వాల్‌ను అరెస్టు చేశారు. ఆయన బిస్వాల్ ట్రేడ్ లింక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎండీ. పీఎంఎల్‌ఏ చట్టాన్ని ఆయనపై ప్రయోగించారు. రిలయన్స్ పవర్ కోసం దాదాపు రూ.68.2 కోట్లకు తప్పుడు హామీ పత్రాలను అతడు సమర్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నాడు. యస్ బ్యాంక్ నుంచి రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు లభించిన రూ.3,000 కోట్ల రుణంపై ఈడీ దర్యాప్తు జరుగుతోంది. ఇది 201719 మధ్యలో జారీ అయింది. ఈ కేసులో గత వారం కీలక పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఈనెల 5న తమ ఎదుట హాజరు కావాల్సిందిగా అనిల్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. ఆయన విదేశాలకు పారిపోకుండా లుకౌట్ సర్క్యులర్‌ను కూడా ఇచ్చింది. దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఆయన వాంగ్మూలాన్ని నమోదుచేయనుంది. రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు చెందిన కొంతమంది ఎగ్జిక్యూటివ్‌లకు కూడా రాబోయే రోజుల్లో సమన్లు జారీ చేయనున్నారు.



## ఎల్‌టిఐమైండ్‌ట్రీకి పాన్ 2.0 ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పాన్ 2.0 ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ టెక్నాలజీ కన్సల్టింగ్, డిజిటల్ సొల్యూషన్స్ సంస్థ ఎల్‌టిఐమైండ్‌ట్రీకి ఆదాయపు పన్ను విభాగం అప్పగించింది. ఏడాదిన్నర తర్వాత పాన్ 2.0 సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రాజెక్ట్‌లో భాగంగా పాన్, ట్యాన్ అలాట్‌మెంట్, అప్‌డేట్స్/ కరెక్షన్లు, ఆధార్-పాన్ లింకింగ్, ఆన్‌లైన్ పాన్ వ్యాలిడేషన్ వంటి సేవలు ఒకేచోట లభించనున్నాయి. దీనికి సంబంధించి వివిధ పోర్టళ్లు ఏకీకృతం చేయనున్నారు. ప్రస్తుతం మూడు వేర్వేరు పోర్టళ్లు ఉన్నాయి. శాశ్వత ఖాతా సంఖ్య (పాన్)ను ప్రభుత్వ ఏజెన్సీలకు చెందిన అన్ని డిజిటల్ వ్యవస్థల్లో 'సాధారణ వ్యాపార గుర్తింపు'గా చేసేందుకు రూ.1,435 కోట్లతో పాన్ 2.0 ప్రాజెక్ట్‌ను కేంద్రం గతేడాది ప్రకటించిన విషయం విదితమే. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ సంఘం ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు వివిధ కంపెనీలు పోటీపడగా, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.